



ESTD: 1999

www.voodayam.com

# వుదయం

ఆదిలాబాద్ | 28-08-2026 శుక్రవారం | సంపుటి : 13 | సంచిక : 297 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

Follow us on







# మిర్ ఆలం చెరువుకు మహర్దశ

ఫ్యామిలీ టూరిజం హబ్‌గా అభివృద్ధి

**రూపురేఖలు మార్చేందుకు పటిష్ఠ ప్రణాళికలు**
**అకస్మాత్తుగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి**
**పనుల వేగవంతానికి ఆదేశం**
**అందుబాటులోకి రానున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి, వాటర్ స్పోర్ట్స్, ఐలాండ్లు**

**హైదరాబాద్, ఆగస్టు 27 (వుదయం) :** చారిత్రక ప్రాధాన్యత కలిగిన మిర్ ఆలం చెరువును ప్రపంచ స్థాయి పర్యాటక, వినోద కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేస్తోంది. కుటుంబసమేతంగా వచ్చే పర్యాటకులు రోజంతా ప్రకృతి ఒడిలో ఆహ్లాదాన్ని, వినోదాన్ని ఆస్వాదించేలా ఈ ప్రాంతానికి కొత్త రూపునిచ్చేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువు ప్రాంతాన్ని అకస్మాత్తుగా సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, ఫొటో ప్రదర్శన ద్వారా ప్రాజెక్టు పురోగతిని తెలుసుకున్నారు. నిర్దేశిత సమయానికే అన్ని పనులను పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (MRDCL) ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠాత్మక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. ముఖ్యంగా చెరువు పునరుజ్జీవనం, పరిసర ప్రాంతాలు మరియు ఐలాండ్ల అభివృద్ధి, చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి అనే మూడు కీలక అంశాలపై దృష్టి సారించి సమగ్ర వివరాల నివేదిక (DPR) సిద్ధం చేస్తున్నారు. పరిశీలన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, చెరువులోకి మురుగు నీరు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వరద నీరు మూసీ నదిలోకి నిరాటంకంగా వెళ్లేలా నాలాలను విస్తరించాలని, నీటి నాణ్యతను నిరంతరం మెరుగుపరచడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. యువతతో పాటు అన్ని వర్గాల పర్యాటకులను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువును జలక్రీడల కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైన పర్యావరణ, భద్రతా ప్రమాణాలకు లోబడి బోటింగ్, అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ నిర్వహణకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. పర్యాటకుల సదుపాయార్థం చెరువు చుట్టూరా రకరకాల ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, విశ్రాంతి స్థలాలు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలను అందుబాటులోకి తేనున్నారు. పాదచారుల కోసం వాకింగ్ ట్రాక్‌లు, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించనున్నారు. చెరువులోని సహజసిద్ధమైన ఐలాండ్లను కూడా సరికొత్త రీతిలో పునర్నిర్మించనున్నారు. ప్రకృతి ఒడిలో సమయం గడిపేలా టెంట్లు (గ్లాంపింగ్), వినోద కార్యకలాపాలు, చివరికి వెడ్డింగ్ ఈవెంట్ డెస్టినేషన్లుగా కూడా వీటిని తీర్చిదిద్దేందుకు ఆలోచనలు చేస్తున్నారు. ఈ పనుల్లో నాణ్యమైన ప్రమాణాలు పాటించడంతో పాటు, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) పద్ధతిని ప్రోత్సహించి స్థానికులకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. మరోవైపు సమీపంలోని నెహ్రూ జూలాజికల్ పార్కుతో ఈ ట్యాంక్ అభివృద్ధిని అనుసంధానించడం ద్వారా ఒకే చోట పూర్తిస్థాయి పర్యాటక అనుభూతిని అందివ్వాలని సర్కారు యోచిస్తోంది. ఇప్పటికే మిర్ ఆలం చెరువుపై నిర్మాణంలో ఉన్న ఐకానిక్ బ్రిడ్జి పనులు 50 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఇందులో భాగంగా ప్రతిపాదించిన 544 పైల్స్‌లో 273 పూర్తికాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 పనులు పూర్తయ్యాయి. విమానాశ్రయానికి చేరువలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, నగరవాసులతో పాటు దేశ విదేశీ పర్యాటకులకు కూడా మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రముఖ వినోద వేదికగా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఏసీబీ వలలో మైనింగ్ 'జయరాజ్'



- రూ.3.06 కోట్ల అక్రమార్జన గుర్తింపు
- వరంగల్ డీడీ ఇళ్లు, బంధువుల నివాసాల్లో ఏకకాలంలో దాడులు
- రూ.24.8 లక్షల డ్రైవర్ ముసుగు దందా వెలుగులోకి

**వరంగల్, ఆగస్టు 27 (వుదయం)** అక్రమ ఆస్తుల సంపాదన ఆరోపణల నేపథ్యంలో వరంగల్ భూగర్భ, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బొజ్జ జయరాజ్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గట్టి షాక్ ఇచ్చారు. జయరాజ్ ఇల్లు సహా ఆయనకు సంబంధించిన ప్రతినిధులు, బంధువుల నివాసాలపై గురువారం ఏసీబీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, వరంగల్ డీడీగా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) చూస్తున్న ఆయనపై పెద్దఎత్తున అవినీతి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో అప్రమత్తమైన ఏసీబీ అధికారులు ఒకేసారి ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు చేపట్టి, ప్రాథమికంగా రూ.3 కోట్ల 6 లక్షల విలువైన అక్రమాస్తులను కనుగొన్నారు. సోదాల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలను ఏసీబీ అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. బోడుప్పల్‌లోని జీ ప్లస్ 2 భవనంతో పాటు కేపీహెచ్‌బీలో ఒక ఫ్లాట్, కీసర, తుంగతుర్తి, తూప్రాన్, సూర్యాపేట ప్రాంతాల్లో ఐదు వేర్వేరు ప్లాట్లు, 3.21 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటితో పాటు రూ.10 లక్షల నగదు, పెద్దమొత్తంలో బంగారం, బ్యాంక్ డిపాజిట్లు మరియు ఖాతాల్లో ఉన్న బ్యాలెన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం వీటి విలువ రూ.3.06 కోట్లుగా తేలినప్పటికీ, బహిరంగ మార్కెట్లో వీటి ధర అంతకు పలురెట్లు ఎక్కువగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మరో ఆసక్తికర విషయంతో పాటు డ్రైవర్ ముసుగులో సాగిన దందా కూడా వెలుగులోకి వచ్చింది. డీడీ జయరాజ్ వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సత్తునూరి యాదయ్య సెల్‌ఫోన్‌ను ఏసీబీ అధికారులు నిశితంగా పరిశీలించగా, అతడి బ్యాంకు ఖాతా నుంచి సొంత కూతురి ఖాతాకు ఏకంగా రూ.24.8 లక్షలు బదిలీ అయినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. నిందితుడు అక్రమ ఇసుక రవాణా ద్వారానే ఈ స్థాయి అక్రమార్జనకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారణకు వచ్చిన అధికారులు, కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణను వేగవంతం చేశారు.

## ఎవరూ ఆందోళన చెందవద్దు
# ప్రతి ఒక్కరినీ సురక్షితంగా తెస్తాం


**23 మంది బాధితుల గుర్తింపు..**
**కేంద్రానికి వివరాల అందజేత**
**ఢిల్లీ తెలంగాణ భవన్, సచివాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్లు, కంట్రోల్ రూమ్‌లు**



**హైదరాబాద్, ఆగస్టు 27 (వుదయం)**

నేపాల్ దేశంలో సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన తెలంగాణ పర్యాటకులు, యాత్రికుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అక్కడ ఉన్న తెలంగాణ వాసులను సురక్షితంగా స్వరాష్ట్రానికి తీసుకువచ్చేందుకు అన్ని రకాల ముందుస్తు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. బాధిత కుటుంబ సభ్యులు అందించిన ప్రాథమిక సమాచారం ఆధారంగా ఇప్పటివరకు 23 మంది తెలంగాణ వాసులను గుర్తించామని, వారి వివరాలను తక్షణమే కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందించినట్లు స్పష్టం చేశారు. బాధితుల ఆచూకీ తెలుసుకోవడంతో పాటు వారికి అవసరమైన అత్యవసర సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం, కాఠ్మాండులోని భారత రాయబార కార్యాలయ అధికారులతో రాష్ట్ర యంత్రాంగం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపారు. బాధితుల కుటుంబాల్లో ధైర్యం నింపేందుకు మరియు నిరంతర పర్యవేక్షణ కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక కోఆర్డినేషన్ సెంటర్‌తో పాటు హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తెచ్చారు. అదేవిధంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని జీఏడీ (ఎన్ఆర్ఐ విభాగం) ఆధ్వర్యంలో 24 గంటలు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. నేపాల్‌లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అక్కడ ఇంకా ఎంతమంది తెలంగాణ వాసులు ఉండే అవకాశం ఉందనే అంశాలపై మంత్రి పొంగులేటి విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో గురువారం ఉన్నత స్థాయి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. నేపాల్‌లో ఇంకా ఎవరైనా తెలంగాణ వాసులు చిక్కుకుని ఉంటే, వారి కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఆందోళన చెందకుండా వెంటనే ప్రభుత్వానికి సమాచారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. బాధితుల పేరు, పాస్‌పోర్ట్ వివరాలు, మొబైల్ నంబర్, నేపాల్‌లో చివరిగా ఉన్న ప్రాంతం మరియు టూర్ ఆపరేటర్ వివరాలను కంట్రోల్ రూమ్‌కు అందిస్తే త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టడానికి వీలవుతుందని పేర్కొన్నారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చి, నేపాల్‌లో ఉన్న ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు సురక్షితంగా ఇంటికి చేరేంత వరకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## సరిహద్దుల్లో ఉక్కు గోడలు
# 'యుద్ధ ట్యాంకులు'



**జబల్‌పూర్, ఆగస్టు 27 (ఎఎంఎస్)**

ఆధునిక యుద్ధ తంత్రంలో డ్రోన్లు, క్షిపణుల పాత్ర వేగంగా పెరుగుతున్నప్పటికీ.. భూతల పోరాటాల్లో యుద్ధ ట్యాంకుల ప్రాధాన్యం ఎంత మాత్రం తగ్గలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల్లో ట్యాంకులు ఉక్కు గోడల్లా నిలబడి శత్రువుల పాలిట సింహస్వప్నంగా మారుతాయని, రణరంగంలో సైనికుల మనోధైర్యాన్ని రెట్టింపు చేస్తాయని ఆయన కొనియాడారు. మధ్యప్రదేశ్‌లోని 'వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్'లో టీసిరీస్ యుద్ధ ట్యాంకుల మరమ్మతులు, సేవలు (ఓవర్‌హాలింగ్) అందించేందుకు రూ.472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక కేంద్రానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి రాజ్‌నాథ్ మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యాల్లో భారత్ ఒకటని, సరికొత్త సాంకేతికతల వల్ల యుద్ధాల స్వరూపం వేగంగా మారుతోందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

## 25 ఏళ్లపాటు లోక్‌సభ
# స్థానాల పెంపు వద్దు



**న్యూఢిల్లీ:** దేశంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి సుదీర్ఘ లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను రాబోయే 25 ఏళ్ల పాటు ఎలాంటి మార్పు లేకుండా యథాతథంగా కొనసాగించాలని ఆయన ప్రతిపాదించారు. అలాగే రాష్ట్రాల వారీగా ఉన్న స్థానాల కేటాయింపుల్లోనూ మార్పులు చేయకూడదని కోరారు. డీలిమిటేషన్ అనేది దేశ రాజకీయ వ్యవస్థ మరియు సమాఖ్య తత్వంపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన అంశమని, ఈ విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత స్థాయి రాజకీయ సంప్రదింపులు జరపడం అత్యవసరమని ఖర్గే స్పష్టం చేశారు. ఏకీకృత నిర్ణయానికి వచ్చేందుకు ముందుగా అన్ని రాజకీయ పార్టీలతో వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన రాష్ట్రాలకు నియోజకవర్గాల తగ్గింపు రూపంలో అన్యాయం జరగకుండా తగిన రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించాలని కోరారు. మరోవైపు, మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఖర్గే డిమాండ్ చేశారు. వచ్చే 2029 లోక్‌సభ ఎన్నికల నాటికే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రధాని మోదీని లేఖ ద్వారా కోరారు.

# ఓయూకు రూ.వెయ్యి కోట్ల నిధుల హామీ ఏమైంది?


**హైదరాబాద్, ఆగస్టు 27 (వుదయం) :** ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఏడాది గడిచినా ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు మండిపడ్డారు. హైదరాబాద్ తార్నాకలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కనీసం ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించేందుకు కూడా నిధులు లేవని సీఎం స్వయంగా అంగీకరించడం కాంగ్రెస్ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విద్యావ్యతిరేక విధానాల బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తోందని ధ్వజమెత్తారు.



పాలిటెక్నిక్ కూడా నైపుణ్యాభివృద్ధికి దోహదపడే కీలకమైన కోర్సు అని, ఆ కోర్సు చదివిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం బీటెక్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడం ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం సరైనదే అయితే మళ్లీ దానిపై కమిటీలను ఎందుకు వేస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఏకంగా రూ.15 వేల కోట్లకు చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు.




## ఇంతే కదా...!




# విద్యార్థుల పట్ల సర్కార్ కర్కశత్వం

**హనుమకొండ, ఆగస్టు 27 (వుదయం) :** రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ మునిపట్ర నేత హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హనుమకొండ పర్యటనలో ఉన్న ఆయనను గురువారం పాలిటెక్నిక్ విద్యార్థులు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్న వివాదాస్పద జీవో 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో విద్యార్థులు చేస్తున్న పోరాటాలు, ఉద్యమాలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని నిలదీశారు. నూతన తరం (జెన్‌జీ) ఉద్యమాల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక నీతి, తెలంగాణలో మరో నీతి ఉండటం వారి నైజానికి నిదర్శనమని మండిపడ్డారు. అంతకుముందు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల సమస్యలపై టీఎన్‌జీఓల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని తన పూర్తి మద్దతు తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించిన ఈ నిరసన ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు హరీశ్‌రావును ముందస్తుగా అరెస్ట్ చేశారు.



# సజ్జపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం





- ఆటోను ఢీకొట్టిన డీసీఎం, దంపతులు అక్కడికక్కడే మృతి

కోహీర్, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సజ్జపూర్ చెరువు కట్ట మలుపు వద్ద గురువారం సంభవించిన ఘోర రోడ్డు ప్రమాదంలో బడంపేట్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు బేగరి రాచయ్య (48), బేగరి పద్మమ్మ (42) అక్కడికక్క డే మృతి చెందారు.
రాచయ్య, పద్మమ్మ దంపతులు తమ ఆటోలో తమ పని నిమిత్తం జహీరాబా ద్ వెళ్తుండగా, సజ్జపూర్ మలుపు వద్ద ఎదురుగా అతివేగంతో వచ్చిన డీసీఎం వాహనం ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా నుజ్జును జ్జయింది. తీవ్ర రక్తస్రావం కావడంతో దంపతులిద్దరూ ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలారు. సమాచారం అందుకున్న కోహీర్ ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో కలిసి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ ఘోర ప్రమాదానికి డీసీఎం డ్రైవర్ తీవ్ర నిర్లక్ష్యంతో పాటు అతివేగమే ప్రధాన కారణమని స్థానికులు చెబుతు న్నారు. మలుపు వద్ద వాహన వేగాన్ని తగ్గించకపోవడం, పైగా డీసీఎం వాహనం చాలా పాతది కావడంతో స్పీడ్ నియంత్రణలోకి రాక ఆటోపైకి దూసుకెళ్లినట్లు ప్రత్యక్షసాక్షులు పేర్కొ న్నారు. కాలం చెల్లిన వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపైకి తీసుకురావడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన దంపతులు దారుణంగా ప్రాణాలు కో ల్పోవడంతో బడంపేట్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు



- శ్రీ గురు పీఠం ప్రధాన అర్చకులు నటరాజ్ శర్మ

వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 27:

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరి ధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు వాస్త వ్యులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు నిర్మించి ప్రతిష్టించిన దేవతామూర్తులు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శిరిడి సాయి బాబా దేవత మూర్తులకు నేడు శ్రా వణమాసం గురువారం కావడంతో దత్తాత్రేయ మహా స్వామికి. నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ని ర్వహించారు. అనంతరం సాయిబాబా ఆలయంలో సాయిబాబాకు అర్చన అభిషేకం నిర్వహించి అనంతరం మధ్యాహ్న హారతి ఇచ్చి ఇక్కడికి విచ్చే సిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కా ర్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ ఈ మహాత్రమైన మందిరం చాలా గొప్ప మహిమగల మందిరమని. కోరిన కోరికలు నెరవేర్చే దేవతలు ఈ స్థానంలో ఉన్నారు అనే భావన మనకు కలుగుతుందని. సాక్షా త్తు త్రిమూర్తులు అవతారమైనటువంటి దత్తాత్రేయ మహాస్వామి మన ముందు నిలబడి భక్తా ఏంటి అనే విధంగా ఆ భగవంతుడు దర్శనమిస్తున్నాడని. అదే విధంగా సాయిబాబా దేవాలయంలో శిరిడీలో ఏ రూపంలో కొలువై ఉన్నాడో సాయిబాబా అదే విధంగా మన గురు దులోని గురు పీఠంలో కొలువుదీరి భక్తులకు దర్శనమిస్తున్నాడని మేము అనుకున్న పనులు సకాలంలో నెరవేర్చే దేవత మూర్తులు ఇక్కడే ఉండి మనల్ని కాపాడుతున్నారని వారు వివరించా రు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సూర్యకుమార్ గౌడ్. స్వరాజ్యలక్ష్మి శ్రీ నివాస్ గౌడ్. రాజ్యం బిక్షపతి యాదవ్. గడ్డమీద కృష్ణ గౌడ్. ఆంజనేయులు యాదవ్. సుదూర ప్రాంతం నుంచి విచ్చేసిన భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరిస్తాం

- సమస్య పరిష్కారం కాగానే వారం రోజుల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బులు
- వికారాబాద్ జిల్లా అడిషనల్ (రెవెన్యూ) కలెక్టర్ వెంకట చారి

*యాలాల ఆగస్టు 27
వుదయం ప్రతినిధి :-

బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను పరిష్క రిస్తామని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)వెంకట చారి పేర్కొ న్నారు. గురువారం యాలాల మండల పరిధిలోని రసూల్ పుర ఆంజనేయస్వా మి దేవాలయం వద్ద గ్రామసభ నిర్వ హించారు. ఈ సందర్భంగా తాండూర్ మండలం చంగోల్, అంతారం యాలాల మండలం కోకట్, రసూల్ పుర గ్రామాలకు చెందిన రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకట చారి మాట్లాడుతూ బైపాస్ రోడ్డు నిర్మాణం లో భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయిన వారం రోజుల్లోనే రైతుల రైతుల ఖాతాలను డబ్బులు జమ చేస్తామని వివరించారు. ఈనెల 21న భూముల కోల్పోతున్న వారందరికీ నోటీసులు జారీ చేశామని తెలిపారు. ప్రభుత్వం ని ర్ణయించిన ధరకు అంతారం, చెంగోల్ గ్రామాల రైతులకు ఎకరానికి రూ.20 లక్ష, యాలాల మండలం రసూల్ పుర కోకట్ గ్రామాల రైతులకు21 లక్షలు చొప్పున ఎకరానికి చెల్లిస్తామ ని తెలిపారు. ప్లాటుకు గజానికి రూ. 6000 చొప్పున ప్రభుత్వం ధర నిర్ణ యించిందని తెలిపారు. లబ్ధిదారులు క్లియరెన్స్ ఇవ్వగానే వారం రోజుల్లో లబ్ధి దారుల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బాధితులందరికి డబ్బులు ఇచ్చేం దుకు ప్రభుత్వం నుండి 25 కోట్ల 35 లక్షల రూపాయలు కేటాయించి పిడి అకౌంట్లో జమ చేయడం జరిగిందని వివరించారు. భూ నిర్వాసి లందరికీ లబ్ధి పొందేందుకు తగిన చర్యలు తీ సుకుంటామని తెలిపారు. రైతులకు ఎలాంటి సందేశాలు ఉన్న గ్రామసభలు వివరించాలని సూచించారు. కొందరు రైతులు సమస్యలను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వారి సమ స్యలకు పరిష్కారం చూపుతామని సూచించారు. లబ్ధిదారులు ముందుకు వచ్చి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ తాసిల్దార్ తారా సింగ్, యాలాల తాసిల్దార్ గాయత్రి, ఆర్ అండ్ బి ఈ ఈ కిరణ్, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు జాదవ్ ధారాసింగ్, యాలాల మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తం రావు, తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య, ఎస్సైలు విట్టల్ రెడ్డి, ప్రశాంత్ వర్ధన్, విటల్ రాథోడ్ వినోద్, ఆర్ ఐ చరణ్ కుమార్, సర్వేర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు



# విపత్తు నిర్వహణకు పక్కా ప్రణాళిక ఏది?

- నదీ తీర ప్రాంతాల్లో రక్షణ పరికరాలు అందుబాటులో ఉన్నాయా?
- బోట్స్, లైఫ్ జాకెట్లు, తాళ్లు సిద్ధంగా ఉన్నాయా?
- అగ్నిమాపక కేంద్రాల్లో ఆధునిక రెస్క్యూ పరికరాలు ఎక్కడ?
- పోలీస్‌స్టేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో ఫైర్ సేఫ్టీపై ఎంతమేరకు సన్నద్ధత?
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఆగస్టు 27
(వుదయం బ్యూరో)



జోగులాంబ గద్వాల జిల్లాలో వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తులు సం భవించినప్పుడు అధికారులు తక్షణమే స్పందించేలా పక్కా విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ని తన ఛాంబర్‌లో జిల్లా డిజాస్టర్ మేనే జ్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించా రు.బీచుపల్లి, అలంపూర్, నది అగ్రహా రం వంటి నదీ పరివాహక ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే రక్షణ చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అయితే ప్రమాదం జరిగిన తర్వాత స్పం దించడం కంటే ముందుగానే అవసర మైన పరికరాలు, సిబ్బంది, వనరులను సిద్ధం చేసుకోవడం ఎంతవరకు జరుగు తోందన్నది ప్రశ్నగా మారింది.

**గజ ఈతగాళ్లకు రక్షణ పరికరాలు సిద్ధంగా ఉన్నాయా?**

నదుల్లో ప్రమాదవశాత్తు ఎవరైనా ము నిగిపోతే వారిని రక్షించేందుకు గజ ఈతగాళ్లు, మత్స్యకారులకు బోట్స్, లైఫ్ జాకెట్లు, తాళ్లు తదితర రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. మరి ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఇలాంటి పరికరాలు ఎంతమేరకు అందుబాటులో ఉన్నాయి? అత్యవసర సమయంలో వాటిని వెంటనే వినియోగించేలా ఏర్పాట్లు ఉన్నాయా? అన్నది సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అంశం.

**డ్రోన్లు, రెస్క్యూ పరికరాలు ఎప్పుడు?**

ఎవరైనా వ్యక్తులు గల్లంతైతే వారి ఆచూకీ కోసం, ఇతర అత్యవసర పరి స్థితుల్లో వినియోగించేందుకు డ్రోన్ కెమెరాలు కొనుగోలు చేయాలని కలెక్ట ర్ సూచించారు. గద్వాల, అలంపూర్ అగ్నిమాపక కేంద్రాల్లో ఫ్లోటింగ్ పో ర్టబుల్ పంప్స్, రిమోట్ లైఫ్ బాయ్ తదితర ఆధునిక రెస్క్యూ పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశిం చారు.మరి ఈ ప్రతిపాదనలు ఎప్పుడు సిద్ధమవుతాయి? నిధులు ఎప్పుడు మం జూరవుతాయి? పరికరాలు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయి? విపత్తు సం భవించేలోపు ఏర్పాట్లు పూర్తవుతాయా? అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్న.

**ఫైర్ సేఫ్టీపై పర్యవేక్షణ ఏది?**

జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లు, ము న్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, కలెక్టరేట్‌లో ఫైర్ సేఫ్టీకి అవసరమైన యంత్రాలు, పరికరాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యా లయాల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయా? వాటిపై క్రమం తప్పకుం డా తనిఖీలు జరుగుతున్నాయా? అనేది కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది.విపత్తులు సంభవించిన తర్వాత హడావుడి చేసే పరిస్థితి కాకుండా ముందస్తు ప్రణాళిక, అవసరమైన పరి కరాల సమీకరణ, సిబ్బందికి శిక్షణ, నిరంతర మాక్‌డ్రిల్స్‌తో అధికారులు సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం కాకుండా ఎప్ప టిలోగా కార్యరూపం దాలుస్తాయో వేచి చూడాలి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీపీఓ శ్రీకాంత్, అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ రాకేష్, డీ సెక్షన్ పర్యవేక్షకులు నరేందర్, తదిత రులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానాలతో రైతులకు మేలు

- నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి
- ఆరుతడి పంటల సాగుకు ప్రోత్సహించాలి
- ఆయిల్‌పామ్ తోటలతో అదనపు ఆదాయం
- రైతు బీమా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచవద్దు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఆగస్టు 27
(వుదయం కరస్పాండెంట్)



పంట మార్పిడి విధానాలతో రైతులకు మేలు జరుగుతుందని, ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువ గా కురుస్తున్నందున ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహిం చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రైతుల సంక్షేమానికి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థా యిలో అందుబాటులో ఉంటూ నిబ ద్ధతతో పనిచేయాలని సూచించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఇండియన్ ఫార్మర్స్ ఫర్టి లైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) సహకారంతో వ్యవసాయ, ఇఫ్కో క్రిడ సంస్థల ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు నానో ఎరువులపై నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.జూరాల ప్రాజె క్టుకు ఇన్‌ఫ్లో తగ్గుతున్న నేపథ్యంలో రైతులు కాలువల ద్వారా సాగునీటిపై ఎక్కువగా ఆధారపడకుండా కూరగా యలు, పప్పుదినుసులు వంటి స్వల్ప కాలిక ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఖరీఫ్‌లో పంటలు సాగు చేయని రైతులు రబీ సీజన్‌కు త్వరగా వెళ్లే అవకాశం ఉన్నందున రబీలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసేలా ప్రో త్సహించాలని తెలిపారు. ప్రభుత్వం ని ర్దేశించిన ఏడు రకాల వరి విత్తనాలకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా బోనస్ చెల్లించనున్నందున, ఆ రకాలను సాగు చేసిన రైతుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్‌లో వరి సాగు చేసిన రైతులకు సాగునీరు సరిపోని సమయంలో బోరుబావులపై ఆధారప డాల్సి వస్తుందని, రబీలో వరి సాగును తగ్గించి ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సాధారణ యూరియాను అధికంగా వినియోగిం చడం వల్ల నేల సారవంతత దెబ్బతినే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నా రు. దీనికి ప్రత్యామ్నాయంగా రైతులు నానో యూరియాను పెద్దఎత్తున విని యోగించేలా వ్యవసాయ శాఖ అధికా రులు అవగాహన కల్పించాలని ఆదే శించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలతో మహిళా రైతులు డ్రో న్లను కొనుగోలు చేసి ఎరువుల పిచికా రీకి వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే శాతాన్ని పెంచాలని, రైతు బీమా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటిక ప్పుడు క్లెయిమ్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఆయిల్‌పామ్ తోటలతో రైతులకు మంచి ఆదాయం లభిస్తుంద ని, వాటిలో అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.
పీఎండీడీకేవై పారామీటర్లలో ఉన్నతి సాధించేలా వ్యవసాయ శాఖ అధికా రులు కృషి చేయాలని, ప్రకృతి, ఆర్గా నిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి చాంపియన్ ఫార్మర్‌స్‌ను గుర్తించి వివరాలను పంపాలని ఆదేశించారు. వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రి గార్డెన్ల ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. నకిలీ విత్త నాలు, ఎరువులు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారు లు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం పలువురు రైతులు నానో యూరియాను వినియో గించి తాము సాగు చేసిన పంటలపై తమ అనుభవాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఉద్యానవన శాఖ అధికారి రాజ్‌కుమార్, ఇఫ్కో మేనేజర్ కృపాశంకర్, క్రిడ సీనియర్ శాస్త్రవేత్త గిరిజాదేవి, ఇతర అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం

ధరూర్ ఆగస్టు 27 (వుదయం కర- స్పాండెంట్)

పెద్ద చింతరేవులలో శ్రీ వ్యాసరాయలచే ప్రతిష్ఠింపబడి పూజలందుకుంటున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆధ్యా త్మిక కేంద్రంగా భక్తులను ఆకట్టుకుం టోంది. ఉడిపి పలిమారు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యాదీశ తీర్థ స్వామి, శ్రీ విద్యారా జేశ్వర స్వామి ఆధ్వర్యంలో చాతుర్మాస్య పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామీజీలు మూలరాముల సంస్థాన పూజలు నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పలువురు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

**ఘనంగా స్వామీజీ 70వ జన్మదిన వేడుకలు**

ఉడిపి పలిమారు పీఠాధిపతులు శ్రీ వి ద్యాదేశ స్వామీజీ 70వ జన్మదిన వేడుక లను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీకి పుష్పాభిషే కం, కనకాభిషేకం నిర్వహించి ఆశీస్సు



లు పొందారు. కార్యక్రమంలో ఆద్య కేశ వాచారి, ఈవో గిరీరావు, మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయ అర్చకు లు పరిమళాచారి, కుటుంబ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన సమాజ నిర్మాణం

- యువత క్రీడా రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- మేరా యువ భారత్ ఆధ్వర్యంలో 'ఖేలో ఇండియా సంవాద్ – ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్' కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 27:



జాతీయ క్రీడా దినోత్సవం-2026 సంద ర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మేరా యువ భారత్ (MY Bharat) ఆధ్వ ర్యంలో 'ఖేలో ఇండియా సంవాద్ - ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్' కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలోని సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెం ట్ (SIBM)లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పా ర్లమెంటరీ నియోజకవర్గ గౌరవ ఎంపీ శ్రీమతి డీకే అరుణ, ఒలింపిక్ పతక విజేత, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారి ణి శ్రీమతి పీవీ సింధు, బ్యాడ్మింటన్ క్రీ డాకారిణి శ్రీమతి ముస్కాన్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 'ఫిట్ ఇండియా', క్రమశిక్షణతో కూడిన క్రీడా దేశ నిర్మాణం, యువత ఆకాం క్షలను దేశ అభివృద్ధి ప్రయాణంలో కేంద్రంగా నిలపాలనే దార్శనికతకు అనుగుణంగా కార్యక్రమం కొనసా గింది.
ముందుగా యువత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి వర్చువల్ ప్రసం గాన్ని వీక్షించారు. అనంతరం ఖేలో ఇండియా సంవాద్, యువ సంవాద్ కార్యక్రమాలు నిర్వహించారు. దేశంలో క్రీడా వ్యవస్థలో వస్తున్న మార్పులు, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడా ప్రతిభ ను వెలికితీయడం, భవిష్యత్ అంతర్జా తీయ క్రీడా పోటీలకు సన్నద్ధత, వికసిత్ భారత్ @2047 లక్ష్య సాధనలో యువత పాత్ర తదితర అంశాలపై యువతతో చర్చలు జరిగాయి.

**క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల ను పెంపొందిస్తాయి: పీవీ సింధు**

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు యువతతో ముచ్చటిస్తూ తన క్రీడా ప్రయాణంలోని అనుభవాలను పంచుకున్నారు. క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఫిట్‌నెస్, క్ర మశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు.

**క్రీడా అవకాశాలను సద్వినియోగం చే సుకోవాలి: ఎంపీ డీకే అరుణ**

శ్రీమతి డీకే అరుణ మాట్లాడుతూ దేశ ని ర్మాణంలో యువత, క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. క్రీడా రంగంలో కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న విస్తృత అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య కరమైన, చురుకైన జీవన విధానాన్ని అలవర్చుకుని ఫిట్ ఇండియా - వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు.

**MY Bharat పోర్టల్‌లో యువత నమోదు చేసుకోవాలి**

MY Bharat డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్ మాట్లాడు తూ యువత MY Bharat పోర్టల్‌లో నమోదు చేసుకుని స్వచ్ఛంద సేవ, అనుభవాత్మక అభ్యాసం, నాయకత్వం, దేశ నిర్మాణానికి సంబంధించిన వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని కోరారు.బ్యాడ్మింటన్ క్రీడాకా రిణి ముస్కాన్ ఖాన్ కూడా యువతతో ముచ్చటించి, క్రీడా రంగంలో తమ లక్ష్యాలను సాధించేందుకు అంకితభా వం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.
'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' ప్రతిజ్ఞకార్యక్రమంలో ముఖ్యమైన భాగంగా 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' ప్రతిజ్ఞను పాల్గొన్న యువతతో చేయించారు. ఆరోగ్యకరమైన, మాదక ద్రవ్య రహిత జీవన విధానాన్ని ప్రోత్సహి స్తూ, మాదకద్రవ్య రహిత క్యాంపస్‌లు, సమాజాలు, దేశ నిర్మాణానికి కృషి చే స్తామని యువత ప్రతిజ్ఞ చేశారు.క్రీడలు, ఫిట్‌నెస్, సానుకూలమైన యువత భాగస్వామ్యం ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చనే సం దేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించేందుకు SIBM బృందం, MY Bharat బృందాలు సమన్వయంతో కృషి చేశాయి. కార్యక్రమం విజయ వంతమైన నిర్వహణలో శ్రీ డి. శ్రీశైలం, శ్రీమతి డి. గ్రీష్మ, శ్రీమతి పి. కృతీ కీలకంగా పనిచేశారు.యువ సంవాద్ సందర్భంగా యువత తమ ఆలోచన లు, ఆశయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడాస్ఫూర్తి, యువ నాయకత్వం, నషా ముక్త్ భారత్, ఫిట్ ఇండియా, వికసిత్ భారత్ @2047 లక్ష్యాల పట్ల యువతలో మరింత అవ గాహన, ఉత్సాహం పెంపొందింది.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదు



- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 27
(వుదయం ప్రతినిధి):

మారుమూల ప్రాంతాల ప్రజలకు పట్టణ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.గురువారం మండలంలోని వెన్నిచర్ల, నక్కలపల్లి గ్రా మాల్లో కలెక్టర్ పర్యటించారు. వెన్నిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికం గా తనిఖీ చేశారు. రోగులకు అందుతు న్న సేవలు, వైద్యుల హాజరు, మందుల నిల్వలు, ప్రసూతి సేవలు, ల్యాబ్, ఓపీ సేవలు, రికార్డులను పరిశీలించారు. నెలకు ఎన్ని ప్రసవాలు, ఎంత మందికి ఓపీ సేవలు అందిస్తున్నారని అడిగి తె లుసుకున్నారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం నక్కలపల్లిలో ఎస్ఐఆర్ గ్రామసభలో పాల్గొన్నారు. రైతు బోలె ఈశ్వరయ్య పొలంలో వీబీజీ రాంజీ పథకం కింద ఫాం పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఫాం పాండ్లు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచుతాయని, పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు.కలెక్టర్ వెంట ఆర్డీవో బన్సీలాల్, తహసిల్దార్, వైద్య సిబ్బంది, ప్రజాప్రతి నిధులు ఉన్నారు.

# చిరునామాల్లో మార్పు చేరుకులకు అవకాశం



వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 27

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరి ధిలోని తిమ్మాపూర్ గ్రామంలో నేడు గురువారం సర్పంచ్ గుణంగారి రాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కొత్త ఓటర్ లిస్టులో తమ పేరు సరిగ్గా ఉందా. ఇన్సిల్ గాని పేరులో తప్పుగాని ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉందని. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండి ఉన్న యువతి యువకులకు ఓటు హక్కును కల్పించుకునే అవకాశం ఉన్నందున వారు వారి డీటెయిల్స్ ను బి ఎల్ వోల కు(అంగన్వాడి టీచర్ కు)అందియ్యాలి లేదా తెల్పాలి. మీ సేవలోనైనా ఓటు హక్కును కల్పించుకునే అవకాశం ఉందన్నారు.ఇలాంటి వివరాలతో కూడి నటువంటి చర్చలు నిర్వహించారు. గ్రా మస్తులు గ్రామసభలో ఓటర్ లిస్టులోని పేర్లను సమీక్షించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ శ్రావణి ప్రవీణ్ గౌడ్. గౌరవ సభ్యులు రామారావు శ్రీనివాస్ గౌడ్. మయనంగారి ప్రవీణ్. సంజీవ్ కుమార్. బిఆర్ఎస్ నాయకులు రాసిప ల్లి ఆంజనేయులు. గుణంగారి నర్సింలు. కాంగ్రెస్ పార్టీ క్రమ కమిటీ అధ్యక్షులు కుమార్. గ్రామస్తులు . సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# టాపర్లకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ ప్రధానం



మల్దకల్ ఆగస్టు 27
(వుదయం కరస్పాండెంట్)

మల్దకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎంపీసీ గ్రూపులో ప్రతిభ కనబరిచిన టాప్-5 విద్యార్థులకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను బహుమతిగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ లతారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ శ్రీలతారెడ్డి మాట్లాడుతూ, విద్యా ర్థులకు అందించిన స్టడీ మెటీరియల్ చదువుపై మరింత ఆసక్తి పెంచడంతో పాటు రాబోయే పోటీ పరీక్షలకు సిద్ధమ య్యేందుకు ఎంతో ఉపయోగపడుతుం దని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై మంచి విద్యను అభ్యసిస్తూ పోటీ పరీ క్షల్లో విజయాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా కళాశాల కు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావచ్చని పేర్కొ న్నారు. సుమారు రూ.3,000 విలువైన పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు బహుమతిగా అందించిన కళాశాల గణిత అధ్యాపకురాలు శ్రీమతి మాధురిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభి నందించారు. ఈకార్యక్రమంలో అధ్యా పకులు నరసింహులు, గోవర్ధన్‌శెట్టి, శ్రీకాంత్, రాఘవేంద్ర, సుధాకర్, రంగ స్వామి, ఇఫ్తికర్, కమలహాసన్‌తో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అయోమయంలో ఓటర్లు



నారాయణపేట టౌన్ ఆగస్టు27
(వుదయం ప్రతినిధి)

అధికారుల నిర్లక్ష్యంతో ఓటర్లు అయోమ యంలో పడ్డారని మూడవ వార్డు కౌన్సిల ర్ కాకర్ల నారాయణమ్మ ఆరోపించారు. మూడవ వార్డులోని ప్రజలను ఓటర్లుగా నమోదు చేయడం తో పాటు కొంతమం దిని వార్డులో ఉన్నవారికి వేరే వార్డులో నమోదు చేసి ఆ వార్డులో ఉన్న వారిని మూడో వార్డులో నమోదు కావడం ఈ అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం అని అన్నారు. అంతేకాకుండా 137 బూతులో ఉన్న ఓటర్ల కలర్ ఫోటోలను కూడా జాబితాలో వేయకపోవడం ఎం తవరకు సమంజసం అని ప్రశ్నించారు. 137 బూతులో ఉన్న ఓటర్లను 127 అలాగే135 బూతు జాబితాలో అధికా రులు నమోదు చేశారని ఆమె అన్నారు. 127, 135బూతులోని ఓటర్లను137 బూతులో నమోదు చేయాలని ఆమె అధి కారులకు కోరారు.. 38 మందిని 137 బూతులో నమోదు చేయాలని అధికా రులకు వినతి పత్రం ఇచ్చినా కూడా అధికారులు 137 లో నమోదు చేయక పోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు .అధికారులు మాత్రం 135 లో ఉన్న ఓటర్లను వేరే బూతులలో నమోదు చేయడం సరైనది కాదని ఆమె అన్నారు . ఓటర్ల కలర్ ఫోటోలు కూడా నమోదు చేయకపోవడంతో పాటు అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. అధికారులకు వార్డులోని ప్రజలు సహకరించినా కూడా ఓటర్ జాబితా తయారు చేయడంలో అధికారు లు నిర్లక్ష్యం చేస్తూ జాబితాను తయారు చేయడం ఇది ఎంతవరకు సమంజసమ ని ఆమె ప్రశ్నించారు.



# గ్రేటర్ హైదరాబాద్





## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**షాద్‌నగర్ ఆగస్టు27(వుదయం):** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు వివాహ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిషాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ గారి మేనకోడలు వివాహ వేడుక మల్లికా గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి గారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి గారిని ఆత్మీయంగా పలకరించి, సాదరంగా అభివాదం చేశారు. వివాహ వేడుక సందర్భంగా ఇరువురి మధ్య ఆత్మీయ పలకరింపు జరిగింది.

## ఘనంగా మిలాద్‌ఉన్‌నభీ పండుగ వేడుకలు



**బాచుపల్లి, ఆగష్టు 27, (వుదయం ప్రతినిధి ),** నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లో మిలాద్‌ఉన్‌నభీ పండుగ వేడుకలు బాచుపల్లి ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బాచుపల్లి దర్గాలో ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది ముస్లిం సోదరులు మహామ్మద్ ప్రవక్త బోధనలు పలుకుతూ బాచుపల్లి, రాజీవ్ గాంధీ నగర్, నిజాంపేట్, ప్రగతి నగర్ రహదారులు మీదుగా ద్విచక్ర వాహనలపై ర్యాలీగా వెళ్లి బాచుపల్లి లోని ఈజీతఫీర్ దర్గాకు చేరుకున్నారు. పలు పార్టీ నాయకులు ముస్లిం సోదరులను కలిసి మిలాద్‌ఉన్‌నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాచుపల్లి ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ సలీం ఆధ్వర్యంలో అందరికి భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, పలు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సోదరభావం, దేశభక్తిని పెంపొందించడమే రక్షా బంధన్ ఉద్దేశ్యం



- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్
- చేవెళ్ల ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముందస్తు రక్షా బంధన్



**చేవెళ్ల,ఆగస్టు27 (వుదయం)** విద్యార్థుల్లో సోదరభావం, ఐక్యత,దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించడమే రక్షా బంధన్ ముఖ్య ఉద్దేశ్యమని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు.చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని గురువారం చైతన్య జూనియర్ & డిగ్రీ కళాశాల, బాబు జగ్జీవన్ రావు (BJR) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) చేవెళ్లలో ముందస్తు రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షా బంధన్ పండుగ విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా కుర్వ మహిపాల్ మాట్లాడుతూ..రక్షా బంధన్ కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని, సమాజంలో పరస్పర రక్షణ, సోదర భావం, ఐక్యతను పెంపొందించే గొప్ప సంస్కారమని తెలిపారు. "నీవు నాకు రక్ష..నేను నీకు రక్ష..మనమంతా మన దేశానికి రక్ష" అనే భావన ప్రతి విద్యార్థిలో ఉండాలని పిలుపునిచ్చారు.కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా విద్యార్థులు ఐక్యంగా ఉండాలని,సమాజం మరియు దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దేశ భద్రత, సమాజ శ్రేయస్సు ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ,విద్యార్థి దశ నుంచే సేవాభావం, దేశభక్తి, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనిల్, మల్లేష్, శివ, లోకేష్, వివేకానంద, యశ్వంత్, ప్రేమ్ కుమార్, అజయ్, రామ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

- అమీన్పూర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్, నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం.

**అమీన్పూర్ ఆగష్టు 27, వుదయం,** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని మాధవపురి హిల్స్, పిజెఆర్ ఎంక్లేవ్ కాలనీ బ్రహ్మసూత్ర మరకత శివలింగం విగ్రహ ప్రతిష్టాపన, చక్రపురి కాలనీలో శ్రీశ్రీశ్రీ ముద్దల ఈశ్వర ఆలయంలో శివలింగం ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, ప్రశాంతత, సత్సంకల్పాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా నియోజకవర్గం వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గోపాల్, కృష్ణ, మహాదేవ రెడ్డి, బిజిలి రాజు, రాములు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో మహాధర్నా

**ముషీరాబాద్, ఆగస్టు 27(వుదయం)** ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలోని ఐక్య కార్యాచరణ సమితి గురువారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వంపై తమ నిరసన వ్యక్తం చేశారు.

ఉద్యోగుల సమస్యలను ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెట్టడం సరికాదని నాయకులు మండిపడ్డారు. 2023 జూలై 1 నుంచి కొత్త పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.




**సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణ**

ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అమలు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

జీవో నంబర్ 25ను సవరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, సర్వీస్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**విద్యారంగాన్ని బలోపేతం చేయాలి**

విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులు అన్నారు. జాతీయ విద్యా విధానం-2020ను రద్దు చేయాలని విక్రమ్‌కుమార్ డిమాండ్ చేశారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించేలా ఆర్‌టీఈ చట్టంలో అవసరమైన సవరణలు చేయాలని కోరారు.

విద్యార్థుల సంఖ్య తగ్గిందనే కారణంతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయకుండా, మౌలిక వసతులు కల్పించి, ఉపాధ్యాయుల కొరతను తీర్చి పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు.

**డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు స్పష్టం చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బిల్లులు, ఓపీఎస్, హెల్త్ కార్డులు, ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యలపై తక్షణ నిర్ణయాలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):-** నో మ్యాపింగ్, ASD, ఓటర్ల వివరాల సవరణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామ/వార్డు సభల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మున్సిపల్ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, ASD (Absent, Shifted, Duplicate) కేటగిరీలకు సంబంధించిన ఓటర్ల వివరాలను నిశితంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ముఖ్యంగా నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న ఓటర్లకు సరైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాతో వివరాలు సరిపోలకపోవడం లేదా అవసరమైన వివరాలు సమర్పించ లేకపోవడం వంటి కారణాలతో నో మ్యాపింగ్ కేటగిరీలోకి వచ్చిన అర్హులైన ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

సరైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన గుర్తింపు లేదా ధృవీకరణ పత్రాలు, ఉద్యోగి/పెన్షన్ గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్, శాశ్వత నివాస ధృవీకరణ పత్రం, భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్ తదితర అనుమతించిన పత్రాలను అవసరాన్ని బట్టి సమర్పించవచ్చని వివరించారు. సమర్పించే ప్రతి పత్రం స్పష్టంగా ఉండటంతో పాటు సంబంధిత వ్యక్తికి చెందినదై ఉండాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా ఏదైనా పత్రాన్ని అప్‌లోడ్ చేయకుండా, నిబంధనలకు అనుగుణమైన సరైన ధ్రువపత్రాలను మాత్రమే సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే వివరాలు సాఫ్ట్‌వేర్ ఆధారంగా పరిశీలించబడుతున్నందున పత్రాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం ఎలాంటి కారణం లేకుండా అర్హఫారం-6, ఫారం-7, ఫారం-8 వినియో



ప్రస్తుతం అందుబాటులో ఉన్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రతి ఓటరు తప్పని సరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న ఓటర్ల జాబితాలోని వివరాలను ప్రస్తుత డ్రాఫ్ట్ జాబితాతో సరిపోల్చుకుని పేరు, వయస్సు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాల్లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారం ద్వారా సవరణకు దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా లభించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అభ్యర్థనను అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం, అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం తొలగించడం, ఓటర్ల జాబితాను ఖచ్చితమైనదిగా, పారదర్శకంగా రూపొందించడం లక్ష్యంగా అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.• రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు వార్డు సభ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, నో మ్యాపింగ్, ASD కేటగిరీలకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి
- మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు.

**చేవెళ్ల ఆగస్టు 27 (వుదయం)** చేవెళ్ల మున్సిపాలిటీలోని అంబేద్కర్ భవన్ కాంప్లెక్స్‌లో సున్నపు హారిక నూతనంగా ఏర్పాటు చేసిన సౌభాగ్య కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్ షాప్‌ను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె షాప్‌లో ఏర్పాటు చేసిన కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్‌ను పరిశీలించి, వివిధ రకాల డిజైన్లు, పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. మహిళలు కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని అన్నారు.నేటి కాలంలో ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్‌కు మంచి డిమాండ్ ఉందని, ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని నాణ్యమైన పనులు అందిస్తే మంచి ఆదాయం పొందే





అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.మహిళలు తమకు ఉన్న నైపుణ్యాలను ఉపాధిగా మలుచుకుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు.కొత్తగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న మహిళలకు కుటుంబ సభ్యులు, సమాజం ప్రోత్సాహం అందించాలన్నారు.సౌభాగ్య కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని షాప్ నిర్వాహకురాలు సున్నపు హారికను అభినందించారు

.నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ అభివృద్ధి చెందుతూ మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, బక్కరెడ్డి మాధవియాదిరెడ్డి, ఫైండ్ల మధుసూదన్ గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ మద్దెల శివనీలచింటూ, నాయకులు శివకుమార్, గజ్జెల యాదయ్య తదితరులు ఉన్నారు.



## సర్ ఓటర్ జాబితాపై అధికారుల గ్రామ సభ

**జిన్నారం ఆగష్టు 27 (వుదయం ప్రతినిధి)** జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని వార్డు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ ముసాయిదా ఓటర్ జాబితాపై అధికారులు ప్రజలకు వివరాలు వెల్లడించారు. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన వారు తమ వివరాల్లో మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారులకు బి ఎల్ వో లకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయోధ్యలో తెలుగు సంప్రదాయంలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం





**హైదరాబాద్,ఆగస్టు 27 (వుదయం)** అయోధ్య రామ జన్మ భూమిలో తొలిసారి నిర్వహణ ఛత్రపతి శివాజీ పిఠం అధ్యక్షులు శ్రీ బైలూర్ యోగీష్ ప్రభు ఆధ్వర్యంలో ఇండియన్ వేదిక్ సైంటిస్ట్ గా గుర్తింపు పొందిన బ్రహ్మశ్రీ ఈశ్వర,సుఖేష్ శర్మ,చేతుల మీదుగా ఆగమ శాస్త్ర ప్రకారంగా తెలుగు ఇంటి పద్ధతిలో అయోధ్య రామ మందిరంలో తొలిసారి శ్రీ సీతా రామ కళ్యాణం అంగరంగ వైభవోపేతంగా జరిగింది .ఈ కార్యక్రమంలో అయోధ్య మేయర్, గిరీష్‌పతి త్రిపాఠి, శంకర్ స్వామి జీ,శ్రీ మణిదీప్ ,శ్రీ కలిదిండి విశ్వనాథ్ రాజు తదితర ముఖ్య ప్రముఖులతో పాటు 200 మందికి పైగా భక్తులు పాల్గొనటం జరిగింది.

ఈ విశయమై శ్రీ ఛత్రపతి శివాజీ పిఠం అధ్యక్షులు బైలూర్ యోగీష్ ప్రభు గారు మాట్లాడుతూ తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వం రావాలి.ఉత్తర ప్రదేశ్ లో యోగి ఆదిత్య నాథ్ మళ్ళి సీఎం కావాలి.భారత దేశంలో రామ రాజ్య స్థాపన జరిగి ధర్మ స్థాపన మళ్ళీ జరగాలి అని లోక కల్యాణార్థం సత్య సంకల్పం చేయడం జరిగింది అని వారి ఆనందాన్ని వ్యక్త వ్యక్తపరచడం జరిగింది...

## ఓటరు జాబితా సవరణలపై గ్రామసభలలో నివృత్తి: కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 27 (వుదయం)** ఓటర్లు తమ ఓటరు వివరాలను పరిశీలించి ఏవైన తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం శామీర్ పేట్ మండలంలో శామీర్ పేట్ గ్రామంలో సర్ పై నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరై, మట్లాడతూ గ్రామసభను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు సవరణ పై ఏలాంటి సందేహాలు ఉన్న ప్రతి పోలింగ్ స్టేషన్స్ BLO లు వచ్చి నోటీస్ ఇస్తారు, ఓటరుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వగలిగితే మీ పేరు ఫైనల్ జాబితాలో ఉంటుందని, ప్రతి ఒక ఓటరు బిఎల్ ఓలతో సహాకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు సవరణ జాబితాకు సంబంధించి 11 డాక్యుమెంట్స్ ఏవైతే ఉన్నాయో, మీ దగ్గర ఏది అందుబాటులో ఉందని చూసుకొని ఆ డాక్యుమెంట్స్ బిఎల్ఓకు ఇస్తే తప్పకుండా ఫైనల్ పబ్లికేషన్ చేసేటప్పుడు మీ పేరు, మీ కుటుంబ సభ్యులు వారందరి పేర్లు కూడా వస్తాయన్నారు. ఓటరు సవరణ పై ఏవైనా సందేహాలు ఉంటే అడగమని కలెక్టర్ కోరగా, కొంతమంది ఓటరు జాబితాలో ప్రస్తుత ఫోటో ఆప్ డేట్



కావడం లేదని తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ఫైనల్ లిస్టులో ఫోటో సవరింపులు జరుగుతాయని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఫార్మ్ 6, చనిపోయిన వాళ్లకు సంబంధించినది ఫార్మ్ 7, మీకు ఎటువంటి సవరణలు చేయాలన్నా అంటే పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ వంటి ఎలాంటి సవరణలు ఉన్న ఫార్మ్ 8 లో చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కేంద్రంలో ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారికి సరైన పౌష్టికాహారం అందుతుందా అని కలెక్టర్ అంగన్ వాడీ టీచరును అడిగి తెలుసుకున్నారు. పిల్లలు హైట్ కు తగిన వెయిట్ ఉండేలా వారికి ఆహారం అందించాలని సూచించారు. బరువు తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించి ఆనందించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహాసీల్దారు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

## జిన్నారం మండల ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



**జిన్నారం ఆగష్టు 27 (వుదయం ప్రతినిధి)** జిన్నారం మండలానికి చెందిన ముగ్గురు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. బొల్లారం డివిజన్లోని ఎంపీపీఎస్ బీసీ కాలనీ 1కు చెందిన నాగమణి, వావిలాల ఎంపీపీఎస్ రుక్మిణి, సోలక్పల్లి ఎంపీపీఎస్ కుసుమ అవార్డులు స్వీకరించారు. కార్యక్రమంలో పి పి యు ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సామాజిక సమరత కార్యదర్శి అప్పల ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, కార్యదర్శి సుధాకర్ హెచ్ఎం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఓటరే సర్వాధికారి

"ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరే సర్వాధికారి. కానీ ఎస్ఐఆర్‌తో కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఆ అధికారాన్ని దాఖలు పరిచారు. కర్ణాటకలో 1.07 కోట్ల మంది పేర్లు ఈ జాబితా నుంచి తొలగించారు. కేవలం నెల వ్యవధిలోనే ఈ ప్రక్రియను ఎలా పూర్తి చేశారు? మృతులు, ఇతర కేటగిరీల ద్వారా తొలగించిన ఓటర్లకు గణన పత్రాలు కూడా పంపిణీ చేయలేదు. నేను బీఎల్ఓ ముందు నిలబడినా పత్రాలు ఇవ్వలేదు. ఏమాత్రం శిక్షణ, అవగాహన లేని వారితో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ప్రజా సంఘాల నేతృత్వంలో సెప్టెంబరు 1న 'చలో ఎలక్షన్ కమిషన్... అనే పేరిట ఆందోళన చేపడుతున్నా."

**-ప్రకాశ్ రాజ్, ప్రముఖ సినీ నటుడు**

## వే'మన' పద్యం

**అల్పుడెపుడు పల్కు నాడంబరము గాను**
**సజ్జనుండు బల్కు చల్లగాను**
**కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**



# సంపాదకీయం

## వందేమాతరం కోసం ప్రతిఘటన

స్వాతంత్ర్యోద్యమ రణనినాదమైన వందేమాతర గేయాన్ని విభజన రాజకీయాల కోసం బిజెపి, హిందుత్వ మతోన్మాద శక్తులు దుర్వినియోగం చేస్తుండటం గర్హనీయం. ఢిల్లీ సహా దేశ నలుమూలలా జెన్ జీ ఉద్యమం బలపడుతుండటం, విద్య, ఉపాధి, ఉద్యోగం తదితర అంశాలు ముందుకొస్తుండటంతో ప్రజల దృష్టిని దారిమళ్లించే ప్రయత్నాలను మోడీ సర్కారు ముమ్మరం చేసింది. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి, వాజ్‌పేయి, మోడీ ఏలుబడిలో సైతం ఇటీవలి వరకూ రెండు చరణాల వందేమాతర గేయాన్నే ఆలపిస్తున్నారు. మత విభజనకు, దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు కారణమవుతుందన్న ఉద్దేశంతో నాటి స్వాతంత్ర్యోద్యమకారులు కాదన్న మరో ఆరు చరణాలను కలిపి వందేమాతర గేయాన్ని పాడాల్సిందేనని పార్లమెంట్‌లో చట్టం చేయించి, ఇప్పుడు అమలుకు ఉపక్రమించడం ప్రమాదకర పరిణామం.

ప్రకృతిని, భారతదేశ మాతృభూమిని పొగుడుతూ, దేశభక్తియుతమైన భావోద్వేగాన్ని రగిల్చేలా ఉన్న తొలి రెండు చరణాల వందేమాతర గేయం స్వాతంత్ర్యోద్యమ పోరాట యోధుల నినాదమైంది. బంకించంద్ర చటోపాధ్యాయ రచించిన ఆనంద్‌మఠ్ నవలకు అనుగుణంగా వుండేలా దశాబ్దాలు గడిచిపోయిన తర్వాత ఆరు చరణాలను అదనంగా కలిపారు. 1937లో కలకత్తాలో జరిగిన ఆనాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఈ అంశంపై కూలంకషంగా చర్చించింది. ఆరు చరణాలు పాడటం వల్ల దేశం మతపరమైన భావోద్వేగాల మధ్య విడిపోవడం మినహా ఎటువంటి ప్రయోజనం ఉండదన్న ముందుచూపు నాటి దేశభక్తులది. మతాలకతీతంగా పోరాడుతున్న భారతీయుల ఐక్యతను దెబ్బతీసేందుకు కమ్యూనల్ అవార్డు, విభజించు.. పాలించు... తదితర పద్ధతులు అనుసరిస్తున్న బ్రిటీష్ వలస పాలకుల కుట్రలు తిప్పికొట్టేందుకు మొదటి రెండు చరణాలు పాడాలనే నిర్ణయం అందులో భాగమే. మొత్తంగా పాడాలన్న హిందుత్వ సంఘాలు, మొత్తంగా తొలగించాలన్న ముస్లిం సంఘాల డిమాండ్ల తిరస్కరణ అందుకే. నాటి స్వాతంత్ర్యోద్యమ నేతలు గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, వల్లబాయ్ పటేల్, విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ తదితరులంతా ఈ కీలక నిర్ణయంలో భాగస్వాములే. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీలోనూ ఇదే తీర్మానం చేశారు. నాటి నుంచి ఆలపిస్తున్నట్టుగా వందేమాతరం మొదటి రెండు చరణాలు ఆలపించేందుకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. అదనంగా ఆరు చరణాలను కలిపిన మోడీ సర్కారు ఆ గేయాన్ని ఆలపించడమే దేశభక్తికి కొలమానంగా చూపే ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళనకరం. ఇది హిందుత్వ శక్తుల మతోన్మాద, విచ్ఛిన్నకర లక్ష్యాలను స్పష్టంగా వెల్లడిస్తోంది. అందుకే సిపిఎం, కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్ష పార్టీలు తాజా ఎత్తుగడలను వ్యతిరేకించాయి. నిజానికి వందేమాతరంపై బిజెపి, హిందుత్వ శక్తులకు ప్రత్యేకమైన అభిమానమేమీ లేదు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో వందేమాతరం ఊసేలేదు. ఇటీవల జాతీయ గీతాన్ని ఆలపిస్తుండగా మధ్యలోనే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ బయటకు వెళ్లిపోవడం లాంటి ఉదంతాలెన్నో.

జాతీయ వాదం పేరుతో మోడీ ప్రభుత్వం పెంచిన భ్రమలన్నీ ఆపరేషన్ సిందూర్‌లో అర్ధాంతరంగా విరమించడంతో పటాపంచలయ్యాయి. తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం, ఎటువంటి నిర్దిష్ట ప్రయోజనాలు సాధించకుండానే విరమించడం అప్రతిష్టను తెచ్చిపెట్టింది. రష్యా సహా అనేక దేశాలతో వాణిజ్యంలో అమెరికా ఒత్తిడికి లొంగిపోవడం చర్చనీయాంశమైంది. ఏకరూప పౌరస్మృతి తరహా నినాదాలు పనిచేయడం లేదు. జెన్ జీ ఉద్యమంతో విద్య, ఉద్యోగాలు, పరీక్షలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. కులమతాలకతీతంగా విద్యార్థులు, యువత ఐక్యమయ్యారు. వారిపై పాశవిక పోలీసు దాడి దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకతను తీసుకొచ్చింది. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నోరు మెదపకపోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అయోధ్య రామమందిరానికి వచ్చిన చందాలు, హుండీలో నగదు చోరీ చేయడం ఇన్నాళ్లూ వారికి అండగా నిలిచిన ఓటర్లలోనూ వ్యతిరేకతను తీసుకొచ్చింది. ఈ తరుణంలో ప్రజల దృష్టిని మళ్లించే మోడీ సర్కార్ ఎత్తుగడే వందేమాతరాన్ని మరోసారి ముందుకు తీసుకురావడం. సాతంత్ర్యోద్యమంలో పాల్గొనవద్దని పిలుపునిచ్చిన చరిత్ర నాటి సంఘ్ పరివార్‌ది. నాటి ఉద్యమ సమయంలో ఆ గేయాన్ని పాడేందుకు, వందేమాతరం నినాదం ఇవ్వడానికి కూడా నోరు పెగలని, ధైర్యం చాలని వారే తాజాగా వివాదాన్ని రగల్చడం విచారకరం. ఇది దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీసే చర్య. రాజ్యాంగబద్ధంగా ఆమోదించిన భావనలన్నింటినీ గౌరవించాలి. అవి, బహుళత్వాన్ని, సమ్మిళిత తత్వాన్ని గుర్తించే భారతదేశ భావనకు ప్రతీకలు. మోడీ సర్కారు అనుసరిస్తున్న వందేమాతర గేయం అదనపు చరణాలు వంటి ఎత్తుగడలను ప్రజలంతా ఐక్యంగా ప్రతిఘటించాలి.



### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# బాంధవ్యానికి ప్రతిరూపం రక్షా బంధనం

యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః తేనత్వా మభిబధ్నామి రక్షే మాచల మాచల"...ఓ రక్షా బంధమా! మహా బలవంతుడూ, రాక్షసరాజు అయిన బలి చక్రవర్తిని బంధించావు.. కాబట్టి నేను నిన్ను ధరిస్తున్నాను. సోదరి ప్రేమకు ప్రతిరూపంగా రక్షాబంధనాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం భారతావనిలో అనాదిగా ఆచరరణలో ఉన్న సత్సంప్రదాయం. మహావిష్ణువు, మహాబలి కోరిక మేరకు ఆయనతో పాతాళంలో ఉండిపోతారు. దేవతల కోరిక మేరకు మహాలక్ష్మి, పాతాళానికి వెళ్ళి, బలి రాజుకు రక్షాబంధనం గావించి, బలి ఇచ్చిన వరంతో తిరిగి వైకుంఠ నాథుని తీసుకు వెళుతుంది. ఇతిహాసాధారంగా

శిశుపాలుని సంహరించే సమయాన సుదర్శన చక్ర ప్రయోగంలో శ్రీకృష్ణుని చూపుడు వేలు రక్తసిక్తమవుతుంది. వెంటనే ద్రౌపది తన పట్టుచీర కొంగును చించి, ఆ వేలుకుకడుతుంది. దానికి కృతజ్ఞతగా గోపాలుడు, ద్రుపద రాజ తనయకు అన్ని వేళలా అండగా ఉంటానని మాట ఇచ్చి, దుశ్శాసనుడు వలువలు వొలిచే సమయాన పంచభర్తృకకు రక్షణ ఉంటారు. భవిష్యత్ పురాణాధారంగా పూర్వం దేవతలకు, దానవులకు యుద్ధం జరగగా, ఓడిపోయిన దేవేంద్రుడు నిర్వీర్యుడై, పరివార సహితంగా అమరావతిలో తల దాచుకుంటాడు. చింతాక్రాంతుడైన



స్వర్గాధిపతి దీన స్థితిని గాంచి, ఇంద్రాణి తరుణోపాయం యోచించి, రాక్షస రాజు అమరావతిని ఆక్రమించకుండా, దేవేంద్రునికి పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి, రక్షను కట్టి దేవేంద్రుని సమరోత్సాహ భరితుని గావిస్తుంది. దీనితో ఇంద్రుడు యుద్ధంలో గెలుపొంది, త్రైలోక్య ఆధిపత్యం పొందుతాడు. జగజేతగా నిలవాలనే పట్టుదలతో దేశాలను జయిస్తూ, చరిత్రలో క్రీ.పూ .326లో అలెగ్జాండర్ భారత దేశ దండయాత్ర గావిస్తాడు. ఈ క్రమంలో అలెగ్జాండర్ బాక్ట్రియా (నేటి అఫ్ఘనిస్థాన్)కు చెందిన యువరాణి రోక్సానాను వివాహమాడతాడు. ఈ వివాహ బంధాన్ని వినియోగించుకుని, ఆయన మధ్య ఆసియా దేశాలు... ప్రధానంగా జీలం, చీనాబ్ మధ్య రాజ్యాలను జయించ ముందుకు సాగుతాడు. తక్షశిల రాజు పురుశోత్తముని శత్రువు అంబి, అలెగ్జాండర్ ను భారత దేశం లోకి ఆహ్వానిస్తాడు. పురుశోత్తముడు యుద్ధానికి సర్వసన్నద్ధమవుతాడు. అలెగ్జాండర్ భార్య రోక్సానా, తక్షశిల రాజు పురుశోత్తముని సోదరునిగా భావించి, రాఖీ కడుతుంది. తన సోదరుని చంపొద్దని భర్తను కోరుతుంది. ఫలితంగా అలెగ్జాండర్ యుద్ధ విరమణ గావిస్తాడు. మొఘల్ చక్రవర్తి హుమాయూన్, చిత్తోరు ఘడ్ ను ఆక్రమణ చేసిన సమయంలో రాణా సతీమణి విధవ కర్మవతి, హుమాయూన్ కు రక్షను పంపి, తన కోరికను తెలియ జేసిన క్రమంలో మొఘల్ చక్రవర్తి, మాట ఇస్తే బహదూర్ షాతో యుద్ధం చేసి, రక్షించినట్లు కథనాలు. ఇలా పూర్వ కాలం నుండి భార్య ప్రేమకు, అనురాగాలకు, రక్షణకు ప్రతీకగా రక్షాబంధనానికి ప్రత్యేకత ఉంది.

"హయగ్రీవ జయంతి'గా, 'జంధ్యాల', 'రాఖీ', 'నారీ పూర్ణిమగా పేరెన్నిక గన్న శ్రావణ పౌర్ణమి సర్వజనులకు పర్వ దినం. ఉపవాసాలకు ఉద్దిష్టమైన పండుగ కాక, హిందువులలో అన్ని తరగతుల వారూ వర్షాకాలపు రాకకు సంతసిస్తూ, మధుర పదార్థాలు భుజించడం అనుసరణీయమైన ఆహారం. పూర్వకాలంలో శ్రావణ పూర్ణిమ నాడు ఉపాక ర్మానంతరం వేదవిద్య ప్రారంభించడం జరిగేది. ఉపాకర్మ పండుగకాక అధ్యయయానికి సంబంధించిన కర్మ. ఉప నయనము అనగా అదనపు కన్ను. గురువు తన ప్రజ్ఞా ప్రాభవముల చేత వటువునకు జ్ఞాన నేత్రమును తెరిపించడమన్నది పరమార్థం.

> సర్వజనులకు పర్వ దినం. ఉపవాసాలకు ఉద్దిష్టమైన పండుగ కాక, హిందువులలో అన్ని తరగతుల వారూ వర్షాకాలపు రాకకు సంతసిస్తూ, మధుర పదార్థాలు భుజించడం

యజ్ఞం, ఉపవీతంతో కలిస్తే యజ్ఞోపవీతం. ఉప వీతమంటే దారము. యాగకర్మ చేత పునీతమైన మూడు పోచల దారం. సృష్టి స్థితి, లయకారులైన త్రిమూర్తులను సూచించేవి ఒక్కో ముడిలోని మూడు తాళ్ళు.

ప్రాశస్త్యం

సర్వరోగ ఉపశమనం, సర్వాశుభ వినాశనం కోసం ధర్మజుడు శ్రీకృష్ణుడిని ఉపాయం అడుగగా, రక్షాబంధన విధి ఉపదేశించినట్లు, దేవాసుర యుద్ధంలో ఇంద్రుని ఇంద్రాణి రక్షా బంధంనం చేసి, విజయం సాధింప చేసినట్లు శ్రీకృష్ణుడు వివరించిన సందర్భం పురాణ కథనం. రక్షాబంధనం భార్య, భర్తకు కట్టాలని ఉన్నా ఆచరణలో సోదరియో, కూతురో కట్టే ఆచారాన్ని ప్రతోత్సవ చంద్రిక వివరిస్తుంది. శ్రావణ పూర్ణిమ రాఖీ పూర్ణిమ. రాఖీ అంటే తోరము. తోరం పట్టుదారముతో లేదా నూలుదారంతో చేయబడుతుంది. రాఖీ అనేది ఒక ఆభరణం లాంటిది. రంగుదారంతో లేదా కాగితంతో చేసి, దానికి తోరం జోడించి, దానిని సోదరి సోదరుని ముంజేతికి కట్టడం సాంప్రదాయం. బొట్టుపెట్టి హారతి నివ్వడం, సోదరుడు, సోదరికి కట్న కానుకలు సమర్పించడం ఆహారం. రాఖీ ప్రాధన్యతను బట్టే ఒక స్త్రీ పురుషులు రాఖీ పంపి లేదా కట్టి ఆతనిరక్ష కోరే ఆచారం ఏర్పడింది. దానిని అందుకోవడం తోనేఅతడు ఆమెకు సోదరుడై రక్షకుడవుతాడని భావన.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

# ఆర్టీసీలో సమ్మె సైరన్

సమ్మెతో ప్రభుత్వం మెడలు వంచి హామీలు సాధించుకున్న ఆర్టీసీ కార్మికులు..

ఇప్పుడు వాటి అమలు కోసం మరోసారి పోరుబాట పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. విలీనం, కార్మిక హక్కులు, పే స్కేల్ అరియర్స్, ఉద్యోగ భద్రత, పని భారాల తగ్గింపు తదితర అంశాలపై ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం కాలయాపన చేస్తున్నాయి. ఎన్ని సార్లు వినతులిచ్చినా, చర్చలు నిర్వహించినా, ధర్నాలు చేసినా స్పందన అంతంతమాత్రంగానే ఉంది. దీంతో ఇచ్చిన మాటను నిలబెట్టుకో వాలని, అంగీకరించిన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆగస్టు 25న డిపోలు, రీజియన్లలో నిరాహార దీక్షలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కార్మికులు మరో పోరాటానికి సిద్ధమయ్యారు.

గత ఐదు నెలలుగా ఆర్టీసీలో అనేక పరిణా మాలు జరిగాయి. ఆరు సంఘాల జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చింది. మొదటగా ఆ సమ్మెకు ఎస్‌డబ్ల్యూ ఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించడమేకాక, ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఏప్రిల్ 17, 18, 19 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, రీజియన్లలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించింది. ఇతర కార్మిక, ప్రజా సంఘాలు, పార్టీల మద్దతును కూడగట్టేందుకు కృషి చేసింది. ఏప్రిల్ 20న డిమాండ్స్ డే పాటించింది. దీంతో ఆర్టీసీలోని ఇతర సంఘాలన్నీ సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. పాక్షిక ఐక్యతతో ప్రారంభమైన సమ్మె ఏర్పాట్లు సంపూర్ణ ఐక్యతతో జరిగే సమ్మెగా మారాయి. ఫలితంగా కార్మికుల్లో సమ్మె చేయాలన్న ధృడ సంకల్పం, నమ్మకం పెరిగింది.

సరిగ్గా ఈ ఐక్యతే ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించింది. 2019 డిసెంబర్ 1 నుంచి 2025 మే, 2026లో సమ్మెకు పిలుపునిచ్చినా ప్రభుత్వాలు, ఆర్టీసీ యాజమాన్యం ఎలాంటి చర్చలు చేపట్టలేదు. ఎస్‌డబ్ల్యూఎఫ్ చొరవతో సమ్మె సంపూర్ణ ఐక్యతతో జరుగుతున్నదని స్పష్టమైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నివారణకు చర్యలు ప్రారంభించింది. టీఆర్ అండ్ బీ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ నాయకత్వంలో నలుగురు అధికారులతో కమిటీని నియమించి ఏప్రిల్ 21న అన్ని కార్మిక సంఘాలతో చర్చలు చేసింది. అంగీకారం కుదరకపోవడంతో ఏప్రిల్ 22 మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు కార్మిక సంఘాలు




ప్రకటించాయి. భిన్నాభిప్రాయాలున్నప్పటికీ సమ్మెను వంద శాతం విజయవంతం చేసేందుకు అన్ని సంఘాలు కృషి చేశాయి.

ఏప్రిల్ 22న ముగ్గురు కార్మికులు ఆత్మహత్యా ప్రయత్నం చేయగా, నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మరణించారు. దీంతో ఏప్రిల్ 23న జరిగిన క్యాబినెట్ సమావేశం ఆయనకు సంతాపం ప్రకటించి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వం లో ఐదుగురు మంత్రులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. ఏప్రిల్ 24న అధికారుల కమిటీ, మంత్రి వర్గ ఉపసంఘం కార్మిక సంఘాల నాయకత్వంతో చర్చలు జరిపాయి. సుదీర్ఘ చర్చల అనంతరం అంగీకారం కుదిరి 25వ తేదీ ఉదయం 2.30 గంటలకు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఇది సంపూర్ణ ఐక్యతతో జరిగిన సమ్మె సాధించిన విజయమిది.

# శాశ్వత భారతీయతకు శబ్దరూపం – సంస్కృతం

సంస్కృతం... శబ్ద సౌందర్యానికి శిఖర రూపం, జ్ఞానానికి మూల స్తంభం, భారతీయతకు జీవన రేఖ. వేదాల ప్రథమ స్పందనలతో ప్రారంభమై, యుగయుగాలుగా ఆధ్యాత్మికత, విజ్ఞానశాస్త్రం, సాహిత్యం, నాట్యం, సంగీతం, తత్వ విచారణ వంటి అన్ని విభాగాలలోనూ వెలుగులు నింపిన భాష. ఇది ఒక మృదుమధురమైన భాష మాత్రమే కాదు – భారతీయ మనోభావాలకు రూపం ఇచ్చిన ఆధ్యాత్మిక ప్రతిధ్వని. అలాంటి సంస్కృత భాషకు అంకితంగా ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకునే ప్రపంచ సంస్కృత దినోత్సవం, భాషకే గాక భారతీయతకు అంకురార్పణ వంటిది.

ఈ దినోత్సవాన్ని శ్రావణ పూర్ణిమ నాడు జరుపుకోవడం అనేది యాదృచ్ఛికం కాదు. ఉపాకర్మ అనే వేద సాంప్రదాయ



పునరుద్ధరణ, ఋషి తర్పణం వంటి కార్యాలతో ఈ రోజుకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యత అనంతం. శ్రావణ మాసం భారత కాలచక్రంలో శుభానుకూలమైనది. ఈ రోజునే వేద విద్యారంభ దినంగా, సంస్కృతాధ్యయనానికి ప్రారంభముగా పరిగణిస్తారు. ఇది మన సంస్కృతి యొక్క ఆంతర్యాన్ని, భాషాపరంగా భక్తి, విజ్ఞానం, సంస్కారం బలపడే శుభసంధిగా నిలుస్తుంది.

సంస్కృతం... గాంభీర్యాన్ని, శుద్ధతను, విన్యాస సౌందర్యాన్ని మేళవించుకున్న భాష. దీనిలోని ప్రతి అక్షరం ధ్వనియోగం పరంగా శక్తిసంపన్నమైనదిగా భావించ బడుతుంది. పాణినీ రచించిన వ్యాకరణం, పద నిర్మాణ రీతులు, సమాస వ్యవస్థలు, ధాతుల అన్వయ ప్రయోగాలు – ఇవన్నీ భాషా నిర్మాణంలోనూ, భావ ప్రకటనలోనూ అమోఘంగా పనిచేస్తాయి. 'ఒక పదానికి పదహారు ప్రయోగాలు', 'ఒక శ్లోకానికి నాలుగు అర్థాలు', 'ఒక పదబంధానికి శబ్ద-సంగీత సామరస్యాన్ని' కలిపే సామర్థ్యం – ఇవి సంస్కృత భాషకు మాత్రమే ప్రత్యేకతలు.

భారతీయ విజ్ఞాన సంపద మొత్తం సంస్కృత భాషలోనే వికసించింది. వేదాల నుండి ఉపనిషత్తుల దాకా, అష్టాదశ పురాణాల నుండి ఇతిహాసాల దాకా, భారతీయ వైద్యశాస్త్రం (ఆయుర్వేదం), గణితం (ఆర్యభటీయం), ఖగోళం (సూర్యసిద్ధాంతం), నాట్య శాస్త్రం (నాట్యశాస్త్రం), వాస్తుశాస్త్రం, ధర్మశాస్త్రాలు – అన్నీ సంస్కృత భాషలోనే అభివృద్ధి చెందాయి. వచనాల రూపంలో కాక, మంత్ర ధ్వనులుగా ఈ విజ్ఞానం తరతరాలకు సంక్రమించింది.

కాళిదాసుడి నుండి భవభూతి, బాణ భట్టుడు, మేఘదూతం నుండి రఘువంశం వరకు – సంస్కృత సాహిత్యం భావాల పరిపక్వతకు, పదాల పరిమళానికి, శబ్దాల గంభీరతకు ఉదాహరణగా నిలుస్తుంది. శృంగార రసమో, వీర రసమో, విరహ తాపమో – ప్రతీ భావాన్ని సంస్కృతం అద్భుతంగా మలచ గలదు. ఈ భాషలో నాటక రచనల వైభవం, శిల్ప కళలపై శాస్త్రీయ రచనలు, సంగీత సూత్రాలు – అన్నీ భవిష్యత్ ప్రపంచానికి భారత జ్ఞాన సమృద్ధిని గుర్తించించే మార్గదర్శకాలు.అందరూ ఊహించినట్లు ఇది కేవలం ఒక "మృత భాష" కాదు. అమృత భాష, అమర భాష. ప్రస్తుత శతాబ్దంలో కంప్యూటర్ టెక్నాలజీ, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యానలిటికల్ లాజిక్ వంటి రంగాల్లో సంస్కృతం అత్యంత ఖచ్చితమైన భాషగా గుర్తించబడింది. NASA వాడే Natural Language Processing algorithm లో సంస్కృతం ప్రయోగానికి అనుకూలమైన భాషగా గుర్తింపు పొందినది. సంస్కృతంలోని వ్యాకరణ పద్ధతులు కంప్యూటర్ లాంగ్వేజ్ డిజైన్‌లోను, డేటా స్ట్రక్చర్స్ రూపకల్పనలోను ప్రేరణగా మారాయి.

ఇలాంటి భాషను మనం ఆచరణలోకి తేవాలి. ఇంట్లో పూజా పాఠాలలోనూ, పాఠశాలలో ఆచరణాత్మకంగా పాఠ్యంగా, కళాశాలల్లో పరిశోధనల స్థాయిలో, సాహిత్య సభల్లో ఉద్ఘాటన స్థాయిలో – అన్ని రంగాలలో సంస్కృత భాషను చైతన్యవంతంగా మార్చాలి. ఇది భవిష్యపు తరం సంస్కారం కోసం మనం చేసే సేవగా మారాలి.వేద ధ్వని నుండి మానవతా ధర్మం దాకా, భౌతిక శాస్త్రం నుండి తత్త్వశాస్త్రం దాకా, సంస్కృతం శాశ్వత జ్ఞానానికే ప్రతీక. ఇది గర్వించదగ్గ వారసత్వం. ఈ భాషను కేవలం గత జ్ఞాపకంగా కాక, భవిష్యత్తు సాధనగా చూడాల్సిన అవసరం ఉంది. ఈ దినోత్సవం, మనం సంస్కృతాన్ని మళ్లీ మన సంస్కృతిలోనికి చేర్చుకోవాలని, నిత్య జీవన భాగంగా మార్చుకోవాలని సంకల్పించే సందర్భంగా మారాలి.

# అన్నదాతను ఆదుకునేది ఎవరు?

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు.. పెట్టుబడులు మాత్రం యేటేటా పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు పంటలను దెబ్బతీస్తుంటే, ప్రభుత్వ విధానాలు రైతు సమస్యలను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. రుణాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లు, రైతు బీమా, రైతు భరోసా.. ఇలా ప్రతి దశలోనూ రైతుకు ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు రైతు ఆత్మహత్యలు కొనసాగుతున్నా పాలకుల హామీలు ఆచరణకు నోచుకోవడం లేదు. యాప్‌ల పేరుతో కొత్త నిబంధనలు, సాయం విషయంలో జాప్యం, పెరుగుతున్న ఆర్థిక భారం వెరసి అన్నదాతను అప్పుల ఊబి లోకి నెడుతున్నాయి. జనగామ జిల్లాకు చెందిన నల్లబెల్లేయేండ్ల యువకుడు మహమ్మద్ యాకూబ్ పాషా మూడు ఎకరాల్లో వరి, పత్తి సాగు చేసేవాడు. రెండు బోర్లలో నీళ్లు పడకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోవడంతో చేసిన అప్పులు భారమై ఆత్మహత్య చేసుకున్నాడు. మోతే అశోక్ అనే రైతు కూడా ఐదెకరాల సొంత భూమితోపాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. రూ.3 లక్షల పంట రుణం, మరో రూ.6 లక్షల ప్రయివేటు అప్పులు బతుకును భారంగా మార్చడంతో ఆగస్టు 6న బలవ న్మరణానికి పాల్పడ్డాడు. పాలకుల మద్దతు లేక, ప్రకృతి సహకరించక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

వ్యవసాయంలో కార్పొరేట్ల పాత్ర పెరగడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, ప్రకృతి వైపరీత్యాలు రైతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పంట నష్టపోయినా తగిన సాయం అందక రుణభారం తడిసిమోపెడవుతోంది. దేశ వ్యాప్తంగా ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటుండగా, తెలంగాణలో రోజుకు ఇద్దరు రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని గణాంకాలు చెబుతున్నాయి.యాప్‌ల పేరుతో కొత్త ఇబ్బందులుఎల్‌నినో పరిస్థితులతో రైతులు అతలాకుతలమవుతున్న సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి యాప్‌లు తీసుకువస్తూ రైతులను మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ (ఎఫ్‌డబ్ల్యూఎఫ్) యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలని సూచిస్తోంది. ఆగస్టు 6 నుంచి రాష్ట్రంలోని 10 జిల్లాల్లో దీన్ని అమలు చేస్తోంది. ఆధార్, పట్టాదారు పాస్‌బుక్‌కు లింక్ అయిన ఫోన్ నంబర్ ఉంటేనే యాప్ పనిచేస్తుంది. బుకింగ్ సమయంలో నెట్‌వర్క్ లేకపోతే ఇబ్బందులు తప్పవు. బుక్ చేసిన మూడు రోజుల్లోనే ఎరువులు తీసుకోవాలి. ప్రధాన ఎరువులతో పాటు అమోనియా, గుళికలు, ఆర్గానిక్ తెలుస్తోంది. ఇది అమలైతే తెలంగాణ, కేరళ వంటి రాష్ట్రాలు రైతులకు అందిస్తున్న అదనపు సాయం నిలిచిపోయే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను విమర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా అవే విధానాలను మరో రూపంలో బీమాను తీసుకొస్తామని ప్రభుత్వం చెబుతున్నా, ప్రారంభ తేదీపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. జూన్ 15 వరకు కొత్త పట్టాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం నమోదు చేసుకున్నా ఇప్పటివరకు సాయం అందలేదని ఆరోపణలు

ఎరువు లను లింక్ చేసి రైతులపై అదనపు భారం మోపుతున్నారని దుకాణ దారులు చెబుతు న్నారు.

గతంలో తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి అమ్మకాల్లో నూ రైతులు ఇబ్బందు లు



ఎదుర్కొన్నారు. యాప్‌లో అమ్ము కోలేని రైతులు ప్రయి వేటు వ్యాపారులకు పత్తిని తక్కువ ధరకు విక్రయించి నష్టపోయారు. ఎకరానికి ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనకూడదనే నిబంధన కూడా ఉండేది. పట్టాలు పెండింగ్‌లో ఉండి సాగు చేస్తున్న భూముల కు ఎరువులు, పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా ఆఫ్‌లైన్ బుకింగ్ సౌకర్యం కల్పించాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర విధానాలతో మరింత భారంగతేడాది సుంకం లేని పత్తిని దిగుమతి చేసుకున్న కేంద్ర ప్రభుత్వం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల నేపథ్యం లో ఈ ఏడాది ఏ పంటలను దిగుమతి చేసుకుంటుందోనని రైతాంగం ఆందోళన చెందుతోంది. వరి, గోధుమలకు రాష్ట్రాలు అందిస్తున్న బోనస్‌లను నిలిపివేయాలని కేంద్రం సూచించినట్లు రైతులపై అమలు చేస్తోంది. యూరియా యాప్‌తో తెలంగాణ దేశానికే ఆదర్శమని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్నారు. ధరణిలో లోపాలున్నాయని భూభారతి తీసుకొచ్చిన ప్రభుత్వం, పది లక్షలకు పైగా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తామని చెబుతోంది.

అయితే పెండింగ్ భూములకు యాప్ ద్వారా ఎరువులు ఎలా అందిస్తారన్నది స్పష్టం చేయడం లేదు. రైతు భరోసా ఏది?మార్క్‌ఫెడ్ ద్వారా గతంలో అమల్లో ఉన్న ఫ్రైట్ ఆన్ లారీ (ఎఫ్ఓఎల్) విధానాన్ని జూలై 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో ప్రతి బస్తాపై రూ.50 నుంచి రూ.100 వరకు రవాణా చార్జీ రైతుపై పడే అవకాశం ఉంది. రైతు బీమా పథకానికి ఎల్ఐసీకి చెల్లించాల్సిన రూ.1,400 కోట్ల ప్రీమియం ఇంతవరకు చెల్లించలేదని, దీంతో ఆగస్టు 14 నుంచి రైతు బీమా నిలిచిపోయిందని రైతులు చెబుతున్నారు. 42.16 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకం స్థానంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత ఉన్నాయి. ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే 2,540 కొత్త పాస్‌బుక్కులు ఉన్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులు రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు. సహకార బ్యాంకులు, సహకార సంస్థల్లో కొత్త వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా కేవలం రెన్యువల్స్ చేస్తున్నారని రైతులు అంటున్నారు. సన్నవరి రైతులకు బోనస్ విషయంలోనూ ప్రభుత్వం కొత్త నిబంధనలు విధించింది.

విత్తనాలను డీలర్ వద్ద కొనుగోలు చేశామని నమోదు చేసుకుంటేనే బోనస్ ఇస్తామని చెబుతోంది. గతంలో 11 రకాల వరికి బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఏడు రకాల సన్న వరికే పరిమితం చేసింది. రైతులే సొంతంగా విత్తనం తయారు చేసుకునే కేఎన్ఎం 77, 15, 5204 వంటి రకాల విషయంలో నమోదు ఎలా చేసుకోవాలో స్పష్టత లేక రైతులు గందరగోళానికి గురవుతున్నారు.ఆహార భద్రతే అసలైన పునాదిఇప్పటికే వ్యవసాయ వ్యయం పెరిగి, ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న రైతును ఆదుకోవాల్సిన పాలకవర్గాలు కార్పొరేట్లకు వత్తాసు పలుకుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. "ఏరు దాటే దాకా ఏటి మల్లన్న.. దాటాక బోడి మల్లన్న" అన్న చందంగా పాలకుల విధానాలు మారుతున్నాయని రైతు సంఘాలు అంటున్నాయి. ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాలు, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రభావంతో వ్యవసాయం మరింత సంక్షోభంలోకి జారుతోంది. పంటకు గిట్టుబాటు ధర, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు తగిన మద్దతు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సమగ్ర పరిహారం, సులభమైన రుణ సౌకర్యాలు, రైతులకు అనుకూలమైన మార్కెట్ విధానాలు అందించకపోతే రైతు ఆత్మహత్యల విషాదం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. దేశానికి అన్నం పెట్టే రైతు బతుకుకు భరోసా కల్పించడమే ఆహార భద్రతకు అసలైన పునాది.



# జాతీయం-అంతర్జాతీయం



## రక్షణ రంగంలో కూడా కార్పొరేట్లే

- బీడీఎల్‌కు పోటీ..రూ.వేల కోట్ల రక్షణ మార్కెట్‌పై కార్పొరేట్ కన్ను
- అస్త్ర, ప్రళయ్ తయారీలో ప్రయివేట్‌కు పెద్దపీట
- వేల కోట్ల రూపాయల మార్కెట్‌కు తలుపులు
- అస్త్ర, ప్రళయ్‌పై ఆసక్తి
- ఆత్మనిర్భర్' పేరుతో అసలు లక్ష్యం ఏమిటి?
- కేంద్రం నిర్ణయంపై అనేక ప్రశ్నలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27 (ఎ.ఎం.ఎస్):**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 'ఆత్మనిర్భర్ భారత్' అనే ప్రచార నినాదాలతో కార్పొరేట్లకు పెద్ద పీట వేస్తోంది. దేశ భద్రతకు అత్యంత కీలకమైన క్షిపణుల తయారీని కూడా ప్రయివేట్ కంపెనీలకు అప్పగించేందుకు నిర్ణయించింది. అస్త్ర, ప్రళయ్ వంటి వ్యూహాత్మక ఆయుధాల తయారీలో వేల కోట్ల రూపాయల మార్కెట్ ఇప్పుడు కార్పొరేట్ కంపెనీలకు అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన చోట వాటితోనే ప్రయివేట్ కంపెనీలను పోటీకి దింపడం గమనార్హం. అయితే దీనిని 'ఆత్మనిర్భర్' పేరుతో రక్షణ రంగ ప్రయివేటీకరణకు మరో మెట్టు అనుకోవచ్చా? ప్రజాధనంతో అభివృద్ధి చేసిన సాంకేతికత, సున్నితమైన జాతీయ భద్రతకు సంబంధించిన ఉత్పత్తుల నుంచి లాభాలు ఆర్జించేందుకు కార్పొరేట్ రంగానికి కేంద్రం తలుపులు ఎందుకు తెరుస్తోంది? అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

దేశ రక్షణ రంగంలో కీలకమైన క్షిపణుల తయారీలో కూడా ప్రయివేట్ రంగానికి ద్వారాలు తెరిచేందుకు మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణుల ఉత్పత్తిలో ప్రధానంగా ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలు (డీపీఎస్‌యూలు), ముఖ్యంగా భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) వంటివి కీలక పాత్ర పోషించేవి. ఇకపై అర్హతలు, ధ్రువపత్రాలు, నియంత్రణ అనుమతులకు లోబడి ప్రయివేట్ కంపెనీలూ ఈ ఉత్పత్తి ఒప్పందాల కోసం పోటీ పడే అవకాశం కల్పించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదంతో డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన అన్ని సంప్రదాయ క్షిపణి వ్యవస్థలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతీయ రక్షణ కంపెనీలకు బదిలీ చేసేందుకు మార్గం సుగమమైంది. దీనివల్ల దేశీయ తయారీ సామర్థ్యం పెరుగుతుందని కేంద్రం సమర్థించుకుంటోంది. దిగుమతుల పై ఆధారపడటం తగ్గుతుందని చెప్తోంది. అలాగే దేశీయ విలువ జోడింపు పెరుగుతుం దనీ, ఎంఎస్ఎంఈలు, . ఇప్పటివరకు డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన క్షిపణుల సీరియల్ ఉత్పత్తిలో బీడీఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రధాన స్థానం ఉండేది. కొత్త విధానంతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ కంపెనీలతో పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. డీఆర్‌డీఓ కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడమే కాకుండా, సంప్రదాయ క్షిపణుల రూపకల్పన, అభివృద్ధి, ఉత్పత్తిలో ప్రయివేట్ సంస్థలను భాగస్వాములుగా చేర్చే దిశగా ముందుకు వెళ్లనున్నట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

ఈ విధానంలో తొలి దశలో ఎక్కువ ప్రయివేట్ భాగస్వామ్యం లభించే అవకాశం ఉన్న వ్యవస్థల్లో అస్త్ర, ప్రళయ్ క్షిపణులు ఉన్నాయి. అస్త్ర దేశీయంగా అభివృద్ధి చేసిన బియాండ్ విజువల్ రేంజ్ గగనతల క్షిపణి. ప్రళయ్ ఖచ్చితమైన దాడుల కోసం అభివృద్ధి చేస్తున్న క్షిపణి వ్యవస్థ. బ్రహ్మోస్ క్షిపణి తయారీలో ప్రయివేట్ సంస్థలు ఇప్పటికే కొన్ని భాగాలు, లాంచర్ విడిభాగాల తయారీలో పాల్గొంటున్నాయని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పటికే ఆర్డర్‌లో ఉన్న క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయాల్సిన అవసరం ఏర్పడితే మరిన్ని ప్రయివేట్ కంపెనీలను కూడా ఈ కార్యక్రమంలోకి తీసుకురావచ్చని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం.

మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 'ఆత్మ నిర్భర్ భారత్' దిశలో మరో అడుగుగా ప్రచారం చేస్తోంది. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయ రక్షణ ఉత్పత్తిని పెంచడం, ప్రయివేట్ రంగ సామర్థ్యాన్ని వినియోగించుకోవడం అవసరమే. అయితే, అత్యంత వ్యూహాత్మకమైన క్షిపణి తయారీ వంటి రంగాల్లో ప్రభుత్వ నియంత్రణ, పారదర్శకత, జాతీయ భద్రతా ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞానం రక్షణ వంటి అంశాలపై మరింత స్పష్టత అవసరం. 'ప్రయివేటీకరణే సామర్థ్యానికి పరిష్కారం' అన్న ఒక్క వాదనతో ఈ అంశాన్ని ముగించలేమని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. "ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలకు అందిన అవకాశాలను ప్రయివేట్ కంపెనీలకు విస్తరించడం వల్ల పోటీ పెరగవచ్చు. ఉత్పత్తి వేగం పెరగవచ్చు. కానీ అదే సమయంలో ప్రభుత్వ రంగ సంస్థల సామర్థ్యాన్ని బలోపేతం చేయడమా, లేక వాటి పాత్రను క్రమంగా తగ్గించడమా అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది" అని అంటున్నారు.

మోడీ సర్కారు చెప్పే 'ఆత్మనిర్భర్ భారత్' అంటే ప్రభుత్వ ఆధ్వర్యంలోని దేశీయ సామర్థ్యాలను బలోపేతం చేయడమా? లేక ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రయివేట్ కార్పొరేట్ రంగానికి వ్యూహాత్మక రక్షణ ఉత్పత్తుల మార్కెట్‌ను విస్తరించడమా? అన్న సందేహాలు ఇప్పుడు అందరిలో కలుగుతున్నాయి. క్షిపణుల తయారీని విస్తరించడం అవసరమే అయినా.. వాటిని ఎవరు తయారు చేస్తున్నారు అన్నదానికంటే ప్రజాధనం ఎంత ఖర్చవుతోంది, కాంట్రాక్టులు ఎవరికి ఎలా ఇస్తున్నారు, ధరలు ఎలా నిర్ణయిస్తున్నారు, నాణ్యతకు ఎవరు బాధ్యత వహిస్తారు, దేశ భద్రతకు సంబంధించిన సాంకేతికతపై నియంత్రణ ఎలా ఉంటుంది అనే ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని విశ్లేషకులు చెప్తున్నారు.

మోడీ ప్రభుత్వం దీనిని 'ఆత్మనిర్భర్ రక్షణ రంగం'గా చూపిస్తూ కవర్ చేసుకుంటోంది. కానీ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ప్రయివేట్ కంపెనీల వైపు వ్యూహాత్మక ఉత్పత్తి కాంట్రాక్టుల తలుపులు తెరవడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటో స్పష్టంగా వివరించాల్సిన బాధ్యత కూడా కేంద్రంపైనే ఉందని అంటున్నారు. ఒక దేశానికి కీలకమైన, సున్నితమైన రక్షణ రంగంలో ప్రయివేట్ భాగస్వామ్యం పెరగడం అంత సురక్షితం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశ భద్రతకు సంబంధించిన క్షిపణుల విషయంలో లాభాల కంటే జాతీయ ప్రయోజనం, పారదర్శకత, జవాబుదారీతనం ముందుండాలని సూచిస్తున్నారు.

## 300 మంది భారతీయులు మిస్సింగ్

- గంటల వ్యవధిలోనే ఊళ్లకు ఊళ్లు కొట్టుకుపోయాయి
- మొత్తం 160 మంది దుర్మరణం
- వేల సంఖ్యలో ఇండ్లు ధ్వంసం
- నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖానల్ వెల్లడి

**ఖాట్మండు, ఆగస్టు 27:**



గంటల వ్యవధిలోనే ఊళ్లకు ఊళ్లు కొట్టుకుపోయినట్టు నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖానల్ తెలిపారు. ఎన్డీటీవీతో ఆయన మాట్లాడారు. గురువారం నాటి వరదల్లో 160 మంది మృతిచెందినట్లు ఆయన కన్ఫర్మ్ చేశారు. రసువా ప్రాంతంలో వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదన్నారు. వేల సంఖ్యలో కుటుంబాలు ఇండ్లు కోల్పోయాయని, వారంతా గల్లంతు అయినట్లు ఆయన చెప్పారు. జల విలయం వల్ల జరిగిన నష్టాన్ని ఇంకా అంచనా వేస్తున్నామని ఆయన తెలిపారు.

మానస సరోవరం యాత్ర కోసం వచ్చిన భారతీయ పర్యాటకులు ఎక్కువగా మృతిచెందినట్టు ఆయన చెప్పారు.

సుమారు 300 మంది భారతీయులు మిస్సింగ్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు. విదేశీ యాత్రికులతో పాటు భారతీయులు కూడా వరదలు సంభవించిన మార్గంలోనే మానస సరోవర యాత్రకు వెళ్తుంటారని, సుమారు 300 మంది మిస్సింగ్ జాబితాలో ఉన్నారని, వారిని కాంటాక్టు అయ్యేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఖానల్ తెలిపారు. విదేశీ పర్యాటకుల క్షేమం కోసం అన్ని దేశాల ఎంబసీలతో టచ్‌లో ఉన్నట్లు నేపాల్ ప్రభుత్వం చెప్పింది. నేపాల్‌లో ఇటీవల సంభవించిన అత్యంత దారుణ విపత్తు అని ఆయన పేర్కొన్నారు. భారత్ అందించిన సాయం పట్ల ఆయన థ్యాంక్స్ తెలిపారు. రెస్క్యూ, రిలీఫ్‌పైనే తాము ఫోకస్ పెట్టామన్నారు.

కాగా నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక విపత్తు కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు వందల సంఖ్యలో గల్లంతు అయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుతం నేపాల్ విపత్తు దళం సహాయక చర్యలు ముమ్మరం చేసింది. ఈక్రమంలో ఆయా ప్రాంతాల్లో వందల సంఖ్యలో మృతదేహాలు లభ్యమైయ్యాయి. తాజాగా అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అత్యధిక సంఖ్యలో మృతదేహాలు చిత్వాన్ జిల్లాలో లభ్యమయ్యాయి. అక్కడ మొత్తం 108 మృతదేహాలను వెలికితీశారు.

**జిల్లా వారీగా లభ్యమైన మృతదేహాల వివరాలు ఇలా ఉన్నాయి:**

ధాడింగ్‌లో 27, నువాకోట్‌లో 12, రసువాలో 2, గోర్ఖాలో 20, తూర్పు నవల్‌పరాసిలో 62, తనహున్‌లో 12, చిత్వాన్‌లో 108. పశ్చిమ నవల్‌పరాసిలో 15. గల్లంతైన లేదా ఆచూకీ తెలియని 910 మంది జాబితాలో 28 మంది నేపాల్ పోలీసు సిబ్బంది, 44 మంది నేపాల్ సైనిక సిబ్బంది, 13 మంది సాయుధ పోలీసు దళ సిబ్బంది, 15 మంది కస్టమ్స్ కార్యాలయ సిబ్బంది, నలుగురు ఇమ్మిగ్రేషన్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

జిల్లా అత్యవసర కార్యకలాపాల కేంద్రం నుండి అందిన సమాచారం ప్రకారం.. రసువా జిల్లాలో 161 మంది గల్లంతయ్యారు, కాగా నువాకోట్‌లో ఒకరు గల్లంతైనట్లు పేర్కొన్నారు. అదే విధంగా పలు దేశాలకు చెందిన 517 మంది విదేశీ పౌరుల ఆచూకీ లభ్యంకా లేదన్నారు. రసువాలో 43 మంది, ధాడింగ్‌లో ముగ్గురితో సహా మొత్తం 73 మంది గాయపడినట్లు అధికారులు నివేదించారు.

## నేపాల్ అధికారులతో టచ్‌లో ఉన్నాం

- భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ
- సహాయ సామాగ్రిని పంపినట్టు వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:**



నేపాల్‌లో సంభ ించిన భారీ ఆకస్మిక వరదల కారణంగా 288 మంది భారతీయుల ఆచూకీ లభ్యంకాలేదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. మానసరోవర్ యాత్రలో ఉన్న సుమారు 200 మంది భారతీయులు తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. సద్గురుకు చెందిన 'ఈషా ఫౌండేషన్'కు చెందిన ఒక పెద్ద బృందం కూడా ఆ హిమాలయ దేశంలో ఆచూకీ లేకుండా పోయిందని, అయితే తమిళనాడుకు చెందిన 21 మందిని రక్షించామని ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం తెలిపారు. చైనా వైపు కూడా పలువురు భారతీయులు చిక్కుకుపోయారని ఆయన పేర్కొన్నారు.

ఈ విపత్తు నేపథ్యంలో సహాయ చర్యల్లో భాగంగా, సహాయక సామగ్రితో కూడిన రెండు విమానాలను భారత్ నేపాల్‌కు పంపిందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ప్రభావిత ప్రాంతాల్లో సమాచార వ్యవస్థ పూర్తిగా _ ంచిపోయిందని ఆయన చెప్పారు. కైలాష్ మానసరోవర్ యాత్రకు వెళ్ళిన వారిలో తమిళనాడుకు చెందిన 49 మంది, పశ్చిమ బెంగాల్‌కు చెందిన 32 మంది, వివిధ రాష్ట్రాలకు చెందిన 61 మంది, కేరళకు చెందిన 33 మంది గల్లంతు ఆయన వారిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాఠ్మండులోని ఇండియన్ రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోందన్నారు.

## కాన్పూర్‌లో కుప్పకూలిన విమానం

- పైలెట్, కోపైలెట్ మృతి

**లక్నో, ఆగస్టు 27 (ఎ.ఎం.ఎస్)**

: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో గురువారం ఘోర విమాన ప్రమాదం సంభవించింది. ఒక ట్విన్ ఇంజిన్ శిక్షణ విమానం గంగా నది సమీపంలోని వ్యవసాయ క్షేత్రాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో



ఉన్న పైలెట్, కోపైలెట్ ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. శిక్షణలో భాగంగా గగనతలానికి ఎగిరిన ఈ విమానం, కొద్దిసేపటికే సాంకేతిక లోపం లేదా ఇతర కారణాలతో నియంత్రణ కోల్పోయి నేరుగా పొలాల్లో కూలిపోయినట్లు అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన పైలట్ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబాలకు ఈ తీరని లోటును భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా, ప్రమాద కారణాలపై అధికారులు ఇప్పటికే సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు.

## రీల్స్ మీద మోజు

- ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువతి
- జార్ఖండ్‌లో ఘటన

**రాంచీ, ఆగస్టు 27 (ఎ.ఎం.ఎస్) :**



రీల్స్ మోజులో పడి ఎంతోమంది యువత తమ ప్రాణాల మీదకు తెచ్చుకున్న ఘటనలు తరచూ వింటూ, చూస్తూనే ఉన్నాం.. ఎన్ని ఘోరమైన ఘటనలు జరుగుతున్నా... ఇంకా చాలామంది ఆ రీల్స్ మోజులో పడి తమ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటనే తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో జరిగింది. జార్ఖండ్‌లోని గఢ్వా జిల్లాకు చెందిన ధీరజ్‌సింగ్ కుమార్తె పూర్ణిమ కుమారి (19) అనే యువతి తన స్నేహితులతో కలిసి రీల్స్ చేయడానికి బయలుదేరింది. గఢ్వా పోలీస్‌స్టేషన్ పరిధిలోని జోబరీయా గ్రామం వద్ద ఉన్న రైల్వే ట్రాక్ సమీపానికి చేరుకుని, ఫోన్‌లో వీడియో షూటింగ్ ప్రారంభించారు. కెమెరా ముందు నటిస్తూ వీడియో తీయడంలో మునిగిపోయిన పూర్ణిమ... తన వెనుక వైపు నుంచి అత్యంత వేగంగా వస్తున్న రైలును గమనించలేకపోయింది. అప్పటికే ట్రాక్‌పై ఉన్న ఆమెను రాంచీ నుంచి చోపన్ వెళుతున్న రైలు బలంగా ఢీకొట్టింది. ఈ అనుకోని ప్రమాదంతో అక్కడే ఉన్న స్నేహితులు షాక్‌కు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్నేహితులు తీవ్రంగా గాయపడిన పూర్ణిమను గఢ్వా సదర్ ఆసుపత్రికి తరలించారు. తీవ్రమైన రక్తస్రావం కావడం వల్ల ఆమె పరిస్థితి చాలా విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.బాధితురాలికి అత్యవసర మెరుగైన చికిత్స అవసరం కావడంతో, ఆమెను మరో పెద్ద ఆసుపత్రికి తరలించాల్సిందిగా సిఫార్సు చేసినట్లు గఢ్వా సివిల్ సర్జన్ జాన్ ఎఫ్. కెన్నెడీ తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రీల్స్, వీడియోల కోసం రైల్వే ట్రాక్‌లు, కొండచరియలు వంటి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని ప్రజలను, ముఖ్యంగా యువతను అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ప్రజా సేవా కార్యక్రమాలను అడ్డుకోవటమేంటి?

- బెదిరింపులకు పాల్పడటం అనైతికం
- మోడీ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ
- సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ ఫైర్

**అగర్తల, ఆగస్టు 27 (ఎ.ఎం.ఎస్) :**

డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి గూండాలు ధ్వంసం చేసిన డివైఎఫ్ఐ త్రిపుర రాష్ట్ర కార్యదర్శి నబరున్ దేవ్ నివా



సాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఆయనతో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు, త్రిపుర రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి, ఇతర సీనియర్ నేతలు కూడా ఉన్నారు. నబరున్ దేవ్, ఆయన కుటుంబ సభ్యులతో పార్టీ నేతలు మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నబరున్ దేవ్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బీజేపీ గూండాలు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. అదే రోజున సెపాహిజాలా జిల్లాలోని కలంచౌరాలో, సీపీఐ(ఎం) మద్దతుదారులపై దాడి జరగడమే కాకుండా, వారు జాతీయ జెండాను ఎగురవేయకుండా అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య వాతావరణానికి విరుద్ధమని మండిపడ్డారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో, త్రిపురలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు ఈ ఘటన నిదర్శనమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదం, ప్రజల భద్రతను దెబ్బతీస్తోందని అన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ కార్యాలయాలను ధ్వంసం చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. న్యాయవాది, మహిళా కార్యకర్త ఏర్పాటు చేసిన సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయంపై బిజెపి గూండాలు దాడి చేసి, పూర్తిగా ధ్వంసం చేశారని మండిపడ్డారు.బీజేపీ గూండాలు కేవలం పార్టీ కార్యాలయాలపై మాత్రమే కాకుండా కార్యకర్తలపై కూడా భౌతిక దాడులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో సీసీటీవీ కెమెరాలను కూడా నాశనం చేశారని, అయితే ఫుటేజీ అందుబాటులో ఉందని అన్నారు. బుధవారం సాయంత్రం 7.40 గంటల సమయంలో సుమారు 20 నిమిషాల పాటు దాడి జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకుల్లా ఉండిపోయారని, ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఈ ఘటన ఒక్కటే కాదని, సుమారు గడిచిన ఎనిమిదేళ్లలో ఇటువంటివి పదికి పైగా ఘటనలు జరిగాయని అన్నారు. కేసులు కూడా నమోదు చేశారని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా మైనారిటీలు, ఎస్‌సి, ఎస్‌టిలు లక్ష్యంగా దాడులకు దిగుతోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను 300 శాతం పెంచారని, కొంతమేర తగ్గించి, తగ్గించాం అంటూ బాకా ఊదుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల జీవనోపాధిపై దెబ్బ కొడుతున్నారని, ధరలు గణనీయంగా పెరిగాయని, నిరుద్యోగం పెరిగిపోయిందని, చాలా మంది యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాప్, అత్యాచారాలు పెరిగిపోయాయని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం క్రిమినల్‌లా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. క్రిమినల్ బుద్ధి కలిగిన రాజకీయ నేతలు అధికారంలో ఉన్నారని, ఈ రాజకీయ దిగజారుడు దోరణిని ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## 3 లక్షల చెట్లకు రాఖీలు..



- జార్ఖండ్ అటవీ శాఖ వినూత్న ప్రయోగం
- సేవ్ ట్రీ పేరిట విస్తృత ప్రచారం

**రాంచీ, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**

పర్యావరణ పరిరక్షణను ఒక పండుగలా మారుస్తూ జార్ఖండ్ అటవీ శాఖ 'సేవ్ ట్రీ' ప్రచారాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం కింద రాష్ట్రంలోని 24 జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో దాదాపు 3 లక్షల చెట్లకు రాఖీలు కట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సంజీవ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గుమ్లా జిల్లాలోని జోరాడ్ గ్రామంలో చెట్టుకు రాఖీ కట్టడం ద్వారా ఆయన ఈ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ మాట్లాడుతూ .... రక్షా బంధన్ అంటే అక్కాచెల్లెళ్లను రక్షిస్తామని సోదరులు ప్రామిస్ చేసే పండుగ. అలాగే మన జీవిత ఆధారమైన పర్యావరణాన్ని రక్షించుకోవడం కూడా మన అందరి బాధ్యత అని సంజీవ్ కుమార్ వెల్లడించారు. ప్రజలను ప్రకృతికి మానసికంగా దగ్గర చేయడం, చెట్లను నరకకుండా కాపాడుతామని ప్రమాణం చేయించడం ఈ ప్రచారపు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రక్షా బంధన్ రోజున 700 గ్రామాల్లో 1 లక్ష చెట్లకు, నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో మొత్తం 3 లక్షల చెట్లకు రాఖీలు కట్టనున్నారు. ఈ కార్యక్రమం సంజీవ్ కుమార్ ఆలోచనల నుంచి పుట్టుకొచ్చింది. 2004లో ధన్‌బాద్ జిల్లాలోని తుండి బ్లాక్‌కు చెందిన, ఒకప్పుడు మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన 'లుకయ్యా' గ్రామంలో ఇది మొదలైంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 12,000 కంటే ఎక్కువ గ్రామాలు ఈ ప్రోగ్రామ్‌తో అనుసంధానమయ్యాయి. లుకయ్యా గ్రామంలో ఈ చొరవ ద్వారా 20,000 కంటే ఎక్కువ మహువా చెట్లను కాపాడారు. ఈ చెట్ల వల్ల ఇప్పుడు గ్రామస్తులకు అటవీ ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా ఎంతో ఊరట లభిస్తోంది. ఈ ప్రచారం వల్ల జార్ఖండ్‌లో అడవుల శాతం పెరగడమే కాకుండా నీటి సంరక్షణకు కూడా ఎంతగానో ఉపయోగపడింది. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం ... 2001 నుండి గత రెండు దశాబ్దాల్లో రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 1,128 చదరపు కిలోమీటర్లు పెరిగింది. FSI 2023 నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 23,765.78 చదరపు కిలోమీటర్లు (మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో 29.76%) అటవీ ప్రాంతం ఉంది. 2001లో ఇది 22,637 చ.కి.మీ మాత్రమే ఉండేది. ఇటీవల జరిగిన 77వ 'వన మహోత్సవ్'లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మాట్లాడుతూ ... పర్యావరణ పరిరక్షణ అనేది అందరి ఉమ్మడి బాధ్యత అని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి కాపాడేలా అటవీ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## టిక్‌టాక్‌కు బ్రెజిల్ భారీ జరిమానా

- 30 మిలియన్ డాలర్లు చెల్లించాలంటూ ఆదేశం

**బ్రసిలియా, ఆగస్టు 23 :**

చిన్నారులు, కౌమార దశలో ఉన్న వారి వ్యక్తిగత డేటాను అక్రమంగా నిర్వహించినందుకు టిక్‌టాక్ మాతృ సంస్థ బైట్‌డాన్స్‌కు బ్రెజిల్ సుమారు 30 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది.

ప్రాసెస్ చేయడం ద్వారా డేటా గోప్యతా చట్టాలను టిక్‌టాక్ ఉల్లంఘించిందని బ్రెజిల్ డేటా నియంత్రణ సంస్థ తన రూలింగ్‌లో తెలిపింది. కనీసం 80 లక్షల మంది చిన్నారుల డేటాను టిక్‌టాక్ ప్రాసెస్ చేసి ఉండవచ్చునని అభిప్రాయపడింది. అక్రమంగా సేకరించిన డేటాను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. కాగా ఈ రూలింగ్‌పై కంపెనీ పది రోజులలో అప్పీలు చేసుకునే అవకాశం ఉంది.

## నౌకల కోసం తాత్కాలిక కారిడార్

- హార్మూజ్ జలసంధిలో ఏర్పాటుకు యత్నం
- నిర్వహణపై ఒమన్‌తో ఇరాన్ చర్చలు

**మస్కట్, ఆగస్టు 27 :**

హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు వీలుగా తాత్కాలిక కారిడార్‌ను ఏర్పాటు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. జలసంధి నిర్వహణపై ఇరాన్ తన పొరుగు దేశమైన ఒమన్‌తో తాజాగా చర్చలు జరిపింది. హార్ముజ్ మీదుగాఏర్పాటు చేసే తాత్కాలిక కారిడార్‌పై త్వరలోనే ప్రకటన వెలువడుతుందని ఒమన్ విదేశాంగ మంత్రి బదర్ అల్బుసైదీ చెప్పారు. 'హార్ముజ్ జలసంధిలో నౌకాయానం కోసం తాత్కాలిక కారిడార్‌ను, అలాగే నౌకల రవాణాను పునరుద్ధరించడానికి ఆచరణాత్మక ఏర్పాట్లను త్వరలోనే ప్రకటిస్తారని ఆశిస్తున్నాను' అని ఆయన సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలియజేశారు. అమెరికాఇజ్రాయిల్ సేనల దాడుల నేపథ్యంలో హార్ముజ్‌ను ఇరాన్ మూసివేసిన విషయం తెలిసిందే. యుద్ధానికి ముందు ప్రపంచ చమురు, ద్రవీకృత సహజ వాయువు రవాణాలో ఐదోవంతును నిర్వహించిన ఈ జలసంధి మీదుగా నౌకాయానాన్ని



పునరుద్ధరించే విషయంపై ఇరాన్, ఒమన్ అనేక వారాలుగా అడపాదడపా చర్చలు జరుపుతున్నాయి. కాగా ఉమ్మడి తాత్కాలిక నౌకాయాన కారిడార్ గురించి చర్చించామని, అందులో ఏర్పాటు చేసిన మందుపాతరలను తొలగించేందుకు అంగీకరించామని రెండు దేశాలు తాజాగా ప్రకటించాయి.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కోదాడ డీఎస్పీ కార్యాలయం, ట్రాఫిక్ స్టేషన్ ను తనిఖీ

**ఎస్పీ నరసింహ ఐపీఎస్**



**నేరాల అదుపు, ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి - ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**సూర్యాపేట జిల్లా, ఆగస్టు 27:(వుదయం ప్రతినిధి)**

సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖలో వార్షిక తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు కోదాడ డివిజన్ డీఎస్పీ కార్యాలయాన్ని, పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీసు సిబ్బంది కవాతును పరిశీలించిన ఎస్పీ, కార్యాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో డ్రంకెన్ డ్రైవ్ రిజిస్టర్, ఎన్ఫోర్స్మెంట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ రోప్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని స్పష్టం చేశారు. యువత, మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఆకస్మికతనిఖీలు చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. డీఎస్పీ కార్యాలయం తనిఖీ:డీఎస్పీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. వరకట్న హత్యలు, ఆత్మహత్యలు, తీవ్రమైన చీటింగ్ కేసులు, అట్రాసిటీ కేసులు, మైనర్లపై వేధింపుల కేసుల దర్యాప్తు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సిబ్బంది పనితీరు మెరుగయ్యేలా కృషి చేయాలని డీఎస్పీకి సూచించారు.సైబర్ మోసాలపై ప్రత్యేకంగా స్పందిస్తూ... మునగాల, నడిగూడెం, చిలుకూరు మండలాల పరిధిలో యువత అత్యాశకు పోయి ఆన్లైన్ పెట్టుబడుల పేరుతో మోసపోతున్నారని, ఆపరేషన్ పరేషాన్ ట్రాక్ డౌన్ ద్వారా ఇక్కడ సైబర్ నేరాలను అదుపు చేశామని, ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని సూచించారు. రహదారులపై వాహనాలు బ్రేక్ డౌన్ అయితే వెంటనే డయల్ 112 కు ఫోన్ చేసి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని వాహనదారులకు సూచించారు.ఈ తనిఖీల్లో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు శివశంకర్, చరమందరాజు, రామకృష్ణా రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐలు నవీన్, మోహన్, స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డిసిఆర్బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్ అబెద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల కట్టడికి పటిష్ట నిఘా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తుల జీవితాలు దుర్భరమవుతాయని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువత, కార్మికులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో గంజాయి సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సంబంధిత శాఖలు ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో పని చేస్తూ నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.గత సమావేశం నుంచి ప్రస్తుత సమావేశం వరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఆర్టీసీ ద్వారా జరిగే అక్రమ రవాణాను అరికట్టేందుకు కండక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వస్తువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా



**టీజీ ఈ జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి, కన్వీనర్ బి. యాదయ్య**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 27**

నల్లగొండ పట్టణ కేంద్రంలో కలెక్టరేట్ వద్ద టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులకు, ఉపాధ్యాలకు గెజిటెడ్ అధికారులకు, పెన్షనర్ ఉద్యోగ మిత్రులకు, క్లాస్-IV ఉద్యోగులకు మరియు ప్రతి ఒక్క ఉద్యోగికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలిచి, మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉద్యోగి అభినందనీయులు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరూ చూపించిన ఐక్యత, సహకారం మరియు సంఘీభావం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.ఉద్యోగుల ప్రధానమైన ఆరు డిమాండ్ల పి ఆర్ సి, 6 DA లు, పెండింగ్ బిల్లులు, సీపీఎస్ రద్దు హెల్త్ కార్డులు వెంటనే పరిష్కరించి, న్యాయమైన హక్కులను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ మహాధర్నా కార్యక్రమంలో బిజీ ఈ జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి, కన్వీనర్ బి. యాదయ్యతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిరాజశేఖర్ భిక్షం వెంకటేష్ , అంజిరెడ్డి శ్రీనివాస్ రమేశ్, రాంబాబు, యాకూబ్ నాయక్ యాదగిరి జయరావు,జమీరుద్దీన్, జి. వెంకట్రెడ్డి మనోజు ప్రదీప్ రాములు సత్యనారాయణ , శక్తీష్ చంద్ర, జనార్ధన్,పి. వెంకటేశం, హలీం పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జనగామ, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి) :**



గుణాత్మక విద్యతోనే ప్రగతి: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, నాణ్యమైన విద్య అందించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

పాలకుర్తి మండలంలోని పీఎం శ్రీ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా బ్లాక్‌బోర్డుపై గణితం, సాంఘిక శాస్త్ర పాఠాలు బోధిస్తూ విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. క్రీడలు, డిజిటల్ విద్యకు ప్రాధాన్యం విద్యార్థులకు చదువుతో పాటు చెస్, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని, కంప్యూటర్ ల్యాబ్ ద్వారా కోడింగ్ నేర్పించాలని సూచించారు. ప్రభుత్వం అందించిన డిజిటల్ బోర్డులను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.వసతుల కల్పనపై తరగతి గదుల మరమ్మతులు, కొత్త ఫ్యాన్ల ఏర్పాటు, గ్రంథాలయ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. కొత్త వంటశాల నిర్మాణానికి నిధుల మంజూరుకై ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. నాణ్యమైన భోజనం, పరిశుభ్రత: విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేదవతి, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, సర్పంచ్ కె. విజయ, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో



**ములుగు/తాడ్వాయి, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి) :**

తాడ్వాయి మండలం కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్ రిజిస్టర్, సిబ్బంది హాజరు, మందుల నిల్వ గది (స్టాక్ రూమ్), ఫార్మసీని ఆయన నిశితంగా పరిశీలించారు.

రికార్డుల నిర్వహణ: ప్రతి రోజూ ఇన్‌పేషెంట్ రిజిస్టర్‌ను అప్‌డేట్ చేయాలని, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్య సేవల పరిశీలన: రోగుల సహాయకులతో మాట్లాడి వైద్యుల లభ్యత, మందుల పంపిణీపై వివరాలు సేకరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్ (IRS) పూర్తిస్థాయిలో చేపట్టాలని వైద్య సిబ్బందికి స్పష్టం చేశారు. మందుల నాణ్యత పరిశీలన స్టాక్ రూమ్‌లోని మందుల ఎక్స్‌పైరీ తేదీలను తనిఖీ చేసి, రిజిస్టర్లలో నిల్వల వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. విధుల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మందుల పంపిణీలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పీవో వెంట డాక్టర్ స్నిగ్ధ, ఆరోగ్య విస్తరణ అధికారి, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (SSR) 2026 – ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి

**– జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మహబూబాబాద్, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి) :**



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డులలో ముసాయిదా ఓటరు జాబితాల పరిశీలన కోసం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆగస్టు 27 (గురువారం) సిరోలు మండలం చిలుక్కోడు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు కలెక్టర్ స్వయంగా హాజరై ఓటరు నమోదు, సవరణల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు ముఖ్యమైన సూచనలు చేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేర్లు సరిగా ఉన్నాయో లేదో సరిచూసుకోవడానికి నెల రోజుల సమయం ఉందన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన నిర్ధారణ పత్రాలను సమర్పించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు (ఫారమ్6): జనవరి 1, 2026 నాటికి 18 ఏళ్లు పూర్తయ్యే యువత ఫారమ్6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సవరణలు, తొలగింపులు (ఫారమ్8, ఫారమ్7): వివరాలలో తప్పుల సవరణకు ఫారమ్8, మరణించిన లేదా శాశ్వతంగా వేరే ప్రాంతాలకు తరలివెళ్లిన వారి పేర్ల తొలగింపునకు ఫారమ్7 ఉపయోగించాలని తెలిపారు. ఆన్‌లైన్ సేవలు: బి.ఎల్.ఓ , గ్రామ/వార్డు సచివాలయాలతో పాటు Voter Helpline App లేదా nvsp.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అప్లై చేసుకోవచ్చని పేర్కొన్నారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్, తహసిల్దార్ పున్నం చందర్, ఎంపిడీవో గౌస్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ తేజవాత్ సుధాకర్, స్థానిక సర్పంచ్ ఉడుముల వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నాగయ్య, బి.ఎల్.ఓలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి...

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 27 (వుదయం జిల్లా ప్రతినిధి):**



రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు మంగళవారం, హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆమోదంతో ఇటీవల సుమారు రూ. 2,800 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రూ. 1,080 కోట్లు జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరాయని, అవసరమైతే మరో రూ.6 వేల కోట్లను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్ అండ్ ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పని చేయాలని సూచించారు. .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల యజమానులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఇరిగేషన్ యస్.ఈ రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత...



**విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీ, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లు**

**అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం, వుదయం బ్యూరో ఆగస్టు -27**

విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ పరిధి గోపాలపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రూ.30 లక్షలతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం తాత్కాలిక షెడ్డు నిర్మించేందుకు టీచర్ సుమారు రూ.40 వేల సొంత డబ్బును వెచ్చించడం అభినందనీయమని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా విద్య, వైద్య రంగాలను అత్యంత ప్రాధాన్యతా రంగాలుగా భావించి పనిచేస్తోందని మంత్రి అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించామని, స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. కొత్త పింఛన్ల మంజూరు కోసం ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం పాఠశాల భవనం అత్యంత దెబ్బతిన్నస్థితిలో ఉందని, మరమ్మతులు చేపట్టే అవకాశం లేకపోవడంతో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో ఈ పాఠశాలను చేర్చలేదని తెలిపారు. కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహశీల్దార్ విల్సన్, ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నీరన్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతే ధ్యేయం


**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

**హనుమకొండ, ఆగస్టు 27 (వుదయం జిల్లా ప్రతినిధి) :**



ప్రతి గ్రామం పచ్చదనం, పరిశుభ్రతతో వర్ధిల్లాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు. గురువారం ఆమె ఆత్మకూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. సెగ్రిగేషన్ షెడ్ పరిశీలన: కొత్తగట్టు గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించి సేంద్రియ ఎరువుల తయారీ, విక్రయాలు, వచ్చిన ఆదాయ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ, పాఠశాలల తనిఖీ: అంగన్వాడీ కేంద్రంలో వంట తయారీ, పిల్లల హాజరును పరిశీలించారు. ఆటపాటలతో బోధిస్తూ పిల్లల్లో నేర్చుకునే తపన పెంచాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల 3వ తరగతి విద్యార్థులకు గణిత లెక్కలు ఇచ్చి వారి అభ్యసన సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. శుభ్రత, తాగునీరు పాఠశాల పరిసరాలు, టాయిలెట్లను రోజూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆర్వో ప్లాంట్ పనితీరు, నీటి వసతిపై ఆరా తీశారు. ఉపాధి పనులు, ఇంకుడు గుంతలు, గ్రామంలో ఫామ్ పండ్లను పరిశీలించడంతో పాటు వీరబోయిన అశోక్ అనే రైతు స్థలంలో కొత్త ఫామ్ పండ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలో పర్యటించి సోక్ పిట్లు, టాయిలెట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో కచ్చితంగా ఇంకుడు గుంత, మరుగుదొడ్డి ఉండాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామస్తులకు స్పష్టం చేశారు. హరితహారం: 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలునాటారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీజ, డిఆర్డిఓ మేన శ్రీను, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## భూభారతి, 22-ఏ అంశాలపై కలెక్టర్లతో రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ వీసీ



**హనుమకొండ, ఆగస్టు 27 వుదయం జిల్లా ప్రతినిధి) :**

రాష్ట్రంలో భూభారతి, 22ఏ నమోదు, సమగ్ర భూ రీసర్వే ప్రక్రియ వేగవంతం చేసేందుకు నిర్దేశించిన పలు ముఖ్యమైన అంశాలపై గురువారం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. హన్మకొండ కలెక్టరేట్‌లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ...22ఏ డేటా సరిచేత: భూభారతి డేటా ఆధారంగా ఎక్కడైనా 22ఏ పరిధిలోని భూవైశాల్యంలో (ఎక్స్టెంట్) వ్యత్యాసాలు లేదా తేడాలు కనిపిస్తే, వాటిని భూభారతి పోర్టల్ ద్వారానే త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు 22ఏ కింద నమోదై ఉంటే వాటిని వెంటనే గుర్తించి, నిర్ణీత ప్రొఫార్మాలో తహసీల్దార్ల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించి నివేదిక సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎస్ఓపీ అమలు భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ప్రామాణిక నిర్వహణా విధానాన్ని (Standard Operating Procedure SOP) అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్ఆర్ఓ (SRO) స్థాయికి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు, ఏరోజుకారోజు పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలోనూ ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సమగ్ర భూ రీసర్వే నిర్వహించాలని సూచించారు. అక్కడ వచ్చే సత్ఫలితాలను ఆధారంగా చేసుకుని, తదనంతరం జిల్లాలోని అన్ని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను విస్తరించనున్నట్లు వెల్లడించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హన్మకొండ అదనపు కలెక్టర్ రవి, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భూ దార్ కార్డుల జారీ కోసం చేపట్టిన రీ సర్వే పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 27 (వుదయం జిల్లా ప్రతినిధి):**



జిల్లాలో భూ దార్ కార్డుల జారీ కోసం చేపట్టిన రీసర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు, 22ఏ నిషిద్ధ భూముల పై అర్జీలు, భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 31న రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై సమీక్ష సమావేశం జరగనున్నందున అధికారులు పూర్తి సమాచారంతో సన్నద్ధంగా ఉండాలని సూచించారు.జిల్లాలో గుర్తించిన 70 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను నిబంధనల మేరకు పక్కాగా చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన కొలతలు నిర్వహించి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వేకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు పూర్తిగా అధ్యయనం చేసి అమలు చేయాలని తెలిపారు. అలాగే, 22ఏ నిషిద్ధ భూముల జాబితాలో నమోదైన ప్రభుత్వ, అటవీ, నీటిపారుదల, సింగరేణి తదితర భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి అవసరమైన సవరణలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయరాదని, తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ రికార్డుల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, సబ్ రిజిస్ట్రార్ బాలకిషన్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 27.**



తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ శాసనసభ్యుడు, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్రను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవకు అంకితమైన గొప్ప మానవతావాది పెద్ది సుదర్శన్ రెడ్డి అని సంతాప సభలో వక్తలు స్మరించుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మృతికి సంతాపంగా బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిటిజన్ క్లబ్‌లో సంతాప సభ నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, వ్యాపార, వాణిజ్య, వర్తక, కార్మిక, విద్యార్థి, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన కృషి విశేషమన్నారు. జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాల, పల్లె దవాఖానాలు, సైనిక పాఠశాల, డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల, సంక్షేమ గురుకులాల ఏర్పాటుకు ఆయన చేసిన కృషి నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేసిన ఆయన సేవలను భవిష్యత్ తరాలు కూడా గుర్తుంచుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర రైతు డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మాజీ కోఆర్డినేటర్ తక్కలపెల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మాజీ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాడెం శాంతికుమార్, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, పట్టణ నాయకులు నాగిశెట్టి ప్రసాద్, మండల శ్రీను, దొమ్మటి సంతోష్, బుస రాజు, నవీన్ నాయక్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుశాంత్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల రమేష్, జనసేన డివిజన్ ఇన్‌చార్జి మెరుగు శివకోటి, తెలంగాణ రక్షణ సేన డివిజన్ బాధ్యులు తడిగొప్పుల మల్లేశం, ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ నాయకులు వాసు నాయక్, బీసీ సంఘాల నాయకులు సోల్తి సారయ్య, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు దాసరి నర్సింహారెడ్డి, ఐరన్ అండ్ హార్డ్‌వేర్ అసోసియేషన్ నాయకులు రాపర్తి అమర్నాథ్, అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడు సైఫా సురేష్, ఆర్తి అసోసియేషన్ అధ్యక్షుడు కాసరబాధ రవి, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, మేదర సంఘం డివిజన్ అధ్యక్షుడు షేర్ల శ్రీనివాస్, సీనియర్ సిటిజన్ వడ్లకొండ సాంబయ్య, మాజీ ఎంపీపీ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## శబరి బాలికా విద్యార్థి నిలయం ఏర్పాటు అభినందనీయం

**చర్ల, ఆగస్టు 27: (వుదయం ప్రతినిధి)**



వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన బాలికల కోసం శబరి బాలికా విద్యార్థి నిలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని రైస్‌పేట కోట బండాలమ్మ తల్లి ఆలయ అర్చకులు పున్నమరాజు కార్తీక్ శర్మ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కార్తీక్ శర్మ తల్లిదండ్రులు, సాయిబాబా ఆలయ అర్చకులు విజయకుమార్ శర్మ-లలిత దంపతులు విద్యార్థినులకు నూతన దుస్తులు అందజేశారు.గురువారం శబరి బాలికా నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్తీక్ శర్మ విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థినులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రతినిధులు, నిలయ బాధ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## వన మహోత్సవం లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 27:**



వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన మొక్కల నాటే లక్ష్యాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలోని ఖాళీ ప్రదేశాల్లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరితతో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, జిల్లా అధికారులు కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ భూములు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, కాలువ గట్లు, చెరువు గట్లు, రహదారులకు ఇరువైపులా అవసరమైన మొక్కలను నాటి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**



భారతదేశం పండుగలకు నిలయమని మరియు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకాని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ– టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ముందస్తు రక్షాబంధన్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశంలో రక్షాబంధన్ పండుగకు ప్రత్యేకత ఉన్నదని, మత సామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలుపుతూ సోదర భావాన్ని సైతం పెంపొందిస్తుందని తద్వారా అభివృద్ధి చేరవేగంగా జరుగుతుందని వారు చెప్పారు. సోదరులు సోదరీమణులకు అండగా నిలుస్తామని ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తారని ఇది గొప్ప సాంప్రదాయమని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ప్రేమ, నమ్మకం, బాధ్యత, అనురాగం మరియు కుటుంబం బంధాలకు ప్రత్యేకమైనదని అని తెలుపుతూ భారతీయ సంప్రదాయాలు విలువలు మరియు కుటుంబం సంబంధాల గొప్పతనాన్ని చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో సోదర భావాన్ని పరస్పద గౌరవాన్ని పెంపొందిస్తుందని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా నృత్య ప్రదర్శనలు ఆలోచింపచేసాయి. అన్నయ్యా నా అన్నయ్య, అన్నా చెల్లెల అనుబంధం తదితర నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాలలోని అన్నదమ్ములు –అక్క చెల్లెలు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం గ్రంథాలయం ప్రారంభం

**ఆదిలాబాద్, ఆగస్టు 27 :**

**పుస్తక పఠనంతో జ్ఞానం.. యువతకు మంచి భవిష్యత్తు:**

**జోగు రామన్న, బండారి అనూష**

పట్టణంలోని తాలూకా మున్నూరు కాపు సంఘం భవనం ఆవరణలో మున్నూరు కాపు యువత కోసం ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గురువారం మాజీ మంత్రి జోగు రామన్న, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష కలిసి ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు పుస్తక పఠనం ఎంతో అవసరమని అన్నారు. పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ పుస్తకాన్ని మించిన మంచి స్నేహితుడు లేడని, మంచి పుస్తకం మంచి భవిష్యత్తుకు బాట వేస్తుందని అన్నారు. పుస్తక పఠనంతో జ్ఞానంతో పాటు మంచి వ్యక్తిత్వం అలవడుతుందని పేర్కొన్నారు. ఆర్థిక స్తోమత లేక ప్రత్యేక శిక్షణలు పొందలేక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుపేద యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అలాంటి యువత కోసం చదువు విలువ తెలిసిన విశ్రాంత ఉపాధ్యాయుడు, తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తోట శివన్న నేతృత్వంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. యువత విద్యాభివృద్ధికి భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తనవంతు సహకారం అందించేందుకు ముందుంటానని తెలిపారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట శివన్న, కార్యదర్శి సంతోష్, రఘుపతి, బండారి సతీష్, దేవన్నతో పాటు సంఘం సభ్యులు, యువత పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలి

**నిజామాబాద్, ఆగస్టు 27 :**

**ప్రతి నెల సివిల్ రైట్స్ డేను పక్కాగా నిర్వహించాలి**

**సాంఘిక బహిష్కరణ ఘటనలపై కఠినంగా వ్యవహరించాలి**

**విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు.



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్ ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఇతర సహాయ సహకారాల విషయంలో ఎలాంటి జాప్యం జరుగకుండా చూడాలన్నారు. కేసుల సత్వర పరిష్కారం కోసం రెవెన్యూ, తదితర శాఖల కార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన నివేదికలను, లేఖలను అందజేయాలని సూచించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చూడాలని సూచించారు. ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని, దళిత, గిరిజన వర్గాల ప్రజల హక్కులపై వారికి అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు జీవనాధారం కోసం ప్రభుత్వం అందజేసిన అసైన్డ్ భూములను ఎవరైనా కబ్జా చేసినట్లైతే తమ దృష్టికి తేవాలని, బాధితులకు భూభారతి చట్టం ద్వారా న్యాయం జరిగేలా కృషి చేస్తామని కలెక్టర్ సూచించారు. కాగా, గ్రామాలలో సాంఘిక బహిష్కరణలు వంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి రజిత, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రాధాన్యత ను గుర్తించండి...

**ప్రతి ఒక్కరూ సమగ్ర ఓటర్ సవరణలో భాగస్వామ్యం కావాలి...**

**ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ప్రధాన ఆయుధం...**

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



**జగిత్యాల ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పై జరిగిన గ్రామ సభలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పాల్గొన్నారు. నూతన ఓటర్ ల నమోదుకు ఫారం 6 ఓటర్ లిస్ట్ సవరణ కు ఫారం 8 అభ్యంతరాలకు ఫారం 7 ద్వారా ఇవ్వాలని నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని అవగాహన కల్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 81వేల ఓట్లు నమోదు కాలేదని ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యత తీసుకొని ఓటరు మ్యాపింగ్ చొరవ చూపాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటరు జాబితా సవరణ మ్యాపింగ్ కోసం ప్రతి వార్డు గ్రామ సభ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటు జాబితా లో ప్రజలు వారి ఓటు లేనిచో సంబంధిత ధ్రువ పత్రాన్ని బిఎల్ఓ లకు అందజేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య శ్రీనివాస్ ఆర్డీవోమధుసూదన్ తహసీల్దార్ రామ్మోహన్ ఎంపిడిఓ విజయ లక్ష్మీమాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దామోదర్ రావు ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ ప్రభాకర్ మాజీ ఉప సర్పంచ్ మహేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ హియరింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్



**కామారెడ్డి, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 10వ వార్డు, గాంధారి మండలం చాడ్మల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) హియరింగ్ కేంద్రాలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హియరింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందుతున్న సేవలు, నోటీసులు అందుకున్న వారి వివరాలు, ధృవపత్రాల సమర్పణ ప్రక్రియ, హియరింగ్ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా సంబంధిత ధృవపత్రాలను హియరింగ్ కేంద్రంలో తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. హియరింగ్ తేదీలపై ఓటర్లకు ముందస్తుగా సమాచారం అందేలా అన్ని మండలాల తహసీల్దార్లు సంబంధిత గ్రామాల్లో దండోరా వేయించి విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో ఎల్లారెడ్డి ఆర్డీవో రొడ్డ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్, గాంధారి తహసీల్దార్ రేణుక చౌహాన్, సంబంధిత సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గడ్డి మందు అక్రమ రవాణా - ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గడ్డి మందును అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. బెజ్జూర్ మండల సులుగుపల్లి గ్రామ నివాసులయిన బోర్కుట్ పురుషోత్తం మరియు డేటి సుధాకర్ అను ఇద్దరూ మహారాష్ట్ర రాష్ట్రంలోని అహేరి ప్రాంతం నుంచి నిషేధిత గడ్డి మందును కొనుగోలు చేసి, 20 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండుక్యాన్లలో తీసుకువచ్చారు. సులుగుపల్లి గ్రామం, పరిసర ప్రాంతాల్లో ప్రజలను మోసం చేసే ఉద్దేశంతో నిషేధిత గడ్డి మందును విక్రయించేందుకు తరలిస్తున్న సమయంలో, విశ్వసనీయ సమాచారం మేరకు బెజ్జూర్ పోలీసులు కృష్ణపల్లి బ్రిడ్జి వద్ద ఈరోజు ఉదయం సుమారు 6:00 గంటలకు వారిని పట్టుకున్నారు.వారి వద్ద ఉన్న నిషేధిత గడ్డి మందుతో కూడిన 20 లీటర్ల రెండు క్యాన్లను, అలాగే రెండు మొబైల్ ఫోన్లను ఒక స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై బెజ్జూర్ పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి కలెక్టర్

**మంచిర్యాల /ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత...

**పెద్దపల్లి ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

**రూ.15 లక్షలతో సీసీ రోడ్లు ప్రారంభం...**

**మన లక్ష్యం గుడిసెలు లేని తెలంగాణ...**

**గౌరవ ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు**


**చింతకుంట విజయరమణ రావు...**



పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో రూ.15 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం మరియు గుడిసెలు లేని తెలంగాణ కార్యక్రమంలో భాగంగా 24 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన గౌరవ ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు గారు...ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లా డుతూ...కుర్మపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ కుర్మపల్లి గ్రామానికి రూ. 50 లక్షల పైగానే నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే గంగిరెద్దుల కులస్తులకు 24 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ప్రొసీడింగ్ పత్రాలు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పేదలకు ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు.ఇప్పటికే మొదటి విడతలో ఇళ్లను మంజూరు చేయగా, గుడిసే లేని తెలంగాణ కార్యక్రమంలో భాగంగా కుర్మపల్లిలో మరో 24 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. పేద కుటుంబాలకు ఇల్లు అనేది కేవలం నిర్మాణం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.గ్రామంలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తికావడంతో ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతరమౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రస్తుతం పెద్దపల్లి ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటం రైతులకు ఎంతో మేలు చేస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీసిన పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో కుర్మపల్లి గ్రామానికి వచ్చినప్పుడు తాను ఎమ్మెల్యేగా గెలిస్తే గింజ కట్టింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఎలాంటి గింజ కట్టింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మరియు సింగిల్ విండో చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి: కలెక్టర్

**నిర్మల్ జిల్లా 27 ఆగస్ట్ 2026 (వుదయం ప్రతినిధి)**




కేజీబీవీలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ భైంసా కేజీబీవీను (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య, హాజరైన వారి సంఖ్య, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రతిరోజు అందిస్తున్న భోజనం, విద్య, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, మెరుగైన వసతులను, మెనూ ప్రకారం ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, కల్పిస్తున్న సౌకర్యాలు, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అని వాకబు చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ నుండి గణితం, భౌతిక శాస్త్రం తదితర సబ్జెక్టుల్లో పలు పాఠాలను విద్యార్థులకు చెప్పి, ప్రశ్నలను వేసి వారి నుంచి జవాబులు రాబట్టారు. జవాబులు చెప్పిన విద్యార్థులను అభినంచి, పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. కష్టపడి చదువుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఎంఈవో సుభాష్, ఎంపీఓ ప్రదీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి...

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**

**ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి...**

**'సర్' ముసాయిదా గ్రామ సభ లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జిల్లాలో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సర్ ముసాయిదా గ్రామ సభ లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు చదివి వినిపించి పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన (షిఫ్టెడ్) మరణించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వివరాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. సంబంధిత నోటీసులు వారం రోజుల్లో ఓటర్ల ఇళ్లకు చేరుతాయని నోటీసులు అందుకున్న వారు అందులో పేర్కొన్న గడువులోగా అవసరమైన ఆధారాలను సంబంధిత బిఎల్ఓ కు సమర్పించాలని సూచించారు. ఆధార్ కార్డు కాకుండా రేషన్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాస్‌పోర్ట్ కుల ధృవీకరణ పత్రం తదితర గుర్తింపు పత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన లేదా అంత కంటే ముందే అవసరమైన పత్రాలను సమర్పిస్తే పరిశీలన అనంతరం సంబంధిత ఓటరు వివరాలను ఆన్‌లైన్‌లో సరిచేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అదేవిధంగా ఓటర్ల డేటాలో గుర్తించిన అసాధారణతలు (అనొమాలీస్) ఉన్న వారికి కూడా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పుట్టిన తేదీల్లో తప్పులు కుటుంబ సభ్యుల మధ్య వయస్సుకు సంబంధించిన అసాధారణ వ్యత్యాసాలు తెలుగు– ఇంగ్లీష్ అనువాదంలో ఇంటిపేర్లు మారడం వంటి డేటా లోపాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. సంబంధిత ఓటర్లు సరైన ఆధారాలను సమర్పించి తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదే సమయంలో మరణించిన వారు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామసభల ముఖ్య ఉద్దేశం తొలగించబోయే ఓట్ల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి వారికి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించడం తద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా ఖచ్చితంగా రూపొందించడమేనని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని తమ పేరు లేదా కుటుంబ సభ్యుల పేర్లకు సంబంధించి ఏవైనా సందేహాలు అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని కోరారు. నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా స్పందించి అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు. బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసుల పంపిణీ ఆధారాల స్వీకరణ వివరాల పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం చేపట్టాలని ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు అధికారులకు సహకరించి తమ ఓటు హక్కు వివరాలను సక్రమంగా నిర్ధారించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నర్సింహ రావు తహసీల్దార్ వర ప్రసాద్ ఎంపిడివో బిఎల్ఓ లు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## సమగ్ర ఓటర్ సర్వేపై వార్డు సభ



**సంగారెడ్డి, వుదయం :**
సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సమగ్ర ఓటర్ సర్వేలో భాగంగా 80, 81 బూత్‌ల వార్డు సభ నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ కొండాపురం జగన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ డిప్యూటీ సీఈవో అనురాధ ముఖ్యఅతిథిగా హాజరై ఓటర్ సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఓటర్ల వివరాల పరిశీలన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై అధికారులు, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలతో చర్చించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొండాపురం జగన్, బీఎల్‌ఓలు రజిత, రవి నాయక్, 3వ వార్డు ఆఫీసర్ నవీన్, మాజీ కౌన్సిలర్లు రమేష్, కుమార్, బీఎల్‌ఏలు నరేన్, నరసింహారాజు, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి లో అందుబాటులో అత్యవసరం మందులు ఉంచాలి



- **దేవరకద్ర ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**మహబూబ్ నగర్ ఆగస్టు27 (వుదయం ప్రతినిధి)**
దేవరకద్ర పీహెచ్‌సీలో వైద్య సేవలపై సమీక్ష నిర్వహించి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం తనిఖీ చేసి, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వివిధ వైద్య సేవలు, రోగుల సౌకర్యాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీకి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, చికిత్సా సదుపాయాలు, రోగుల పట్ల అందుతున్న సేవలు తదితర అంశాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల నాణ్యత, అందుబాటు విషయంలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.అనంతరం పీహెచ్‌సీలోని ల్యాబొరేటరీని పరిశీలించి, అవసరమైన రక్త పరీక్షలు, ఇతర ముఖ్యమైన నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన సేవలు, పరికరాలు సౌకర్యాల లభ్యతను పరిశీలించారు.అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యంగా పాముకాటు బాధితులకు తక్షణ చికిత్స అందించేందుకు అవసరమైన యాంటీ స్నేక్ వెనం మందుల లభ్యతను కూడా తనిఖీ చేశారు. అత్యవసర కేసుల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మందులు తగినంత పరిమాణంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందేలా, రోగులకు అవసరమైన మందులు, పరీక్షలు, చికిత్సా సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## భూ భారతి రీ-సర్వేను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలి




- **జిల్లా కలెక్టర్ కె. హైమావతి**
- **తాపస్ పల్లి, గౌరవెల్లి కాలువల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం**
- **ఆర్డీవోలు, తహశీల్దార్లతో జూమ్ సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సిద్దిపేట, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**
ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో రీ సర్వే ప్రక్రియ అత్యంత కీలకమని, దీనిని నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లతో పలు అంశాలపై జూమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే రీసర్వే కోసం సర్వే అధికారులు, తహశీల్దార్లు గ్రామ సభలు ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేయాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, సాధా బైనామా అప్లికేషన్లను ఎలాంటి పొరపాట్లు లేకుండా పక్కాగా వెరిఫై చేయాలని సూచించారు.

**22(ఎ) భూములపై కఠిన తనిఖీలు:**
22(ఎ)కి సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తలపై మండలాల వారీగా రీజాయిండర్లు పంపాలని తహశీల్దార్లను, ఆ కథనాలను మానిటర్ చేస్తూ నివేదిక ఇవ్వాలని ఆర్డీవోలను ఆదేశించారు. నాన్‌అగ్రికల్చర్ భూములకు సంబంధించిన వివరాలను తహశీల్దార్లు సరిగ్గా సరిచూసుకోవాలని, ఆర్డీవోలు పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే ఆ నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని స్పష్టం చేశారు.

**సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్ష:**
దేవాదుల ప్రాజెక్ట్ తాపస్ పల్లి రిజర్వాయర్ పరిధిలోని కొమురవెల్లి, కొండపాక, కుకునూరుపల్లి, చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట తదితర మండలాల్లో కాలువల భూసేకరణపై సమీక్షించారు. ఆయా గ్రామాల వారీగా సర్వే చేసి, సమగ్ర అంచనాలు రూపొందించి అవార్డు పాస్ చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు.
అలాగే, గౌరవెల్లి రిజర్వాయర్ పరిధిలోని అక్కన్నపేట, కోహెడ మండలాల్లో కాలువల భూసేకరణకు నిధులు విడుదలైనందున రైతులను పిలిచి వెంటనే నష్టపరిహారం అందజేయాలని సూచించారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియకు సంబంధించి సర్వే పూర్తి చేసి అవార్డు పాస్ చేయాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, సర్వే అండ్ ల్యాండ్స్ ఏడీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల బిల్లులలో అక్రమాల ఆరోపణ

- **బిల్లు ఒకరికి...ప్రొసీడింగ్ లెటర్ మరొకరికి**
- **గ్రామ నాయకుల హస్తం**

**నారాయణపేట ఆగస్టు27 (వుదయం ప్రతినిధి):**



నారాయణపేట మండలం పేరపళ్ళ మీది తండాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జరిగిన భారీ అక్రమాలు కలకలం రేపుతున్నాయి. ఇక్కడ ఒక లబ్ధిదారురాలి పేరు మీద ఇల్లు మంజూరు కాగా, అధికారులు మరొకరికి ప్రొసీడింగ్స్ ఇవ్వడంతో వివాదం మొదలైంది.పేరపళ్ళ మీది తండాకు చెందిన సంతోష్ బాయి రాథోడ్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే.. అధికారులు మరొక మహిళకు ప్రొసీడింగ్స్ ఇచ్చినట్లు తేలింది. ఆ తర్వాత అధికార పార్టీకి చెందిన మరో వ్యక్తి హస్తంతో ఆ మహిళ ఖాతా నెంబర్‌ను తూతూమంత్రంగా మార్చేసుకుని, ఏకంగా రూ.3.40 లక్షలను దేనేసుకున్నట్లు బాధితురాలు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనలో కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉందని, బ్యాంక్ అధికారుల సహకారం లేనిదే చిన్నస్థాయి గ్రామ నాయకులు ఇలాంటి తంతు నడిపించలేరని బాధితురాలు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు నుంచి నిర్మాణం, బిల్లుల చెల్లింపు వరకు ప్రతి దశలోనూ స్థానిక నేతల కనుసన్నల్లోనే ఇదంతా నడిచినట్లు తెలుస్తోంది. దీనిపై బాధితురాలు నారాయణపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో బ్యాంక్ రికార్డులు, ఖాతా వివరాలు పరిశీలించగా.. నిధుల విడుదలకు సంబంధించిన రికార్డులు కీలంగా మారాయి. నిర్మాణానికి సంబంధించిన ఫొటోలు, జియో ట్యాగింగ్, అధికారులు పరిశీలించడం వంటి అనేక పకడ్బందీ నిబంధనలు ఉన్నప్పటికీ.. ఒకరినొకరికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు మరొకరి పేరుతో ఎలా నిర్మిస్తారనే దానిపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ గోల్‌మాల్ వెనుక ఉన్న నిందితులను గుర్తించి పోలీసులు రిమాండ్‌కు తరలించగా ఈ మొత్తం కుంభకోణంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ముంపు బాధితులకు పరిహారం చెక్కుల పంపిణీ విశేషాలు

**వనపర్తి ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**



నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బండరావిపాకుల ముంపు బాధితులకు 125 మందికి రూ.8.33 కోట్ల పరిహారం చెక్కుల పంపిణీ
నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎదుల రిజర్వాయర్ లో భాగంగా బండరావిపాకుల ముంపు గ్రామం నిర్వాసితులకు పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.
ఈ సందర్భంగా 125 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.8.33 కోట్ల విలువైన పరిహారం చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడం తమ తొలి ప్రాధాన్యత అని తెలిపారు. బండరావిపాకుల ముంపు బాధితులకు నేడు పరిహారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ వ్యవధిలోనే ప్రభుత్వం స్పందించి పరిహారం విడుదల చేయడం అభినందనీయమని, ఇందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బండరావిపాకుల, కొంకలపల్లి ముంపు నిర్వాసితుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.67 కోట్ల పరిహారం విడుదల చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు. అందులో భాగంగా నేడు బండరావిపాకుల సంబంధించి 125 మంది లబ్ధిదారులకు రూ.8.33 కోట్ల చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. పరిహారం విడుదల ప్రక్రియలో కృషి చేసిన జిల్లా కలెక్టర్, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. మొత్తం 175 మందికి పరిహారం ఉండాల్సి ఉండగా, చనిపోయిన వారు, బ్యాంకు ఖాతాల సమస్యల వల్ల కొందరికి ఇప్పుడు చెక్కులు రాలేదని, వారికి త్వరలోనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముంపు పునరావాస గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. బండర్‌విపాకుల, కొంకలపల్లి, నాగరాల ఆర్‌అండ్‌ఆర్ గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో ఇళ్లు అవసరమైన ప్రతి అర్హ కుటుంబానికి ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గ్రామాల సమీపంలో అర ఎకరం భూమిని కేటాయించే అంశంపై అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పర్యాటక శాఖ ద్వారా సుమారు రూ.2 కోట్ల నిధులు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో ఇప్పటికే బోర్‌వెల్ సౌకర్యం, బీటీ రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న నీటి ట్యాంకుల నిర్మాణం తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించిన పరిహారం మొత్తాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా ఆర్థికంగా ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముంపు బాధితులకు పరిహారం అందజేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే అధికారులు, ఎమ్మెల్యే చొరవతో బండరావిపాకుల గ్రామం ముంపు బాధితులకు ప్రభుత్వం పరిహారం త్వరగా విడుదల చేసిందని తెలిపారు. పరిహారం ద్వారా ప్రజలు తమ జీవనోపాధిని మంచిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్, వైస్ చైర్మన్ సత్య శీలా రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు, సర్పంచ్ రాజు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ముంపు బాధితులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో వైద్యం మాటున నకిలీల దందా!

- **ఐదేళ్లలో బయటపడ్డ అక్రమ క్లినిక్‌ల బాగోతం**
- **పరిగిలో ఆరు క్లినిక్‌లు సీజ్.. పేదేముల్‌లో నకిలీ వైద్యుడి క్లినిక్‌పై డీసీఏ దాడి**
- **అనుమతులు లేకుండా బెడ్లు.. ఇష్టానుసారంగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు**
- **జిల్లాలో అసలు ఎన్ని క్లినిక్‌లు? ఎన్ని రిజిస్టర్డ్? ఎన్ని అనుమతులు లేకుండా?**

**వికారాబాద్ ఆగస్టు 28: (వుదయం బ్యూరో)**
వికారాబాద్ జిల్లాలో వైద్యం పేరుతో కొనసాగుతున్న ప్రైవేట్ క్లినిక్‌లు, ఫస్ట్‌ఎయిడ్ సెంటర్లు, చిన్న ఆసుపత్రులపై పూర్తి స్థాయి పర్యవేక్షణ అవసరమనే అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అర్హత లేని వ్యక్తులు వైద్యులుగా చలామణి అవుతూ రోగులకు చికిత్స అందించడం, అవసరమైన అనుమతులు లేకుండానే క్లినిక్‌లు నిర్వహించడం, మందుల లైసెన్స్ లేకుండా ఔషధాలను నిల్వ చేయడం వంటి అంశాలు అధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చాయి. జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో నమోదైన ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ సెంటర్లకు సంబంధించిన రేట్ చార్టులు ప్రచురించబడ్డాయి. అయితే జిల్లాలోని మొత్తం క్లినిక్‌ల సంఖ్య, వాటిలో ఎన్ని చట్టబద్ధంగా రిజిస్టర్ అయ్యాయి, ఎన్ని అనుమతులు లేకుండా నడుస్తున్నాయనే సమగ్ర సంఖ్యను బహిరంగంగా అందుబాటులో ఉన్న అధికారిక పేజీలో పేర్కొనలేదు.ఐదేళ్ల పరిశీలనలో 2024 సంవత్సరం కీలక మలుపుగా కనిపిస్తోంది. 2024 అక్టోబర్‌లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందాలు వికారాబాద్ జిల్లా పరిగి ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహించాయి. పరిగి పట్టణంలో ఆరు క్లినిక్‌లను సీజ్ చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. తనిఖీల్లో కొందరు వ్యక్తులు తగిన వైద్య విద్యార్హతలు లేకుండానే క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు, కొన్ని చోట్ల 8 నుంచి 10 బెడ్లు ఏర్పాటు చేసి రోగులకు చికిత్స అందిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి.అనుమతుల విషయంలోనూ తీవ్రమైన ప్రశ్నలు తలెత్తాయి. పరిగిలో తనిఖీ చేసిన ఐదు క్లినిక్‌లకు డీఎంహెచ్‌వో అనుమతి, ఫార్మసీ అనుమతి లేవని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ వెల్లడించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలోనూ నిబంధనలు పాటించలేదని, కొన్ని చోట్ల ఐవీ యాంటీబయాటిక్స్ ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు వార్తలు వెల్లడించాయి.
మరి జిల్లాలో అసలు ఎన్ని క్లినిక్‌లు ఉన్నాయి? దీనికి సమాధానం కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వద్ద ఉన్న Private Medical Care Establishments/Clinical Establishments రిజిస్టర్ కీలకం. 2024-25కు సంబంధించిన నమోదైన ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ సెంటర్ల రేట్ చార్టులను వికారాబాద్ జిల్లా అధికారిక వెబ్‌సైట్ ప్రచురించింది. కానీ అందులోని మొత్తం సంఖ్యను వెబ్‌పేజీ నేరుగా చూపించడం లేదు.క్లినిక్‌కు పర్మిషన్ అంటే ఏమిటి? తెలంగాణ చట్టం ప్రకారం ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ను రిజిస్ట్రేషన్ లేకుండా స్థాపించి నిర్వహించరాదనే నిబంధన ఉంది. కాబట్టి ఒక వ్యక్తికి వైద్య అర్హత ఉన్నా, అతను నిర్వహిస్తున్న క్లినిక్‌కు అవసరమైన చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్, ఇతర వర్తించే అనుమతులు లేకపోతే అది వేరే చట్టపరమైన సమస్య అవుతుంది.అందుకే జిల్లాలో ఇప్పుడు జరగాల్సింది ఒక్కటే.. సమగ్ర ఆడిట్. వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రతి ప్రైవేట్ క్లినిక్, ఫస్ట్‌ఎయిడ్ సెంటర్, నర్సింగ్ హోమ్, ఆసుపత్రి, డయాగ్నస్టిక్ సెంటర్ వివరాలను మండలాల వారీగా సేకరించి, వాటిలో ఎన్ని రిజిస్టర్డ్, ఎన్ని రిజిస్ట్రేషన్ పెండింగ్, ఎన్ని రద్దు, ఎన్ని సీజ్, ఎన్ని అనుమతులు లేకుండా కొనసాగుతున్నాయి అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలి.
అదేవిధంగా ప్రతి క్లినిక్‌లో పనిచేస్తున్న వైద్యుడి పేరు, అర్హత, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ నంబర్, క్లినిక్ రిజిస్ట్రేషన్ నంబర్, ఫార్మసీ లైసెన్స్, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ వంటి అంశాలను అధికారులు తనిఖీ చేయాలి.

**ఐదేళ్ల పరిశోధనలో బయటపడిన అసలు ప్రశ్న ఇదే:**
2024లో ఆరు క్లినిక్‌లు సీజ్ అయ్యాయి.. పేదేముల్‌లో నకిలీ వైద్యుడి వద్ద మందులు పట్టుబడ్డాయి.. 2025లోనూ వికారాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తులపై కేసులు నమోదయ్యాయి. మరి ఇప్పటికీ జిల్లాలో ఇలాంటి క్లినిక్‌లు ఎన్ని పనిచేస్తున్నాయి?
ఈ ప్రశ్నకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సమగ్రంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.



ప్రజల ప్రాణాలతో ముడిపడిన అంశంలో అనుమానాలు కాదు.. అధికారిక లెక్కలు కావాలి. నకిలీ క్లినిక్‌లపై అప్పుడప్పుడు దాడులు కాదు.. జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయి సర్వే కావాలి.
ఇది కేవలం వైద్య రంగం సమస్య కాదు.. వికారాబాద్ జిల్లా ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశం.
**ఎం. రవీందర్, సీనియర్ జర్నలిస్ట్**

## 19వ మహాపాదయాత్రకు భక్తులకు ఆహ్వానం

- **ఆగస్టు 30న పటాన్చెరు నుండి బొంతపల్లి వరకు మహాపాదయాత్ర**

**పటాన్చెరు (వుదయం):**
భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణ, లోక కళ్యాణం, విశ్వశాంతి మరియు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే మహత్తర లక్ష్యంతో వీరశైవ లింగాయత్ సేవా సమితి మరియు వీరశైవ లింగాయత్ మహాపాదయాత్ర కమిటీ - పటాన్చెరువు నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 19వ మహాపాదయాత్ర ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు భక్తిశ్రద్ధలతో జరగనుంది. ఈ మహాపాదయాత్ర పటాన్చెరులోని జేపీ కాలనీ రోడ్ నెం.1లో గల శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి ప్రారంభమై బొంతపల్లిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయం వరకు కొనసాగనుంది.వీరశైవ లింగాయత్ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు యువతలో ధార్మిక విలువలను పెంచడం, సమాజ ఐక్యతను బలోపేతం చేయడం మరియు లోక క్షేమం కోసం ప్రార్థనలు చేయడం ఈ మహాపాదయాత్ర ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. గత 18 సంవత్సరాలుగా నిరంతరాయంగా నిర్వహిస్తున్న ఈ మహాపాదయాత్రకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు, హిందూ బంధువులు, మహిళలు, యువకులు పాల్గొంటూ శివనామస్మరణతో పాదయాత్ర నిర్వహించడం విశేషమన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మహాపాదయాత్ర కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా సనాతన ధర్మ పరిరక్షణకు, సామాజిక ఐక్యతకు, మానవ విలువల పెంపొందనకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. భక్తులు పాదయాత్రలో పాల్గొని శివనామస్మరణ చేయడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు స్వామివారి అనుగ్రహాన్ని పొందగలరని తెలిపారు. దేశంలో శాంతి, ప్రజల సుఖసంతోషాలు, రైతాంగ సంక్షేమం, యువత అభివృద్ధి, కుటుంబ శ్రేయస్సు మరియు విశ్వమానవ కళ్యాణం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మహాపాదయాత్రలో పాల్గొనే భక్తుల కోసం తాగునీరు, అల్పాహారం, వైద్య సహాయం మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాదయాత్ర ముగింపు అనంతరం బొంతపల్లిలోని






శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించడం సాధ్యం కాకపోవడంతో ఈ ప్రకటననే తమ వ్యక్తిగత ఆహ్వానంగా స్వీకరించి, హిందూ బంధువులు, వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు, మహిళలు, యువత, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై 19వ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని వీరశైవ లింగాయత్ సేవా సమితి మరియు మహాపాదయాత్ర కమిటీ సభ్యులు మనః పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. భక్తుల భాగస్వామ్యంతో ఈ మహాపాదయాత్ర మరింత విజయవంతమై లోక కళ్యాణం, విశ్వశాంతి, ధర్మ పరిరక్షణ మరియు సమాజ శ్రేయస్సు అనే మహత్తర సంకల్పాలకు బలం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## నానో ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

- **కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 27 (వుదయం బ్యూరో):**
రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, నానో ఎరువుల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ ఐడీఓసీ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ సహకారంతో నానో యూరియా, నానో డీఏపీ, ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నానో యూరియా, నానో డీఏపీ ప్రయోజనాలు, వినియోగ విధానంపై రైతులకు శాస్త్రీయంగా అవగాహన కల్పించాలన్నారు. ఎరువులను సమతుల్యంగా వాడేలా సూచించాలన్నారు. రైతు బీమా పథకంపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించి, బీమా మొత్తం త్వరితగతిన అందేలా చూడాలన్నారు.అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చూడాలని, ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్ ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, కోరమాండల్ జోనల్ మేనేజర్ సంతోష్ రెడ్డి, ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన పిలుపు



- **జేఏసీ ఆందోళనకు మద్దతు**

**నారాయణపేట, ఆగస్టు27 (వుదయం ప్రతినిధి):**
నారాయణపేటలో గురువారం ఉద్యోగ జే ఏ సి నిరసన కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణ పేట జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఉద్యోగులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ జి ఓ 25ను సవరించాలనీ,జి ఓ 190ను అమలు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. న్యాయమైన హక్కులకు సంబంధించినవేనని, ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గవినోళ్ల శ్రీనివాస్ కోరారు.ఉద్యోగుల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటా నికి తెలంగాణ రక్షణ సేన పార్టీ అండగా నిలుస్తుందని ఉద్యోగుల ఉద్యమంలో కలిసి ముందుకు సాగుతా మని ఆయన స్పష్టం చేశారుఈ సమావేశం లో టి ఆర్ ఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె బండనరసింహులు,నాయకులు నర్సాపురం చిన్నలాలప్ప, విట్లపురం నరసప్ప ,ఉల్లి గుండం మహేష్‌సోషల్ ఆక్టివిటీస్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లూ..
## పాఠశాలలను పర్యవేక్షిస్తున్నారా?

- **పదేపదే సమీక్షలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఫలితాలేవీ?**
- **6 వేల మంది విద్యార్థుల నమోదు ఇంకా ఎందుకు పెరగలేదు?**
- **87 ఎఫ్‌ఎల్‌ఎన్ పాఠశాలల్లో అభ్యసన ఫలితాలపై పర్యవేక్షణ ఏది?**
- **ఉపాధ్యాయుల పనితీరుపై నిఘా పెట్టేది ఎవరు?**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల ఆగస్టు 27 (వుదయం బ్యూరో)**



జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యాశాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా తరచుగా పర్యవేక్షించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో ఎంతమేరకు పర్యటిస్తున్నారు? పాఠశాలల వాస్తవ పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**6 వేల మంది విద్యార్థులు ఇంకా ఎందుకు చేరలేదు?**
జిల్లాలో సుమారు 6 వేల మంది విద్యార్థులను ఇంకా పాఠశాలల్లో చేర్పించాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల నమోదు పెంచాలని పలుమార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో నమోదు జరగకపోవడానికి కారణమేంటి? ప్రతి గ్రామం, ప్రతి పాఠశాల పరిధిలో డ్రాప్‌అవుట్లు, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే బాధ్యతను ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు ఎంతవరకు నిర్వర్తిస్తున్నారు? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**87 ఎఫ్‌ఎల్‌ఎన్ పాఠశాలల్లో పరిస్థితి ఏంటి?**
జిల్లాలోని 87 ఎఫ్‌ఎల్‌ఎన్ కాంపొనెంట్ పాఠశాలల్లో విద్యార్థుల వారీగా అభ్యసన ఫలితాలను నమోదు చేసి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. బేస్‌లైన్ అసెస్‌మెంట్‌లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి రెమిడియల్, అదనపు తరగతులు నిర్వహిస్తున్నారా? మూడు నెలల కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తున్నారా? అన్నది ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు సమాధానం చెప్పాల్సిన అంశంగా మారింది.

**ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షిస్తున్నారా?**
ఉపాధ్యాయుల పనితీరు రాబోయే రోజుల్లో గణనీయంగా మెరుగుపడాలని, లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే ఉపాధ్యాయుల పనితీరులో లోపాలు ఉంటే వాటిని గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లదే. మరి ఇప్పటివరకు ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం, హాజరు, విద్యార్థుల ఫలితాలపై ఎంతమేరకు పర్యవేక్షణ జరిగింది? కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో ఇకనైనా ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, పాఠశాలల పనితీరును మెరుగుపరిచి, విద్యార్థుల నమోదు మరియు అభ్యసన ఫలితాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటారా? లేదా ఆదేశాలు సమీక్షలకే పరిమితమవుతాయా? వేచి చూడాల్సిందే.



# ఓటరు జాబితా ప్రత్యేక అవగాహన సభ

- **"ఫారాలు 6, 7 & 8 పై ప్రజలకు మార్గదర్శనం"**

**కోహీర్ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి ):**
భారత ఎన్నికల సంఘం (ECI) సూచనల మేరకు కోహీర్ పురపాలక సంఘం పరిధిలోని 38జహీరాబాద్ (SC) నియోజకవర్గంలో ఓటరు జాబితా సవరణ మరియు నమోదుపై ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఓటరు నమోదు, మార్పులు మరియు చేర్పులకు సంబంధించిన వివిధ ఫారాలపై అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు. ఓటరు జాబితా పారదర్శకత కోసం క్రింది ఫారాలను ఉపయోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎం అశోక్ తెలిపారు ఫారమ్ 6 (కొత్త ఓటరు నమోదు): 18 సంవత్సరాలు నిండిన అర్హులైన పౌరులు మరియు కొత్తగా ఈ నియోజకవర్గానికి మారిన వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి దీనిని ఉపయోగించాలి. అన్నారు ఫారమ్ 7 (పేర్ల తొలగింపు): మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారిన వారి పేర్లు తొలగించడం మరియు అనర్హులైన వారి పేర్లపై అభ్యంతరాలు తెలపడానికి ఈ ఫారమ్ కేటాయించారు.అన్నారు ఫారమ్ 8 (వివరాల సవరణ & చిరునామా మార్పు): పేరు, వయస్సు, లింగం, ఫోటో సవరణలతో పాటు నియోజకవర్గం లోపల లేదా బయట చిరునామా మార్చడానికి మరియు డూప్లికేట్ ఓటరు గుర్తింపు కార్డు (EPIC) పొందేందుకు దీనిని సమర్పించాలి.అలాగే అర్హులైన పౌరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శశిధర్ వైస్ చైర్మన్ అన్వర్ జావీద్ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి విశిష్టత



- **వివరించిన వేద పండితులు ప్రసన్న ఆంజనేయ శర్మ.....**

**వుదయం న్యూస్, శివ్వంపేట ఆగస్ట్ 27:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టుక్ల పరిధిలో చుట్టూరా ఎత్తైన కొండలు పక్కనే చెలేర్లు దట్టమైన పచ్చటి అడవి పక్షుల కిలకిలల మధ్య స్వయంభుగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి చాకరిమెట్ల దేవస్థానం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రసన్న ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో నేడు శ్రావణమాసం పురస్కరించుకొని భగవానుడు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేపు రక్షాబంధన్ అంటే రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెలి అనుబంధానికి ఉదాహరణ తోబుట్టువుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ గురించిన ప్రస్తావన మన పురాణేతిహాసాల్లో కూడా ఉంది. వ్యాస మహర్షి రచించిన మహాభారతం ప్రకారం శిశుపాలుని శిక్షించే క్రమంలో శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రాన్ని ప్రయోగిస్తాడు. ఈ క్రమంలో శ్రీకృష్ణుని చూపుడు వేలుకు గాయమై రక్తం ధారగా కారుతుంది. అది చూసిన ద్రౌపది వెంటనే తాను ధరించిన పట్టు చీర కొంగును చింపి కృష్ణుని గాయానికి కట్టు కడుతుంది. ద్రౌపది అభిమానంతో చేసిన ఈ పనికి శ్రీకృష్ణుడు తాను ఎల్లవేళలా ద్రౌపదికి అండగా ఉంటానని మాట ఇస్తాడు. ఇచ్చిన మాట ప్రకారం ద్రౌపది ఇచ్చిన చిన్న చీర ముక్క ప్రతిఫలంగా నిండు సభలో ద్రౌపది వస్త్రాపహరణం జరుగుతున్న సమయంలో ఆమెకు అనేక చీరలు ఇచ్చి ఆమె అభిమానాన్ని కాపాడుతాడు. ఆనాటి నుంచి అన్నా చెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా చేతికి నూలు వస్త్రం కానీ దారం కానీ రక్షగా కట్టడం సంప్రదాయంగా మారింది. అదే రాఖీ అని ఆయన చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పండితులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతను పెంచుతుంది



- **ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 27 (వుదయం బ్యూరో):**
పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు.జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకట్ నారాయణ ఏఆర్ఎస్ఐ గా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ స్వయంగా స్టార్స్ అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతి కేవలం ఉన్నత స్థానం కాదని, బాధ్యతలు పెరిగాయని గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేసి ప్రజల విశ్వాసం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాఘవరావు, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నయ్య కుటుంబానికి సోమిరెడ్డి భరోసా.. రూ.10 వేల సాయం

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (ఆగస్టు 27):**
రామచంద్రపురం మండలం తెల్లాపూర్ డివిజన్ కేసీఆర్ నగర్ ఫేజ్ -02లోని 73వ బ్లాక్‌కు చెందిన ఇప్పా కన్నయ్య అనారోగ్యంతో మృతి చెందిన, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి మానవతా దృక్పథంతో కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.



కార్యక్రమంలో కేసీఆర్ నగర్ ఫేజ్ -02 బీఆర్ఎస్ నాయకులు బీరాధర్ ఆంజనేయులు, మల్లేష్ యాదవ్, మణి, మహేష్, సుధాకర్, సిరాజ్, జాహింగీర్, నూర్, కృష్ణ, శివ, సాయి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణకు అవకాశం

- **సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**కోహీర్ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి )**
తెలంగాణలో ఓటర్ల జాబితా "ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)" ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఇప్పటికే ఆగస్టు 17న ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాను ప్రచురించారు. జాబితాలో పేర్ల నమోదు, తప్పుల సవరణ, మరియు తొలగింపుల కోసం ప్రస్తుతం అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అభ్యంతరాలు, సవరణల స్వీకరణకు సెప్టెంబర్ 16, 2026.అక్టోబర్ 19, 2026.అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత, లేదా ఇంతవరకు ఓటరుగా నమోదు చేసుకోని పౌరులు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ఈ ఫారమ్ ఉపయోగించాలి. ఫారమ్7 (పేరు తొలగింపు / మరణించిన వారు, వేరే ప్రాంతాలకు నివాసం మారిన వారు లేదా నకిలీ ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించేందుకు దీనిని సమర్పించాలి.ఫారమ్8 (సవరణలు & వివరాల ఓటరు గుర్తింపు కార్డులో పేరు, ఫోటో, చిరునామా, మొబైల్ నంబర్ వంటి వివరాల్లో మార్పులు లేదా తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి ఈ ఫారమ్ నింపాలి.అర్హులైన పౌరులు తమ ప్రాంతీయ బూత్ స్థాయి అధికారి (BLO), AERO లేదా ERO లను నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలనుకునే వారు voters.eci.gov.in లేదా eci.gov.in వెబ్‌సైట్‌లను సందర్శించవచ్చు.మరింత సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం పనిదినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల మధ్య 1950 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని ఎన్నికల అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 16వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో, అర్హులైన పౌరులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. పైడిగుమ్మల్ నిరహించన ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కొత్తూర్ శ్రీకాంత్. మాజీ ఎంపీటీసీ బి జ్ఞానారత్నం. ఉప. సర్పంచ్. కాపోడా ఆశమ్మ వార్డ్ సభ్యులు. గడిసిగాపురం. శ్రీనివాస్. బి ఎల్ ఓ. జి పి ఓ ఖదీర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రక్షాబంధన్ ప్రాముఖ్యత

- **వివరించిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....**

**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 27....**
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ రక్షాబంధన్ ప్రాముఖ్యత గురించి ఆయన ఇలా వివరించారు.భాగవత పురాణం మరియు విష్ణు పురాణం ప్రకారం, విష్ణుమూర్తి రాక్షస రాజు బలి నుండి మూడు లోకాలను జయించినప్పుడు, ఆ రాక్షస రాజు తనతో పాటు రాజభవనంలో ఉండమని ఆయనను కోరాడు. భగవానుడు ఆ అభ్యర్థనను అంగీకరించి, ఆ రాక్షస రాజుతో కలిసి జీవించడం ప్రారంభించాడు. అయితే, విష్ణుమూర్తి భార్య అయిన లక్ష్మీదేవి తన స్వస్థలమైన వైకుంఠానికి తిరిగి వెళ్లాలని కోరుకుంది. అందువల్ల, ఆమె రాక్షస రాజు బలి మణికట్టుకు రాఖీ కట్టి అతడిని సోదరుడిగా చేసుకుంది. ప్రతిఫలంగా ఏమి ఇవ్వమని అడగ్గా, లక్ష్మీదేవి తన భర్తను ఆ వ్రతం నుండి విడిపించి వైకుంఠానికి తిరిగి వెళ్లనివ్వమని బలిని కోరింది. బలి ఆ అభ్యర్థనకు అంగీకరించడంతో, విష్ణుమూర్తి తన భార్య లక్ష్మీదేవితో కలిసి తన స్థానానికి తిరిగి వచ్చాడు.
సంతోషీ మాత గణేశుని ఇద్దరు కుమారులైన శుభ, లాభ్లకు సోదరి లేదని వారు నిరాశ చెందారని చెబుతారు. వారు తమ తండ్రిని ఒక సోదరిని ప్రసాదించమని కోరారు. చివరకు నారద మహర్షి జోక్యంతో ఆయన తండ్రి వారికి సోదరిని ఇచ్చి సంతోషపరిచారు. ఈ విధంగా గణేశుడు దివ్య జ్వాలల ద్వారా సంతోషీ మాతను సృష్టించాడు మరియు రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఆ ఇద్దరు కుమారులు తమ సోదరిని పొందారూ అని ఆయన చక్కగా వివరించారు.



# పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిన్ను నాయక్

**నాగర్ కర్నూల్, ఆగస్టు 27 (వుదయం బ్యూరో):**
నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా హెడ్ కానిస్టేబుల్ కె.చిన్ను నాయక్, ఉపాధ్యక్షుడిగా సీఐ వై. అశోక్ రెడ్డి ఎన్నికయ్యారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. విజయం సాధించిన సభ్యులు ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.
**ఎస్పీ మాట్లాడుతూ.. అసోసియేషన్ సిబ్బంది సంక్షేమానికి వారధిగా పనిచేయాలని సూచించారు.**
నూతన కార్యవర్గం: ఎం.రాములు, కార్యదర్శి జి.మాధవరెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎం.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.రాములు, ట్రెజరర్ జి.శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రవివర్మ, నాగరాజు, శారద, శ్రీనయ్య, కిషోర్ రెడ్డి, హరిలాల్.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ శంకర్,ఏవో కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ బిల్లులు చెల్లించండి

- **కనెక్షన్ కట్ నుంచి తప్పించుకోండి..**

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (ఆగస్టు 27):**
రామచంద్రపురం మండలం కొల్లూర్ 2BHKలోని బ్లాక్ 1 నుంచి 117 వరకు ఉన్న విద్యుత్ వినియోగదారులు తమ బకాయి విద్యుత్ బిల్లులను వెంటనే చెల్లించాలని TGSPDCL అధికారులు సూచించారు. వ్యక్తిగత ఫ్లాట్ల విద్యుత్ సర్వీసులతో పాటు కామన్ సర్వీస్ కనెక్షన్లకు సంబంధించిన బిల్లులు కూడా పలువురు వినియోగదారులు చెల్లించాల్సి ఉందని ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే పలుమార్లు రిమైండర్లు, నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయిలు చెల్లించని వినియోగదారులు తక్షణమే బిల్లులు చెల్లించాలని అధికారులు సూచించారు. బకాయిలు చెల్లించకపోతే ఎలాంటి తదుపరి నోటీసు లేకుండానే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం కొల్లూర్ సబ్‌స్టేషన్‌లో బిల్ కలెక్షన్ కౌంటర్ అందుబాటులో ఉందని, వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని బకాయిలను వెంటనే చెల్లించాలని అధికారులు కోరారు.




# పిల్లుట్ల గ్రామానికి 200 ఎల్ ఈ డి లైట్లు

- **మంత్రికి కృతజ్ఞతలు చెప్పిన సర్పంచ్ మురళి గౌడ్....**

**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 27....**
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ 200 ఎల్ ఈ డి లైట్లు అందజేశారు . గ్రామ అభివృద్ధి లో భాగంగా పిలుట్ల గ్రామా సర్పంచి బుర్ర మురళి గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాలను కలిసి పిలుట్ల గ్రామానికి ఎల్ ఈడి లైట్లు కావాలని కోరగా. మంత్రి దామోదర్ రాజనర్సింహ వెంటనే స్పందించి పిల్లుట్ల గ్రామానికి 200 ఎల్ ఈడి లైట్లు అందించారు.యువ నాయకుడు బొమ్మిడాల శంకర్ విరుపాక్ష ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చెరువుతో 200 ఎల్ ఈడీ లైట్లు అందించడం జరిగింది. పిలుట్ల గ్రామానికి 200 ఎల్ ఈడీ లైట్లు అందియ్యడానికి సహకరించిన వారికి . పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్. పిల్లుట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం. ఉప సర్పంచ్ గొల్ల స్వామి. పిల్లుట్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- **మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి**

**కోహెడ ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి)**
ప్రముఖ వ్యాపారవేత్త, బీజేపీ సీనియర్ నాయకులు మ్యాకల రజనీకాంత్ రెడ్డి కుమార్తె శ్రావణి & సాయి గణేష్ వివాహ వేడుకకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. వివాహ వేడుకలో పాల్గొన్న వారు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకకు హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిలను రజనీకాంత్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన జీవితంలో అడుగుపెడుతున్న వధూవరులకు పెద్దల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారి కుటుంబ జీవితం ఆనందంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.ఈ వివాహ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజ్ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్, ఇట్టిరెడ్డి నరసింహారెడ్డి, కర్ర రవీందర్, ఎండి రఫీ, గోరిట్యాల లక్ష్మణ్, వేల్పుల వెంకటస్వామి, దొమ్మట జగన్ రెడ్డి,పాము శ్రీకాంత్, కరివేదా చెంద్ర రెడ్డి,తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుక సందర్భంగా రాజకీయ, వ్యాపార, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మ్యాకల రజనీకాంత్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు వారి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, నాయకులు మరియు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మనోజ్‌కు రజత పతకం

**ఎర్రవల్లి ఆగస్టు 27 (వుదయం కరస్పాండెంట్)**
ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి టి. మనోజ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించాడు. హనుమకొండ లోని జె.ఎన్. స్టేడియం లో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 26, 27 తేదీల్లో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్14 విభాగంలో మనోజ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ వీర గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శివకుమార్ మనోజ్‌ను అభినందించారు. అతని అంకితభావం, కృషి, క్రీడాస్ఫూర్తి పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. మనోజ్ విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, అశోక్, రమేష్‌లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీస్తూ, వారికి అవసరమైన శిక్షణ అందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను ప్రశంసించింది.





# తప్పుల్లేని ఓటర్ జాబితా రూపకల్పనే ఎస్ఐఆర్ లక్ష్యం

- **కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**

**పెద్దకొత్తపల్లి, ఆగస్టు 27 (వుదయం ప్రతినిధి):**
తప్పుల్లేని ఓటర్ జాబితా రూపకల్పనే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అన్నారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలని స్పష్టం చేశారు.గురువారం మండలంలోని వెన్నిచర్ల గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లతో నిర్వహించిన హియరింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. బీఎల్వోలు నిర్వహిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించి, ఒక ఓటర్ వివరాలను యాప్ లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమైన పత్రమని, అర్హుల పేర్లన్నీ ఉండేలా, నమోదైన వివరాలు ఖచ్చితంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరుకు వాదన వినిపించే అవకాశం ఇచ్చి, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హుల పేరు తొలగకూడదని, తప్పుడు నమోదులు కొనసాగకూడదని స్పష్టం చేశారు.వెన్నిచర్లలో మూడు పోలింగ్ కేంద్రాల పరిధిలో 3010 మంది ఓటర్లు ఉండగా కేవలం 43 మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామంలో మంచి చెరువు ఉందని, మీ సేవ కేంద్రాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, తహసిల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్, బీఎల్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మహ్మద్‌షాపూర్‌లో నూతన రేషన్ కార్డుల పంపిణీ



**దౌల్తాబాద్, ఆగస్టు 27 (వుదయం):**
దౌల్తాబాద్ మండల పరిధిలోని మహ్మద్‌షాపూర్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంధం ముత్యాల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాఖి పండుగ బంధాలకు సూచిక

- **వేద పండితులు మహర్షి శాస్త్రుల వామన శర్మ**

**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 27**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ప్రజలకు వేద పండితులు మహర్షి గురుదేవులు శాస్తుల వామన శర్మ నేడు జరుపుకునే రాఖీ పౌర్ణమి గురించి ఆయన ఇలా వివరించారు. ఉదాహరణగా ఇంద్రుడు - సచీ దేవి భవిష్య పురాణ ప్రకారం వృత్రాసురుడి చేతిలో ఓటమిని ఎదుర్కొంటున్నప్పుడు, దేవతల రాజు అయిన ఇంద్రుడికి శత్రువుల (రాక్షసుల) నుండి రక్షణగా రాఖీ ధరించమని దేవ గురువైన బృహస్పతి సలహా ఇచ్చాడు. దానికి అనుగుణంగా, ఇంద్రుని భార్య అయిన సచీ దేవి ఇంద్రునికి రాఖీ కట్టింది.ఒక పౌరాణిక కథనం ప్రకారం, రాఖీ పండుగను సముద్ర దేవుడైన వరుణుడిని పూజించడానికి ఉద్దేశించారు. అందువల్ల, ఈ పండుగలో వరుణుడికి కొబ్బరికాయలు సమర్పించడం, ఆచారబద్ధంగా స్నానం చేయడం మరియు సముద్ర తీరాల్లో జాతరలు జరుపుకోవడం వంటివి ఉంటాయి. సాధారణంగా జాలర్లు సముద్ర దేవుడైన వరుణుడికి కొబ్బరికాయ మరియు రాఖీని సమర్పిస్తారు ఈ పండుగను నారియల్ పూర్ణిమ అని పిలుస్తారు అని చక్కగా వివరించారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ




- **ప్రధానోపాధ్యాయురాలు భారతి**

**నారాయణపేట ఆగస్టు27 (వుదయం ప్రతినిధి):**
అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని జాజాపూర్ జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జాజాపూర్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థినులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నీవు నాకు రక్ష నాకు నీవు రక్ష మనమందరము దేశానికి రక్ష నిదానంతో విద్యార్థులు ఆనందంగా ఒకరికొకరు రాఖీలు రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా కట్టుకున్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాకేష్ పాఠశాలప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించే వారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ, మధుసూదన్ ,భాను ప్రకాష్, నరసింహ ,ప్రతాప్ ,నర్సింలు, రఘురాంరెడ్డి, నిర్మల ,శ్రీదేవి ,శశిరేఖ ,మంగళ, సంగీత , గ్రామ ఉప సర్పంచ్ లక్ష్మణ్ , సురేష్ ,బుద్ధి శ్రీనివాస్ ,చంద్రమోహన్, ఆలుగడ్డ రవి ,శ్రీధర్, లక్ష్మణ్ రవి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## మార్కెట్‌లో రెండు రకాల పనీర్‌లు ఉంటాయని తెలుసా..

భారతీయ వంటకాల్లో పనీర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రోటీన్‌తోపాటు కాల్షియం వంటి పోషకాలను అందించే పనీర్‌ను చాలామంది క్రమం తప్పకుండా తీసుకుంటారు. అయితే మార్కెట్‌లో ఫ్రెష్ పనీర్‌కు ప్రత్యామ్నాయంగా అనలాగ్ పనీర్ కూడా లభిస్తోంది. రెండూ చూడడానికి, రుచి, ఆకృతిలో దాదాపు ఒకేలా కనిపించినప్పటికీ, వాటి తయారీ విధానం, పోషక విలువలు, ఆరోగ్యంపై ప్రభావంలో గణనీయమైన తేడాలు ఉంటాయి. అందువల్ల పనీర్ కొనుగోలు చేసేటప్పుడు అది నిజమైన పాలతో తయారైనదా లేదా అనలాగ్ పనీరా అనే విషయాన్ని తెలుసుకోవడం ముఖ్యం. సాధారణంగా ఫ్రెష్ పనీర్‌ను ఆవు పాలతో తయారు చేస్తారు. దీనికి విరుద్ధంగా అనలాగ్ పనీర్‌లో కూరగాయల కొవ్వులు, వెజిటబుల్ ఆయిల్స్, పాలు లేదా పాల పదార్థాలు, స్టార్చ్‌లు, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు, ఇతర యాడిటివ్స్ వంటి పదార్థాలను ఉపయోగించి పనీర్‌లా కనిపించేలా తయారు చేస్తారు. తయారీదారుని బట్టి ఉపయోగించే పదార్థాల పరిమాణం మారుతుంది. అందువల్ల అనలాగ్ పనీర్‌కు ఒకే విధమైన స్థిరమైన పోషక విలువ ఉండదు. భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) ప్రకారం 100 గ్రాముల ఫ్రెష్ పనీర్‌లో సుమారు 265 కేలరీలు, 18.3 గ్రాముల ప్రోటీన్, 20.8 గ్రాముల కొవ్వు, 1.2 గ్రాముల కార్బొహైడ్రేట్లు ఉంటాయి. అలాగే సుమారు 480 మిల్లీగ్రాముల కాల్షియం, 290 మిల్లీగ్రాముల ఫాస్ఫరస్, 0.2 మిల్లీగ్రాముల ఐరన్, 22 మిల్లీగ్రాముల సోడియం, 0.8 మిల్లీగ్రాముల జింక్ లభిస్తాయి. అనలాగ్ పనీర్‌లో మాత్రం తయారీ విధానాన్ని బట్టి పోషక విలువలు మారుతాయి. అందుబాటులో ఉన్న అంచనాల ప్రకారం 100 గ్రాముల అనలాగ్ పనీర్‌లో సుమారు 250 నుంచి 320 కేలరీలు, 6 నుంచి 15 గ్రాముల ప్రోటీన్, 18 నుంచి 25 గ్రాముల కొవ్వు, 5 నుంచి 15 గ్రాముల కార్బొహైడ్రేట్లు, 100 నుంచి 400 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటాయి. అంటే ఫ్రెష్ పనీర్‌తో పోలిస్తే అనలాగ్ పనీర్‌లో ప్రోటీన్ పరిమాణం తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. ఫ్రెష్ పనీర్ తయారీ ప్రక్రియ తక్కువగా ప్రాసెస్ చేసిందిగా ఉండటంతో కేసిన్, వెయ్ వంటి పాల ప్రోటీన్లు అందుతాయి. అందువల్ల ప్రోటీన్ అవసరం ఉన్నవారికి ఫ్రెష్ పనీర్ మెరుగైన ఎంపికగా ఉంటుంది. తక్కువ పరిమాణంలో తీసుకున్నా ప్రోటీన్ కారణంగా ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంలో కూడా ఇది సహాయపడుతుంది. అనలాగ్ పనీర్ తక్కువ ధర, ఒకే విధమైన ఆకృతి, ఎక్కువ కాలం నిల్వ ఉండే లక్షణాల కారణంగా మార్కెట్‌లో ఉపయోగంలో ఉంది. అయితే ఇందులో ఎక్కువగా ప్రాసెస్ చేసిన పదార్థాలు ఉండే అవకాశం ఉండటంతో ఫ్రెష్ పనీర్‌తో పోలిస్తే పోషక విలువ తక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ప్రోటీన్ సాంద్రత తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అనలాగ్ పనీర్‌ను తరచూ తీసుకోవడం వల్ల కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. తయారీ విధానాన్ని బట్టి ఇందులో సోడియం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలు జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అలాగే సూక్ష్మపోషకాల సాంద్రత తక్కువగా ఉండటం వల్ల ఇది పోషకపరంగా ఫ్రెష్ పనీర్ కంటే తక్కువ స్థాయిలో ఉంటుంది. ప్రోటీన్ తక్కువగా ఉంటే కడుపు నిండిన భావన కూడా తగ్గి, ఎక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. అనలాగ్ పనీర్‌ను గుర్తించడానికి ముందుగా ప్యాకెట్‌పై ఉన్న పదార్థాల జాబితాను పరిశీలించాలి.

## గాలితోపాటు రక్తంలో మార్పులు!

వాతావరణంలో ఏటికేడూ కార్బన్ డయాక్సైడ్ పరిమాణం పెరుగుతున్నది. అయితే ఇది రక్తంలోనూ మార్పులకు కారణమవుతున్నదా... అన్న ప్రశ్నను లేవనెత్తుతున్నది తాజా పరిశోధన. ఇందులో భాగంగా, అమెరికా ప్రజల రెండు దశాబ్దాల ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించిన



శాస్త్రవేత్తలు, రక్తంలోని కొన్ని ముఖ్యమైన పదార్థాల స్థాయుల్లో కాలక్రమేణా మార్పులను గుర్తించారు. ఈ అధ్యయనాన్ని ఆస్ట్రేలియాలోని కిడ్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కర్టిన్ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియన్ నేషనల్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు నిర్వహించారు. అమెరికా జాతీయ ఆరోగ్య–పోషకాహార పరీక్షల సమాచారాన్ని ఉపయోగించి, 1999 నుంచి 2020 వరకు ప్రతి రెండేండ్లకు సుమారు 7,000 మందికి రక్త పరీక్షలు నిర్వహించి సమాచారాన్ని విశ్లేషించారు. ఈ ఫలితాల్లో రక్తంలో బైకార్బొనేట్ స్థాయి పెరిగినట్టుగా గుర్తించారు. 1999తో పోలిస్తే 2019–20 నాటికి దాని సగటు స్థాయి సుమారు ఏడు శాతం పెరిగిందట. అదే సమయంలో రక్తంలోని క్యాల్షియం దాదాపు రెండు శాతం, ఫాస్ఫరస్ సుమారు ఏడు శాతం తగ్గినట్లు పరిశోధకులు లెక్కగట్టారు. ఈ మార్పులు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ పెరుగుదలతో సమాంతరంగా సాగినట్లు విశ్లేషణలో తేలింది. శరీరం రక్తంలోని ఆమ్ల–క్షార సమతుల్యతను చాలా జాగ్రత్తగా నియంత్రిస్తుంది. కార్బన్ డయాక్సైడ్ పెరిగినప్పుడు దాన్ని సమతుల్యం చేయడంలో బైకార్బొనేట్ కీలక పాత్ర పోషిస్తుంది. పరిశోధకుల అంచనా ప్రకారం ప్రస్తుత ధోరణి ఇలాగే కొనసాగితే, రక్తంలోని బైకార్బొనేట్ స్థాయి కొన్ని దశాబ్దాల్లో ఆరోగ్యకరమైన వ్యక్తికి ఉండవలసిన దానిలో గరిష్ఠ పరిమితికి చేరువయ్యే అవకాశం ఉంది. అలాగే క్యాల్షియం, ఫాస్ఫరస్‌లు అతి తక్కువ స్థాయికి పడిపోయే ప్రమాదం కనిపిస్తున్నదట. కాబట్టి వాతావరణ మార్పు ప్రభావం ఉష్ణోగ్రతల్లోనే కాదు... శరీరంలోనూ ప్రతిబింబించే అవకాశం ఉందా? అన్న కొత్త ప్రశ్నను ఈ పరిశోధన మన ముందు ఉంచుతున్నది.+++++

## మంచి చేసే ఇంటి కషాయం



ఆధునిక జీవనశైలి, మారిన ఆహారపు అలవాట్ల వల్ల చాలామంది అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో యూరిక్ యాసిడ్ సమస్య ఒకటి. ఇది మితిమీరితే కీళ్ల నొప్పులు, వాపులు రావడమే కాకుండా భవిష్యత్తులో గౌట్ వ్యాధికి దారితీసే ప్రమాదముంది. మరి ఈ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు ఇంగ్లిష్ మందుల కంటే మన వంటింట్లోని సహజ మూలికలే అద్భుతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా ప్రతిరోజూ మన కూరల్లో వాడే కొత్తిమీర యూరిక్ యాసిడ్ స్థాయులను తగ్గించడంలో ఒక సంజీవనిలా తోడ్పడుతుంది. దీనితో తయారుచేసే కషాయం యూరిక్ యాసిడ్‌ను ఎలా నివారిస్తుందో తెలుసుకుందాం.. ప్యూరిన్లు ఎకువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకున్నప్పుడు రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయులు వేగంగా పెరిగి కీళ్లలో స్పటికాల రూపంలో చేరి తీవ్రమైన నొప్పులు, వాపులు, గౌట్ సమస్యకు దారితీస్తాయి. అలాంటి సమయంలో కొత్తిమీర లేదా ధనియాల కషాయం యూరిక్ యాసిడ్ స్థాయులను తగ్గించడంలో ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. కొత్తిమీరలో ఉండే డైయూరిటిక్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, విటమిన్ సి, కె, ఫ్లేవనాయిడ్లు శరీరంలోని టాక్సిన్లను సమర్థంగా తొలగించి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. కొత్తిమీర కషాయం ఒక సహజమైన డయూరిటిక్ ఏజెంట్‌గా పనిచేసి మూత్రవిసర్జన ప్రమాణాన్ని పెంచుతుంది. తద్వారా రక్తంలో పేరుకుపోయిన అధిక యూరిక్ యాసిడ్ మూత్రం ద్వారా సులభంగా బయటికి పోతుంది. ఇది మూత్రపిండాలపై పడే భారాన్ని తగ్గించి వడపోత సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా కీళ్లలో కలిగే మంట, వాపులను తగ్గించడంలో ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీలక పాత్ర పోషిస్తాయి. కషాయం తయారు చేయడానికి.. తాజా కొత్తిమీర లేదా ఒక స్పూన్ ధనియాలు శుభ్రంగా కడిగి ఒక గ్లాస్ నీటిలో వేసి బాగా మరిగించాలి. మరిగిన నీటిని వడకట్టి గోరువెచ్చగా తీసుకోవాలి. ఈ కషాయాన్ని ప్రతిరోజూ ఉదయం పరగడుపున తాగడం వల్ల శరీరానికి గరిష్ఠ ప్రయోజనాలు చేకూరుతాయి. ఇలా వారానికి 4 నుంచి 5 రోజులు చేయడం వల్ల శరీరంలోని యూరిక్ యాసిడ్ తగ్గుముఖం పడుతుంది. అంతేకాకుండా జీర్ణక్రియ మెరుగవుతుంది. కడుపులో గ్యాస్, ఉబ్బరం సమస్యలను తగ్గిస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. దయాబెటిస్ బాధితుల్లో రక్తంలో చకెర స్థాయులను నియంత్రించడంలో కొత్తిమీరలోని ప్రత్యేక మూలకాలు ఉపయోగపడతాయి. అలాగే చర్మ సమస్యలు ఉన్నవారికి రక్తాన్ని శుభ్రపరిచి సహజమైన కాంతిని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపి రోగనిరోధకశక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. అయితే ఈ కషాయం మంచి హెర్బల్ రెమిడీగా పని చేసినప్పటికీ ఇది పూర్తిస్థాయి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. బీపీ, షుగర్ మందులు వాడుతున్న వాళ్లు వైద్యుడి సలహా తర్వాతే దీనిని తీసుకోవాలి.

## బాడీ లోషన్ రాస్తున్నారా..?

ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మం పైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారు తుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలామంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అలాగే వీటిని ఉపయోగించే



క్రమంలోనూ పలు జాగ్రత్తలు పాటించాలంటున్నారు. అప్పుడే ఫలితం ఉంటుందని చెబుతున్నారు.

ముఖానికి లేదా చర్మానికి క్రీమ్‌లు, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముందు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్త పడచ్చు. క్రీమ్ లేదా బాడీ లోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మంపై తేమ ఎక్కువగా ఉండడం వల్ల లోషన్ రాసుకుంటే మంచి ఫలితం ఉంటుందట.

అలాగే స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీ లోషన్ రాసుకోవాలి. లేదంటే నీటిలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుందట. పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంతరించుకోవడంతో పాటు పునరుత్తేజితం అవుతుందట.

బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించడానికీ ఉపయోగపడుతుందట.

గరుకుగా ఉండే చర్మ భాగాలపై తరచుగా క్రీమ్ లేదా లోషన్స్ అప్లై చేయడం వల్ల కొన్నాళ్లకు అవి మృదువుగా మారతాయంటున్నారు నిపుణులు.

## ఎలాంటి ఆహారం పెట్టాలి..

కొందరు తల్లిదండ్రులు.. తమ ఆహారపు అలవాట్లను పిల్లలపైనా రుద్దుతారు. శాకాహారులైతే.. మాంసాహారాన్ని పూర్తిగా పక్కన పెట్టేస్తారు. ఇక వీగన్లు.. పాలు, పెరుగు లాంటివి కూడా పిల్లలకు అందివ్వరు. ఇలాంటి సందర్భాల్లో పిల్లలకు తగినంత ప్రోటీన్, ఐరన్, క్యాల్షియం, విటమిన్లు, అవసరమైన కొవ్వులు అందుతున్నాయా? లేదా? అనేది కూడా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు ఎలాంటి డైట్ పాటిస్తున్నా.. పిల్లల పోషకాహార అవసరాల్లో లోటుపాట్లు రానివ్వొద్దని అంటున్నారు. శాకాహారం: పాలు, పెరుగు, పనీర్, పప్పుధాన్యాలు, గింజలు, విత్తనాలు, తృణధాన్యాలతో.. వారి ఆహారం సమతుల్యంగానే ఉంటుంది. అయితే, కేవలం రొట్టెలు, అన్నం, బంగాళాదుంపలు, ప్యాక్ చేసిన స్నాక్స్‌పైనే ఆధారపడితే.. వారిలో, కొన్ని పోషకాలు లోపించవచ్చు. ఇలాంటి వారు ఐరన్, విటమిన్ బి12, విటమిన్ డి, జింక్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వీగన్: ఈ విధానంలో పిల్లల పెరుగుదల సాధ్యమే! అయితే, తీవ్రమైన పోషకాహార లోపం ఎదురయ్యే అవకాశం ఎక్కువ. వీరు విటమిన్ బి12, క్యాల్షియం, అయోడిన్, జింక్, విటమిన్ డి, ఒమేగా–3 వంటి పోషకాలు తగినంత అందేలా.. పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలి. అదనపు విటమిన్లు, ఖనిజాలు కలిగిన రోజువారీ ఆహారాలతోపాటు పీడియాట్రీషియన్ పర్యవేక్షణలో సప్లిమెంట్లు తప్పనిసరిగా వాడాలి. మాంసాహారం: గుడ్లు, పాలు, చేపలు, మాంసం ద్వారా.. వీరికి ప్రొటీన్, ఐరన్, బి12, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ లాంటివి సులభంగా అందుతాయి. అయితే ఈ వెసులుబాటు ఉన్నంత మాత్రాన సంపూర్ణ పోషణ లభించినట్లు కాదు. ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ (నగ్గెట్స్, ఇన్‌స్టంట్ నూడుల్స్, శీతల పానీయాలు) ఎక్కువగా తీసుకుంటే.. అది అసలుకే ఎసరు తెస్తుంది. శాకాహారమా? మాంసాహారమా? అనే విభజన కంటే.. రోజూ తినే ఆహారంలో పిల్లలకు అవసరమైన అన్ని పోషకాలు ఉన్నాయో లేదో గమనించండి. ఏ ఆహార శైలి అయినా.. పోషకాలు మెండుగా ఉండే ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి. ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన పదార్థాలను తగ్గించాలి. కేవలం ఒకసారి బరువు, ఎత్తు చూసి.. వారి ఆరోగ్యంపై పూర్తి అంచనాకు రావొద్దు. పిల్లల చురుకుదనం, శారీరక శక్తి, ఎదుగుదల తీరును క్రమం తప్పకుండా ట్రాక్ చేస్తుండాలి. అవసరమైనప్పుడు ఆహారంలో మార్పులు చేస్తుండాలి.



## తరచూ చేతులు వణుకుతున్నాయా.. అయితే మీకు ఈ సమస్య ఉన్నట్లే..



చేతిలో వస్తువులు పట్టుకున్నప్పుడు లేదా ఏదైనా పని చేస్తున్నప్పుడు చేతులు అదుపు తప్పినట్లు వణుకుతున్నాయా? ఫోన్‌లో టైప్ చేయడం, కాఫీ కప్పును పట్టుకోవడం, రాయడం వంటి సాధారణ పనులు కూడా ఇబ్బందిగా మారుతున్నాయా? దీనిని చాలామంది ఒత్తిడి, ఆందోళన లేదా వయసు పెరగడం వల్ల వచ్చే సహజ సమస్యగా భావిస్తుంటారు. కానీ తరచూ ఇలా జరుగుతుంటే అది ఎసెన్షియల్ ట్రెమర్ అనే నాడీ సంబంధిత పరిస్థితికి సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయి. ఎసెన్షియల్ ట్రెమర్ అంటే శరీరంలోని ఒక భాగం అనియంత్రితంగా, లయబద్ధంగా వణికే నాడీ సంబంధిత సమస్య. ఇది తల, శరీరం, గొంతు వంటి భాగాలను కూడా ప్రభావితం చేయగలిగినప్పటికీ, ఎక్కువగా చేతులు, ముంజేతుల్లో కనిపిస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధితో పోలిస్తే ఇది ఎక్కువగా కనిపించే పరిస్థితి అయినప్పటికీ, దీని గురించి చాలామందికి అవగాహన లేదు. ఎసెన్షియల్ ట్రెమర్‌ను గుర్తించడంలో ముఖ్యమైన అంశం వణుకు ఎప్పుడు వస్తుందనేదే. పార్కిన్సన్స్ వ్యాధిలో సాధారణంగా చేతులు విశ్రాంతిలో ఉన్నప్పుడు వణుకుతాయి. అయితే ఎసెన్షియల్ ట్రెమర్‌లో చేతులతో పని చేస్తున్నప్పుడు వణుకు ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు నీళ్ల గ్లాసు అందుకోవడం, టైప్ చేయడం, షూలేస్ కట్టుకోవడం వంటి పనులు చేస్తున్నప్పుడు చేతులు వణుకుతాయి. ఇది మొదట ఒక చేతిలో ప్రారంభమైనప్పటికీ, క్రమంగా రెండు చేతులనూ ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఎసెన్షియల్ ట్రెమర్ వేళ్లలో స్వల్ప వణుకుతో మొదలై, సంవత్సరాల వ్యవధిలో నెమ్మదిగా పెరుగుతుంది. ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు చేతులు స్వల్పంగా వణకడం, అప్పుడప్పుడు తల అనియంత్రితంగా ఊగడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. శరీర పరిస్థితులు, జీవనశైలి కూడా ఈ వణుకును మరింత పెంచుతాయి. ఒత్తిడి, ఆందోళన, అలసట, నిద్రలేమి, కెఫీన్ లేదా ఇతర ఉద్దీపక పదార్థాల వినియోగం, తీవ్రమైన వేడి లేదా చలి వంటివి ఎసెన్షియల్ ట్రెమర్‌ను ఎక్కువగా కనిపించేలా చేస్తాయి. ఎసెన్షియల్ ట్రెమర్‌కు అసలు కారణం ఏంటన్నది ఇప్పటికీ పూర్తిగా స్పష్టంగా తెలియదు. అయితే మెదడులోని కదలికలను సమన్వయం చేసే సెరెబెల్లమ్ ప్రాంతంలోని నాడీ సంకేతాల్లో ఏర్పడే అంతరాయం దీనికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. ఈ నాడీ మార్గాల్లో విద్యుత్ సంకేతాలు సక్రమంగా పనిచేయకపోతే పునరావృతమయ్యే లయబద్ధమైన వణుకు ఏర్పడుతుంది. ఈ సమస్యలో జన్యుపరమైన ప్రభావం కూడా ముఖ్యమైనదిగా చెబుతున్నారు. సుమారు సగం కేసులు కుటుంబాల్లో కనిపిస్తాయి. అందుకే దీనిని ఫ్యామిలియల్ ట్రెమర్ అని కూడా పిలుస్తారు. తల్లిదండ్రుల్లో ఒకరికి దీనికి సంబంధించిన జన్యు ప్రభావం ఉంటే, పిల్లలకు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఒకే కుటుంబంలో ఉన్నవారిలో కూడా ఈ సమస్య మొదలయ్యే వయసు, లక్షణాల తీవ్రత వేర్వేరుగా ఉంటాయి. ఎసెన్షియల్ ట్రెమర్‌ను నిర్ధారించేందుకు ప్రత్యేకమైన రక్త పరీక్ష లేదా మెదడు స్కాన్ ఉండదు. వైద్యులు వ్యక్తి కదలికలను పరిశీలించడం, కుటుంబ ఆరోగ్య చరిత్రను తెలుసుకోవడం, అవసరమైన సాధారణ పరీక్షలు నిర్వహించడం ద్వారా ఇతర కారణాలను తొలగిస్తారు. థైరాయిడ్ సమస్యలు లేదా కొన్ని మందుల దుష్ప్రభావాల వల్ల వణుకు వస్తుందా అనే విషయాన్ని కూడా పరిశీలిస్తారు. తేలికపాటి ఎసెన్షియల్ ట్రెమర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తీవ్రమైన వైద్య చికిత్స అవసరం ఉండదు. పరిస్థితిని బట్టి జీవనశైలిలో కొన్ని మార్పులు చేయడం, అవసరమైతే మందులు ఉపయోగించడం ద్వారా వణుకును నియంత్రించవచ్చు. బీటా–బ్లాకర్స్ వంటి మందులు వణుకు తీవ్రతను తగ్గించడంలో సహాయపడతాయి. అయితే ఇవి సమస్యను పూర్తిగా నయం చేయవు.

## నెలసరిలో జ్వరమా?

నెలసరిలో కడుపు నొప్పి, నడుం నొప్పి.. వంటివి సహజమే! అయితే కొంతమందిలో ఈ సమయంలో జ్వరం, ఫ్లూ తాలూకు లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. రుతుచక్రంలో లేదంటే నెలసరి రావడానికి కొన్ని రోజుల ముందు నుంచే తలెత్తే ఈ సమస్యల్ని 'పిరియడ్ ఫ్లూ'గా పేర్కొంటున్నారు నిపుణులు. దీన్నుంచి ఉపశమనం పొందడానికి వారందిస్తున్న సలహాలేమిటో చూద్దాం రండి..

అలసట–నీరసం, వికారం–వాంతులు, జలుబు–దగ్గు.. జ్వరంతో బాధపడుతున్న వారిలో ఇలాంటి లక్షణాలు కనిపించడం సహజమే! అయితే ఇవే లక్షణాలు కొంతమందిలో నెలసరి సమయంలోనూ కనిపిస్తుంటాయి. 'పిరియడ్ ఫ్లూ'గా పిలిచే ఈ పరిస్థితి కొంత మందిలో రుతుచక్రం ప్రారంభమయ్యాక, మరికొంతమందిలో నెలసరికి కొన్ని రోజుల ముందు నుంచే కనిపిస్తుందట. 'పీఎంఎస్ (ప్రి–మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్)'లో ఇదీ ఓ భాగమే అంటున్నారు నిపుణులు. అయితే ఈ సమయంలో శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో జరిగే మార్పుల వల్లే ఈ లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు.

రుతుచక్రాన్ని బట్టి వారం లేదా రెండుమూడు రోజుల ముందు నుంచే పిరియడ్ ఫ్లూ లక్షణాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు. వీటిలోనూ ముఖ్యంగా వికారం, విరేచనాలు, మలబద్ధకం, అలసట, తలనొప్పి, శారీరక నొప్పులు తీవ్రంగా ఉండడం, కడుపుబ్బరం, నడుంనొప్పి.. వంటి లక్షణాల్ని గమనించచ్చంటున్నారు. అయితే ఈ పిరియడ్ ఫ్లూ లక్షణాలు అందరిలో ఒకేలా ఉండవని, వాళ్ల శరీర తత్వాన్ని బట్టి వేర్వేరు లక్షణాలు కనిపించే అవకాశం కూడా ఉందంటున్నారు నిపుణులు. అయితే ఈ పిరియడ్ ఫ్లూ లక్షణాల నుంచి ఉపశమనం పొందాలంటే కొన్ని చిట్కాలు పాటించడం మేలంటున్నారు.

శారీరక నొప్పులు వేధిస్తుంటే.. హాట్‌ప్యాక్, ఐస్‌ప్యాక్ వంటివి ఉపయోగించి ఉపశమనం పొందచ్చు. శరీరం డీహైడ్రేట్ కాకుండా తగినన్ని నీళ్లు తాగాలి.

ఈ సమయంలో శరీరానికి ఎంత విశ్రాంతినిస్తే తిరిగి అంత పునరుత్తేజితం కావచ్చంటున్నారు నిపుణులు. నడక, యోగా, ధ్యానం.. వంటి తేలికపాటి వ్యాయామాలు ఈ సమయంలో ఉండే అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తాయట.

కొన్ని రకాల ఆహార పదార్థాలు కూడా పిరియడ్ ఫ్లూ లక్షణాల నుంచి ఉపశమనం కలిగిస్తాయంటున్నారు నిపుణులు. ఈ సమయంలో క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల మూడ్‌స్వింగ్స్ నుంచి బయటపడచ్చని చెబుతున్నారు. అలాగే కెఫీన్, ఫ్రైడ్ ఫుడ్స్, మసాలాలకు దూరంగా ఉండడమూ ముఖ్యమే అంటున్నారు.

నెలసరి నొప్పుల మాదిరిగానే పిరియడ్ ఫ్లూ లక్షణాలు కూడా రుతుచక్రంలో సహజంగానే తలెత్తుతాయి. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. వీటి నుంచి ఉపశమనం కలగకపోయినా, లక్షణాలు తీవ్రంగా ఉన్నా.. వైద్యుల్ని సంప్రదించడం తప్పనిసరి. తద్వారా ఇతర అనారోగ్యాలేవైనా ఉన్నాయేమో గుర్తించి.. సరైన సమయంలో సరైన చికిత్స తీసుకోగలుగుతారు.



## మళ్లీ ధరలు పెంచేసిన రియల్‌మీ



స్మార్ట్‌ఫోన్ ధరల పెంపు కొనసాగుతోంది. ఇప్పటికే పలు సిరీస్‌లపై ధరలను సవరించిన రియల్‌మీ.. తాజాగా పీ4 సిరీస్‌పై ధరల పెంపు చేపట్టింది. మోడల్‌ను బట్టి రూ.3 వేల వరకు పెంచేసింది. సవరించిన ధరలు నేటి నుంచే అమల్లోకి రానున్నాయి. రియల్‌మీ పీ4ఎస్ విడుదలైన మరుసటి రోజే ఈ పెంపు చేపట్టడం గమనార్హం. P4 Power 5G, P4x 5G, P4R 5G, P4 Lite 5G, P4 Lite 4G మోడళ్లు ఈ జాబితాలో ఉన్నాయి. మెమొరీ, చిప్‌సెట్స్ ధరలు, తయారీ ఖర్చులు భారంగా మారడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.




# నాకు న్యాయం చేయడంలేదు: విజయ్ మాల్యా



బ్యాంకులకు రూ.వేల కోట్లు ఎగవేసి.. దేశం నుంచి పారిపోయి బ్రిటన్‌లో తలదాచుకుంటున్న విజయ్ మాల్యా మరోసారి న్యాయం గురించి మాట్లాడారు. బ్యాంకులు తన నుంచి బకాయిలు వసూలు చేసినప్పటికీ.. న్యాయం జరగడంలేదని చెప్పారు. జాతీయ మీడియాలో వచ్చిన ఓ కథనాన్ని ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మీడియారంగం ప్రముఖుడైన సుభాష్ చంద్ర బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.22,006.57 కోట్ల రుణాలను రూ.6.5 కోట్లు చెల్లించి పరిష్కరించుకుంటున్నారన్నది ఆ కథనం సారాంశం. దానిపై మాల్యా స్పందిస్తూ.. ''ఇదే నిజమైతే.. నా స్నేహితుడు సుభాష్‌కు అభినందనలు. రూ.6,203 కోట్ల రుణానికిగానూ నా దగ్గరి నుంచి రూ.14,100 కోట్లు వసూలు చేసినట్లు బ్యాంకులు, ప్రభుత్వం అంగీకరించాయి. చాలామంది రుణగ్రహీతలు తక్కువ మొత్తాలు చెల్లించి, తమ అప్పులను పరిష్కరించుకుంటున్నారు. భారత రుణ పరిష్కార న్యాయం ఇదే కావొచ్చు. ఇంత జరుగుతున్నా మీడియా నుంచి ఎలాంటి ప్రశ్నలు లేవు'' అంటూ వ్యాఖ్యానించారు. జీ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ సుభాష్ చంద్ర రూ.22 వేల కోట్ల రుణాలను రూ.6.5 కోట్లు చెల్లించి, పరిష్కరించుకునేందుకు జాతీయ కంపెనీ చట్టాల ట్రైబ్యునల్ (NCLT) ఆమోదించింది. అంటే ఆయన మొత్తం బకాయిల్లో ఇది కేవలం 0.03 శాతం రికవరీనే. ఆ లెక్కన రుణదాతలకు 99.97 శాతం నష్టం వాటిల్లనుంది. సుభాష్ పర్సనల్ గ్యారంటర్‌గా ఉన్న ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రారంభించిన దివాల ప్రక్రియలో భాగంగా ఈ ఆమోదం లభించింది. ఇదిలా ఉంటే.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో పలు రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయంటూ మాల్యా విమర్శలు చేశారు. అలాగే రికవరీకి సంబంధించిన స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ మాల్యా గతేడాది కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

# ఏఐ ఏజెంట్ల దెబ్బకు బెడిసి కొట్టిన మెటా వ్యూహం..!



ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటాలో ఏఐకే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలనుకున్నారట.. అందుకోసం ప్రాజెక్ట్ ఓటీ పేరిట ఒక ప్లాన్‌ను సిద్ధం చేశారట. ఉద్యోగులను రెండు దశల్లో 60 శాతానికి కుదించి.. ఏఐ ఏజెంట్లతోనే ఎక్కువ పనిచేయించుకోవాలన్నది మెటా ప్రధాన లక్ష్యం. మిగిలిన ఉద్యోగుల్ని, ఏఐ ఏజెంట్లను చిన్న బృందాలుగా చేసి, కలిసి పనిచేయించాలని సీఈఓ జుకర్‌బర్గ్ (Mark Zuckerberg) భావించినట్లు తెలుస్తోంది. అయితే ఏఐ ఏజెంట్ల వల్ల ఆ ప్రణాళిక ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదని అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. మెటా అంతర్గత ప్రణాళికలో భాగంగా సిబ్బందిని రెండు విడతల్లో 60 శాతానికి కుదించడం మొదటి లక్ష్యం. మేలో తొలి విడతలో లేఆఫ్‌లు జరిగాయి కూడా. నవంబరులో మరికొంత మందిని తొలగించాలనుకున్నా.. ప్రస్తుతానికి ఆ ఆలోచనను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం ఒక కారణమైతే.. ఏఐ ఏజెంట్లు మెటా (Meta) ఆశించిన స్థాయిలో ఉత్పాదకత ఇవ్వడం లేదని అంతర్గత విచారణలో వెల్లడికావడం మరోకారణం.

ఏఐ సాంకేతికతేమీ మెటాకు కొత్తగా వచ్చింది కాదు. ఏఐ మోడల్స్, డేటా సెంటర్లు, కంప్యూటింగ్ ఫెసిలిటీస్‌పై ఈ సంస్థ భారీ ఖర్చు చేస్తోంది. కానీ, మెరుగైన ఉత్పాదకతను ఇచ్చే స్వయం ప్రతిపత్తిగల ఏఐ ఏజెంట్లను తయారు చేయడంలో మాత్రం తడబడిందని ఈ వ్యవహారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక కంపెనీలో ఎక్కువ భాగం పని ఏఐ చేతిలో పెట్టడమనే ప్లాన్ ఇప్పటికిప్పుడే భారీగా అమలు చేయడం వల్ల ప్రయోజనం లేదని భావించింది. దీనర్థం మెటా ఏఐను పూర్తిగా వదిలేస్తుందని కాదు. ఇప్పటికీ ఏఐ పెట్టుబడులను భారీగా కొనసాగిస్తోంది. రానున్న మూడునుంచి ఆరు నెలల్లో ఈ ఏజెంట్లు మరింత ఉపయోగకరంగా మారతాయని జుకర్‌బర్గ్ ఆశిస్తున్నారు..! దీనిని బట్టి మెటాలో ఉద్యోగులకు లేఆఫ్‌ల బెడద పూర్తిగా తొలగిపోలేదని అర్థమవుతోంది.

# భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి (Stock market). అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నా.. ఎక్స్‌పైరీ సెషన్ కావడంతో సెన్సెక్స్ భారీ నష్టాల్లోకి జారుకుంది. ముఖ్యంగా మెటల్, పీఎస్‌యూ, సిమెంట్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. హిందాల్కో ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు మూటగట్టకున్నాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,100 పాయింట్ల దిగువకు చేరింది.

ఉదయం 77,576.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,472.94) లాభాల్లో ప్రారంభమైన సూచీ.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,933.59 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరకు 539.35 పాయింట్లు పతనమై 76,933.59 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 116.90 పాయింట్లు కోల్పోయి 24,090.85 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.54గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, బీఈఎల్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్ తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 88.21 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు ధర 4,581.90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# రిలయన్స్ జియోకు భారీ పన్ను ఊరట



రిలయన్స్ జియో ఇన్ఫోకామ్‌కు 2019-20 మదింపు సంవత్సరానికి సంబంధించి రూ.11,003 కోట్ల ఖర్చుల విషయంలో పన్ను మినహాయింపును తిరస్కరిస్తూ పన్ను అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఐటీఏటీ) రద్దు చేసిందని ఆంగ్ల పత్రికలు తెలిపాయి. జియో తన పద్దు పుస్తకాల్లో 'కేపిటల్ వర్క్ ఇన్ ప్రోగ్రెస్' కింద మూలధనంగా చూపించిన రూ.11,003 కోట్ల ఖర్చులను, తన పన్ను మదింపులో రెవెన్యూ వ్యయంగా క్లెయిమ్ చేయడంతో ఈ వివాదం ఏర్పడింది. ఈ మొత్తంలో ఇంటర్‌కనెక్ట్ ఛార్జీలు, ఉద్యోగుల ఖర్చులు, ప్రొఫెషనల్ ఫీజులు, విద్యుత్, ఇంధనం, మరమ్మతులు, నిర్వహణ, నెట్‌వర్క్ నిర్వహణ ఖర్చులు వంటివి ఉన్నాయి. ఈ ఖర్చులు జియో టెలికాం నెట్‌వర్క్ మెరుగుదల, అప్‌గ్రేడేషన్‌కు సంబంధించినవని, అందువల్ల వాటిని పన్ను ప్రయోజనాల కోసం మూలధన ఖర్చుగా పరిగణించాలని పన్నుల అధికారి అభిప్రాయపడ్డారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 32 ప్రకారం ఈ ఖర్చులను తరుగుదలగా మాత్రమే పరిగణించి, మొత్తం రూ.11,003 కోట్ల ఖర్చులను పన్ను మినహాయింపు కింద చూపించకుండా తిరస్కరించారు. అయితే ఒక కంపెనీ అకౌంటింగ్ విధానం, పన్ను విధానం ఒకే విధంగా ఉండాలనే కచ్చితమైన నియమమేదీ లేదని జ్యుడీషియల్ సభ్యుడు అమిత్ శుక్లా, అకౌంటెంట్ సభ్యుడు అరుణ్ ఖోడ్పియాలతో కూడిన ఐటీఏటీ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. ఒక ఖర్చును మూలధన వ్యయంగా పరిగణించాలని పన్నుల శాఖ కోరితే, దాని ఉద్దేశాన్ని పరిశీలించి కొత్త మూలధన ఆస్తి సృష్టితో దానికి స్పష్టమైన సంబంధం ఉందో లేదో నిరూపించాలని ట్రైబ్యునల్ సూచించింది. వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత కూడా టెలికాం మౌలిక సదుపాయాలకు నిరంతర ఆప్టిమైజేషన్, బలోపేతం, నిర్వహణ అవసరమని బెంచ్ పేర్కొంది. నెట్‌వర్క్ మెరుగుదల లేదా ఆప్టిమైజేషన్‌కు సంబంధించిన ఖర్చు దానంతట అదే మూలధన వ్యయంగా మారదని తెలిపింది. ఆ ఖర్చు, కొత్త ఆస్తిని సృష్టించిందా? ఇప్పటికే ఉన్న లాభదాయక యంత్రాంగాన్ని విస్తరించిందా? లేదా కేవలం ఉన్న దాని నిర్వహణకు సహాయపడిందా? అనేదే ప్రశ్న అని ధర్మాసనం వివరించింది.


# మిడ్, సీనియర్ ఉద్యోగులకు TCS షాక్..




ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS).. మిడ్, సీనియర్ లెవల్ ఉద్యోగులకు షాకిచ్చింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి గానూ క్వార్టర్లీ వేరియబుల్ పే(QVA)లో కోత పెట్టింది. సగటున 60-70 శాతం మాత్రమే వేరియబుల్ పే చెల్లించినట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'మనీ కంట్రోల్' ఆ వివరాలను వెల్లడించింది. మార్జిన్ ఒత్తిడులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పెట్టుబడుల వేళ టీసీఎస్ వేరియబుల్ పేలో కోత పెట్టినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు త్రైమాసికాల్లో సగటున 80 శాతం చొప్పున వేరియబుల్ పేను టీసీఎస్ చెల్లించింది. దాంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కాస్త తక్కువగా చెల్లించింది. అయితే, 2025-26 తొలి త్రైమాసికానికి రెండేళ్ల ముందు వరకు సగటున 20-40 శాతం మాత్రమే వేరియబుల్ పేగా చెల్లించడం గమనార్హం. దాంతో పోలిస్తే ఈ మొత్తం అధికమని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మూడేళ్ల క్రితం నూరుశాతం వేరియబుల్ పే అందుకొనే వాడినని, ఇప్పుడు దాదాపు 30-35 శాతం మేర కోత పడిందని ఓ సీనియర్ లెవల్ ఉద్యోగి పేర్కొన్నారు. అయితే, వేరియబుల్ పేలో కోత కేవలం మిడ్, సీనియర్ ఉద్యోగులకు మాత్రమే. జూనియర్ స్థాయి సిబ్బందికి నూరు శాతం క్యూవీఏ చెల్లించినట్లు తెలుస్తోంది. టీసీఎస్‌లో పెద్ద సంఖ్యలో ఉండేది జూనియర్ లెవల్ ఉద్యోగులే. అయితే, టీసీఎస్‌లో వేరియబుల్ పేకి, హాజరుకు లింక్ ఉంది. మిగతా కంపెనీల మాదిరిగా కాకుండా.. టీసీఎస్ ఐదు రోజుల ఆఫీస్ పాలసీని అనుసరిస్తోంది. త్రైమాసిక వేరియబుల్ పే అందుకోవాలంటే కనీసం 60 శాతం ఆఫీసు హాజరును టీసీఎస్ తప్పనిసరి చేసింది. 85 శాతం హాజరు ఉన్నవారికే పూర్తి స్థాయిలో వేరియబుల్ పే చెల్లిస్తామని పేర్కొంది. 75-85 శాతం హాజరుంటే 75 శాతం, 60-75 శాతం హాజరు ఉంటే 50 శాతం వేరియబుల్ పే చెల్లిస్తామని కంపెనీ చెబుతోంది.




## 'అయిదో' పోరులో భారత మహిళలు



మహిళల హాకీ ప్రపంచకప్‌లో ఇప్పటికే సెమీస్‌కు దూరమైన భారత అమ్మాయిలు టోర్నీలో ఆఖరిసారి బరిలో దిగనున్నారు. గురువారం అయిదో స్థానం కోసం జరిగే ప్లేఆఫ్‌లో జర్మనీతో తలపడనున్నారు. ఈ మ్యాచ్‌లో గెలిచి ప్రపంచకప్‌ను విజయంతో ముగించాలని చూస్తోంది సలీమా టెటె బృందం. 1974 తర్వాత అమ్మాయిల జట్టుకు ఇదే ఉత్తమ ప్రదర్శన. ఆ ఏడాది సెమీస్ వరకూ వెళ్లారు. ఈ టోర్నీకి ముందు జర్మనీతో జరిగిన రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లోనూ సలీమా బృందం ఓడింది. అయితే ఇప్పుడు విజయం సాధించాలని భారత్ పట్టుదలగా ఉంది. ఈ ప్రపంచకప్‌లో అయిదు మ్యాచ్‌లాడిన భారత అమ్మాయిలు ఒక్క మ్యాచ్‌లోనే (నెదర్లాండ్స్‌పై) పరాజయం పాలయ్యారు. ఓ గెలుపు, మూడు డ్రాలతో పోరాడారు. కానీ మిగతా సమీకరణాలు కలిసిరాకపోవడంతో సెమీస్‌కు అడుగు దూరంలో నిలిచారు. ముఖ్యంగా అన్ని మ్యాచ్‌ల్లోనూ భారత రక్షణశ్రేణి ఆకట్టుకుంది. ఈ టోర్నీలో ఇదే భారత్‌కు సానుకూలాంశం. సీనియర్ గోల్‌కీపర్ సవిత, బిచు దేవి నెట్ వద్ద చాలా గోల్స్ కాపాడారు. 11 మంది క్రీడాకారిణులు తొలిసారి భారత్ తరఫున ప్రపంచకప్‌లో ఆడారు.

# సగం క్రీడల్లో ప్రాతినిధ్యమే లేదు.. ఇది చేదునిజం: ప్రధాని మోదీ



క్రీడల ద్వారా జీవితాలు ఎలా మారిపోతాయనే దానికి పారా అథ్లెట్లే ప్రత్యక్ష ఉదాహరణ అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం నేపథ్యంలో నేడు 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమం జరిగింది. వందలాది మంది అథ్లెట్లు, విద్యార్థులు, వాలంటీర్లతో ప్రధాని వర్చువల్‌గా మాట్లాడారు. ఒలింపిక్స్‌లోని సగం విభాగాల్లో భారత్ నుంచి ప్రాతినిధ్యమే లేదని గుర్తు చేశారు. ఆ విషయంలో మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ''ఒలింపిక్స్‌లో చాలా క్రీడాంశాలు ఉంటాయి. అందులో సగం క్రీడల్లో భారత అథ్లెట్లు పాల్గొనడం లేదు. పతకాలు ఎక్కువగా వచ్చే విభాగాల్లో మనం ఆడట్లేదు. ఇది దశాబ్దాలుగా జరుగుతోంది. 2012లో మనం కేవలం 13 క్రీడల్లోనే తలపడ్డాం. మరో 20 ఈవెంట్స్‌లో అడుగే పెట్టలేదు. అందులో కొన్ని పోటీలు ఎలా ఉంటాయో కూడా దేశంలోని చాలా మందికి తెలియదు. ఇది వినేందుకు కఠినంగా ఉన్నా.. చేదునిజం. ఇతర దేశాల ప్లేయర్లు అందులోనే ఎక్కువగా పతకాలు సాధిస్తున్నారు. ఒలింపిక్స్‌లో మన పతకాల సంఖ్య పెరగాలంటే ఈ క్రీడల్లోనూ ప్రాతినిధ్యం ఉండాలి'' అని మోదీ తెలిపారు. ఇప్పటి వరకు ఒలింపిక్స్‌లో సర్ఫింగ్, స్పోర్ట్ క్లైంబింగ్ పోటీల్లో భారత్ నుంచి ఎవరూ పాల్గొనలేదు. ఈ రెండింటిని ఉదహరిస్తూ ప్రధాని మాట్లాడారు. ''మనకు అద్భుతమైన కోస్తా తీరం ఉంది. అలాగే కొండ ప్రాంతాలూ ఉన్నాయి. సహజ సిద్ధంగానే వనరులు ఉన్నప్పుడు ఇలాంటి క్రీడల్లో మన ప్రాతినిధ్యం పెరగాలి. అప్పుడే పతకాలను ఎక్కువ సాధించేందుకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి'' అని ప్రధాని సూచించారు. 2028లో లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో మరిన్ని ఈవెంట్లలో పాల్గొనేలా చూడాలని ఇప్పటికే అథ్లెట్లకు మోదీ దిశానిర్దేశం చేశారు. ''ఒక అథ్లెట్ సక్సెస్ అయితే.. కేవలం వారి వరకే ఆ ఫలితాలు ఉండవు. కుటుంబం, పాఠశాల, కళాశాల, జిల్లా, రాష్ట్రం, దేశం గురించి ప్రపంచం మొత్తం తెలుసుకుంటుంది. అందుకు పారా అథ్లెట్ల జీవితమే ప్రత్యక్ష ఉదాహరణ. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వీరంతా నాలో స్ఫూర్తి నింపారు'' అని మోదీ వెల్లడించారు.

# అఫ్గాన్-భారత్ టీ20 సిరీస్ మీడియా హక్కులు పాకిస్థాన్ సంస్థకు..!




భారత్ వేదికగా అఫ్గానిస్థాన్ ఆతిథ్యం ఇవ్వబోయే టీ20 సిరీస్ నిర్వహణ ఇప్పుడు సందిగ్ధంలో పడింది. ఇప్పటివరకైతే బీసీసీఐ, ఏసీబీ నుంచి దీనిపై ఎలాంటి ప్రకటన రాలేదు కానీ.. సిరీస్ నిర్వహణపై పునరాలోచన చేసే దిశగా అడుగులు పడటం మాత్రం ఖాయమేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దానికి కారణం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న ఓ నిర్ణయమే..! సెప్టెంబర్‌లో అఫ్గానిస్థాన్ - భారత్ జట్ల మధ్య టీ20 సిరీస్ జరగాల్సి ఉంది. ఇప్పటికే ఇరు బోర్డులు షెడ్యూల్‌ను ప్రకటించాయి. తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించి వాణిజ్య, టీవీ ప్రొడక్షన్ హక్కులను పాక్‌కు చెందిన ట్రాన్స్ గ్రూప్ సంస్థకు అఫ్గాన్ బోర్డు అప్పగించింది. ఈ కంపెనీకి పాకిస్థాన్ సూపర్ లీగ్ (PSL), పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో సంబంధాలు ఉన్నాయి. ''ఏసీబీతో సుదీర్ఘ కాలంగా సంబంధాలు కలిగిన ట్రాన్స్ గ్రూప్.. అఫ్గాన్ అంతర్జాతీయ మీడియా హక్కుల భాగస్వామిగా ఉంటుంది. టీపీటీ 360 మీడియా ప్రొడక్షన్ పార్టనర్, భారత్‌లో ఫ్యాన్‌కోడ్ అధికారికంగా సిరీస్ ప్రసారం చేయనున్నాయి'' అని ఏసీబీ తెలిపింది. దీంతో సిరీస్ నిర్వహణపై ఉత్కంఠ నెలకొంది. షెడ్యూల్ ప్రకారం.. భారత్ సెప్టెంబర్ 13 నుంచి అఫ్గానిస్థాన్తో మూడు టీ20ల సిరీస్ ఆడాలి. దిల్లీ మైదానం వేదికగానే ఈ మూడు మ్యాచులు జరుగుతాయని ప్రకటించారు. అఫ్గాన్ అతిథ్యం ఇస్తోన్న తొలి ద్వైపాక్షిక సిరీస్ ఇదే కావడం గమనార్హం. ఇంతకుముందు జూన్‌లో ఇరు జట్లు ఏకైక టెస్టు మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే. అయితే, ఆ మ్యాచ్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగం కాదు.


# కివీస్ vs భారత్.. హాట్‌కేకుల్లా అమ్ముడైన ప్రి-సేల్ టికెట్లు




టీమ్ ఇండియా ఎక్కడ ఆడితే అక్కడ కాసుల వర్షం అనేందుకు ఇదొక ఉదాహరణ. మరో రెండు నెలల్లో భారత జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. మూడు ఫార్మాట్లలోనూ సిరీస్‌లు ఆడనుంది. ఇరు జట్లు ఐదు వన్డేలు, ఐదు టీ20లు, రెండు టెస్టుల్లో తలపడనున్నాయి. మొత్తం 12 మ్యాచులు ఐదు వేదికల్లో జరుగుతాయి. ఈ క్రమంలో కివీస్ జట్టు ప్రిసేల్ ద్వారా అక్కడి అభిమానుల కోసం టికెట్లను అందుబాటులోకి తెచ్చింది. అయితే, కేవలం 48 గంటల్లోనే 26వేల టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. అక్టోబర్‌లో టీ20 సిరీస్‌తో న్యూజిలాండ్ పర్యటన మొదలవుతుంది. క్రిస్ట్‌చర్చ్ వేదికగా తొలి రెండు టీ20లు జరుగుతాయి. ఈ మైదానం కెపాసిటీ 9వేలు మాత్రమే. టీ20లతోపాటు ఓ టెస్టు మ్యాచ్ కూడా జరగనుంది. మిగతా మూడు మ్యాచులు వెల్లింగ్టన్, ఆక్లాండ్, హామిల్టన్ మైదానాల్లో జరుగుతాయి. పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్‌ల కోసమే కాకుండా టెస్టులను చూసేందుకూ డిమాండ్ ఉందని కివీస్ చీఫ్ మార్కెటింగ్, కమర్షియల్ ఆఫీసర్ గ్లెన్ క్రిచ్‌లే తెలి పారు. ''తొలి రెండు రోజుల్లోనే రికార్డు స్థాయిలో సేల్స్ నమోదయ్యాయి. భారత్ వంటి పెద్ద జట్టుతో ఆడే మ్యాచులను వీక్షించే అవకాశం కివీస్ అభిమానులకు చాలా అరుదుగానే వస్తుంటుంది. గత సీజన్ మాదిరిగానే ఈసారి కూడా టికెట్ల ధరలను అందుబాటులోనే ఉంచాం. నేషన్ యాక్సెస్ కోడ్ వినియోగించుకోవడం ద్వారా ఇక్కడి అభిమానులకు 30 డాలర్ల కంటే తక్కువకే టికెట్ రానుంది.

# ఇలాగేనా వసతి?: బీసీసీఐ, పీసీబీ అసంతృప్తి

జపాన్ వేదికగా మరో మూడు వారాల్లోనే ఆసియా గేమ్స్ ప్రారంభమవుతాయి. అందులో క్రికెట్ కూడా భాగమే. కానీ, అక్కడి ఏర్పాట్లపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కరోగి స్పోర్ట్స్ పార్క్ వేదికగా మ్యాచులను నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. అయితే, పిచ్ నాణ్యత అత్యంత నాసిరకంగా ఉందని.. అలాగే వసతికి సంబంధించి కూడా సరైన ఏర్పాట్లు లేవని బీసీసీఐ, పీసీబీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారత్,



పాక్, బంగ్లా, శ్రీలంక, అఫ్గాన్‌తో కూడిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ నుంచి ప్రతినిధుల బృందం జపాన్‌లో పర్యటించనుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం మైదానం కనీసం 2వేల మంది అభిమానులు చూసేలా ఉండాలి. కానీ, జపాన్ ఎంపిక చేసిన స్టేడియం అందుకు తగ్గట్టుగా లేదు. ''ఆసియా గేమ్స్‌లో క్రికెట్ మ్యాచులను నిర్వహించాలని అనుకుంటోన్న మైదానం స్థాయి చాలా చిన్నది. పిచ్ నాణ్యత పైనా సందేహాలు ఉన్నాయి. గత మేలో అక్కడ ఓ టోర్నమెంట్ మినహా.. ఎక్కువగా మ్యాచులు జరగలేదు. కనీసం ఇక్కడ సరైన డ్రెస్సింగ్ రూమ్‌లు కూడా లేవు'' అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఇదే విషయంపై భారత ఒలింపిక్ అసోసియేషన్, ఆసియా గేమ్స్ ఆర్గనైజింగ్ కమిటీతో ఇప్పటికే బీసీసీఐ చర్చలు జరిపినట్లు సమాచారం. మ్యాచ్‌లు జరగనున్న మైదానానికి ఆటగాళ్లు ఉండే హోటళ్లకు 20 కి.మీ దూరం ఉన్నట్లు తెలుస్తోంది. ఫుట్‌బాల్, సాఫ్ట్‌బాల్ ప్లేయర్లతో కలిపి వారికి వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఆ గదులు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయని.. ఇద్దరు ప్లేయర్లు తమ కిట్‌లు, బ్యాగ్‌లను అందులో ఉంచుకొనేందుకూ సరిపోదనేది అధికారుల సందేహం. పురుషుల, మహిళా జట్ల నుంచి స్టార్ ప్లేయర్లు ఆడే ఈ టోర్నీలో సరైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

## ఫోర్బ్స్ ఇండియా షోస్‌టాపర్స్ 2026

# ఎడిషన్ కవర్‌పై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్




**వుదయం సినిమా:** జాతీయ అవార్డు గ్రహీత, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. భారతదేశంలోని టాప్ 100 ప్రముఖ సెలబ్రిటీలను సెలబ్రేట్ చేస్తూ రూపొందించిన ఎంతో ప్రతిష్టాత్మకమైన ఫోర్బ్స్ ఇండియా 'షోస్‌టాపర్స్ 2026' ఎడిషన్ కవర్‌పై ఆయన తనదైన స్టైల్లో మెరిశారు. ఈ కవర్ పేజీ ద్వారా సెలబ్రిటీల ప్రభావం, క్రేజ్‌కు సంబంధించి అల్లు అర్జున్ అగ్రస్థానంలో నిలిచారు. ఆయన స్టార్‌డమ్ స్థాయి, బాక్సాఫీస్ వద్ద సత్తా, అలాగే ఒక స్టార్‌గా ఆయన అసాధారణమైన బ్రాండ్ వేల్యూ ఈ గుర్తింపుతో మరోసారి స్పష్టమైంది.తెలుగు సినిమా నుంచి నిజమైన పాన్ ఇండియా ఫినామినన్‌గా అల్లు అర్జున్ ప్రభావం ఎంత దూరం విస్తరించిందో చెప్పటానికి ఇదొక గొప్ప తిరుగులేని గుర్తింపు. నటన, వ్యక్తిత్వం, ప్రేక్షకులతో ఆయనకున్న అసాధారణ అనుబంధం.. ఈ అరుదైన కలయికే అల్లు అర్జున్‌ను జాతీయ స్థాయిలో అగ్రస్థానానికి తీసుకెళ్లింది. 'పుష్ప' ఫ్రాంచైజీతో అప్పటికే ఉన్న ఆయన భారీ క్రేజ్ మరింత విస్తరించి, దేశవ్యాప్తంగా ఒక సాంస్కృతిక ప్రభంజనంగా మారింది. అల్లు అర్జున్ ప్రత్యేకమైన స్టైల్, మేనరిజమ్స్, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ భాషా, ప్రాంతీయ హద్దులను దాటి దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు వెంటనే గుర్తుకు తెచ్చాయి. ఫోర్బ్స్ ఇండియా నుంచి వచ్చిన ఈ గుర్తింపు.. అల్లు అర్జున్ తన పేరుతో నిర్మించుకున్న కమర్షియల్ పవర్‌ను కూడా స్పష్టంగా తెలియ జేస్తోంది. భారతదేశంలో అత్యంత విలువైన, అత్యధిక గుర్తింపు ఉన్న సెలబ్రిటీల్లో ఆయన నిరంతరం చోటు దక్కించుకోవడం చూస్తే.. ఆయన ఎఫెక్ట్ ఇప్పుడు కేవలం సినిమాలకే పరిమితం కాలేదనేది తెలుస్తోంది. ఇలాంటి సమయంలో 'షోస్‌టాపర్స్ 2026' ఎడిషన్‌కు ముఖచిత్రంగా అల్లు అర్జున్ నిలవటం మరింత ప్రత్యేకమైన విషయం. ఫోర్బ్స్ ఇండియా ప్రతి ఏడాది నిర్వహించే ఈ వేడుకలో పాపులర్ కల్చర్‌ను ప్రభావితం చేస్తూ, తమ ప్రధాన వృత్తిలో విస్తృత స్థాయి ప్రభావం చూపుతున్న ప్రముఖ వ్యక్తులను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది.బాక్సాఫీస్‌పై తన ఆధిపత్యం, రోజురోజుకూ విస్తరిస్తున్న బ్రాండ్ ఇమేజ్, దేశవ్యాప్తంగా పెరుగుతున్న అభిమాన వర్గంతో.. ఫోర్బ్స్ ఇండియా కవర్‌పై చోటు దక్కించుకోవడం అల్లు అర్జున్ అద్భుతమైన ప్రయాణంలో మరో కీలక మైలురాయిగా నిలిచింది. ఒక అసాధారణ ఫినామినన్‌గా అల్లు అర్జున్ సృష్టిస్తున్న ప్రభంజనానికి ఇది మరో గొప్ప గుర్తింపుగా చెప్పొచ్చు.

వుదయం సినిమా MOVIE TIME!


# 'ది ప్యారడైజ్' నేడే సెకండ్ సింగిల్



**వుదయం సినిమా:** నేచురల్ స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్-వరల్డ్ చిత్రం 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఈ సినిమాను ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్‌కు భారీ స్పందన వచ్చింది. ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ 'ఆయా షేర్' చార్ట్‌బస్టర్‌గా నిలిచి సినిమాపై అంచనాలను మరింత పెంచింది.తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్‌కి సంబంధించిన అప్‌డేట్‌ను ప్రకటించారు. తన మ్యూజిక్‌తోనే కాకుండా పాటలను సరికొత్తగా పెర్ఫామ్ చేయడంలోనూ ట్రెండ్ సెట్ చేసే రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈసారి కూడా ప్రత్యేకమైన ప్లాన్‌తో ముందుకొచ్చారు.హై ఎనర్జీ ఫోక్ మాస్ ఆంథమ్‌గా రూపొందిన ఈ పాటను ఆగస్టు 28న అమెరికాలోని డల్లాస్‌లో జరగనున్న అనిరుధ్ కాన్సర్ట్ లో లాంచ్ చేయనున్నారు. వేలాది మంది అభిమానుల సమక్షంలో లైవ్ సెలబ్రేషన్స్ మధ్య ఈ పాటను ఆవిష్కరించనున్నారు.ఈ ప్రత్యేక లాంచ్‌లో నేచురల్ స్టార్ నాని కూడా అనిరుధ్‌తో కలిసి సందడి చేయనున్నారు. ఇప్పటికే పాట లాంచ్ కోసం నాని డల్లాస్ చేరుకున్నారు. దీంతో ఈ సింగిల్ లాంచ్ మరింత గ్రాండ్‌గా మారనుంది.కాన్సర్ట్ ప్రత్యేక ప్రదర్శన అనంతరం ఆగస్టు 29న ఈ పాటను ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, కాయదు లోహర్, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# అక్టోబర్ 16న "రణబాలి"

**వుదయం సినిమా:** విజయ్ దేవర కొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా "రణబాలి" సినిమా రూపొందుతోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ లో విజయ్ దేవరకొండ చేతిలో కత్తితో ఫెరోషియస్ గా కనిపించి ఆకట్టుకుం టున్నారు. "రణబాలి" రాకతో దసరా బాక్సాఫీస్ మరింత సందడిగా మారనుంది. నటీనటులు విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు.



# 'LEGACY' డిసెంబర్‌లో విడుదల

**వుదయం సినిమా:** మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా, దర్శకుడు సాయి కిరణ్ దైదా దర్శకత్వంలో కలాహీ మీడియా పతాకంపై తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పొలిటికల్ యాక్షన్ డ్రామా 'LEGACY'. యశ్వంత్ దగ్గుమాటి, సాయి కిరణ్ రెడ్డి దైదా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంజయ్ సాంబ్రాణి, వి.వి.ఎన్. ప్రసాద్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.Teaser Link ( file video):https://youtu.be/cNkhrVomH0Uఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన 'LEGACY' అనౌన్స్‌మెంట్ టీజర్ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని కలిగించింది. విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'పిండం' చిత్రాన్ని నిర్మించిన కలాహీ మీడియా నుంచి వస్తున్న రెండో చిత్రం కావడంతో 'LEGACY'పై అంచనాలు మరింత పెరిగాయి.పవర్, ఫ్యామిలీ, ప్రేమ , ద్రోహం నేపథ్యంలో..'LEGACY' ఒక ఇంటెన్స్ పొలిటికల్ యాక్షన్ డ్రామా. అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం చుట్టూ సాగే ఈ కథలో ఒక వారసుడు తాను కోరుకోని ప్రమాదకరమైన ప్రపంచం లోకి అడుగుపెడతాడు. తన తండ్రి గతానికి సంబం ధించిన దాగి ఉన్న నిజాలను ఎదుర్కొంటూ, శక్తివం తమైన ప్రత్యర్థులతో పోరాడుతూ తనపై పడిన వార సత్వపు భారాన్ని మోసే పరిస్థితిని ఎదుర్కొంటా డు.ఈ చిత్రంలో విశ్వక్ సేన్ ఇప్పటివరకు చూడని విభిన్నమైన, శక్తివంతమైన అవతార్‌లో కనిపించ నున్నారు. ప్రముఖ నటుడు కే కే మేనన్ అత్యంత శక్తివంతమైన ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు.భారీ తారాగణం.. అద్భుతమైన సాంకేతిక బృందంఈ చిత్రంలో ఏక్తా రాథోడ్ కథానాయికగా నటిస్తుండగా, మురళీ మోహన్ , కె కె మీనన్ , రావు రమేష్, సచిన్ ఖేడేకర్, ఖుషీ రవి, కల్యాణి నటరాజన్, రాజీవ్ కనకాల, అనీష్ కురువిల్లా, కలెక్టర్ శ్రీనివాస్, రవి కాలే, అమిత్ తివారీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తూ తమ అద్భుతమైన నటనతో సినిమా ప్రపంచానికి మరింత లోతు, వైవిధ్యం, శక్తిని తీసుకొస్తున్నారు. జిజు సన్నీ ఛాయాగ్రహణం, గోవింద్ వసంత్ సంగీతం, సిరీష్ ప్రసాద్ ఎడిటింగ్, రాజీవ్ నాయర్ ప్రొడక్షన్ డిజైన్, జషువా యాక్షన్ కొరియోగ్రఫీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.మదనపల్లెలో కీలక షెడ్యూల్'LEG-ACY' షూటింగ్ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. నేటి నుంచి చిత్తూరు జిల్లాలోని మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో నెల రోజుల పాటు కీలక చిత్రీకరణ జరగనుంది.




# 'రంభ ఊర్వశి మేనక' లాంచ్ ఈవెంట్

**వుదయం సినిమా:** అల్లరి నరేష్ ఫాంటసీ కామెడీ 'రంభ ఊర్వశి మేనక'తో అలరించబోతున్నారు. చంద్ర మోహన్ చింతాడ దర్శకత్వంలో, అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మించారు. సురభి, రాశి సింగ్, విష్ణుప్రియ, ప్రిషా సింగ్ హీరోయిన్స్ గా నటించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ టీజర్ ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా టైటిల్ సాంగ్ రిలీజ్ చేశారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ రాశి సింగ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా టీజర్‌కి, ట్రైలర్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు టైటిల్ సాంగ్ రిలీజ్ చేస్తున్నాము. ఇప్పటి వరకు నేను చేసిన సినిమాల్లో ఇది చాలా డిఫరెంట్. తప్పకుండా దీనికి మీరు సపోర్ట్ చేస్తారని కోరుకుం టున్నాను. థియేటర్‌లో ఈ సాంగ్ ఇంకా చాలా బాగుంటుంది. అందరూ ఈ సినిమాని థియేటర్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరు కుంటున్నాను. అల్లరి నరేష్ గారితో నటించడం చాలా అద్భుతమైన ఎక్స్పీరియన్స్. ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. చాలా మంచి ఎంటర్ టైన్‌మెంట్ ఉంటుంది.




# 'సహ' ట్రైలర్ లాంచ్



**వుదయం సినిమా:** శివ కుమార్ కాసారం, నిషాంత్ దోటి, తేజేశ్వర్ వెల్పుచర్ల, సుమైరా స్టూడియోస్ 'సహ' (లైఫ్ ఆఫ్ సంజు)' ఎమోషనల్ జర్నీ ట్రైలర్ లాంచ్నిషాంత్ దోటి దర్శకత్వంలో కుమార్ కాసారం హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'సహ (లైఫ్ ఆఫ్ సంజు)' ఇప్పటికే ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి అంచనాలను పెంచింది. ఈ చిత్రంలో శ్వేతా లక్ష్మణ్, వ్రజన పాండ్య కథానాయికలుగా నటిస్తున్నారు. సుమైరా స్టూడియోస్ బ్యానర్‌పై తేజేశ్వర్ వెల్పుచర్ల నిర్మిస్తున్నారు. మేకర్స్ తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.సంజు జీవితంలోని బాల్యం, స్కూల్ డేస్, కాలేజీ, తొలి ప్రేమ, వివాహం.. ఆ తర్వాత చోటుచేసుకునే భావోద్వేగ మలుపులు ఇలా అతడి జీవితంలోని కీలక దశలన్నీ ట్రైలర్‌లో కనిపిస్తాయి. అయితే సంజు జీవితంలోకి సహా అనే అమ్మాయి రావడంతో కథ ఆసక్తికరమైన మలుపు తిరుగుతుంది. ఆమె పేరు మాత్రమే కాదు.. గతంలో తన జీవితంలో ఉన్న ఓ వ్యక్తితో ఆమెకు ఉన్న పోలికలు సంజును ఆలోచనలో పడేస్తాయి.కొన్ని బంధాలు తిరిగి మన జీవితంలోకి రావడం ముందే నిర్ణయించబడిందా? గతాన్ని నిజంగా పూర్తిగా వదిలి ముందుకు వెళ్లగలమా? కాలం గడిచినా కొన్ని భావోద్వేగాలు ఎందుకు మనలోనే మిగిలిపోతాయి? అనే ఆసక్తికరమైన ప్రశ్నలను ఈ కథ లేవనెత్తుతుంది. ప్రేమను కేవలం రొమాన్స్‌కే పరిమితం చేయకుండా.. జ్ఞాపకాలు, భావోద్వేగ గాయాలు, అంగీకారం, గతానికి ముగింపు పలికే ప్రయత్నం వంటి అంశాలను కూడా ఈ చిత్రం ప్రజెంట్ చేస్తున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కుమార్ కాసారం సంజు పాత్రలో సహజంగా కనిపించారు. బాల్యం నుంచి జీవితంలోని వివిధ దశల వరకు పాత్రలోని భావోద్వేగాలను చక్కగా పలికించారు. శ్వేతా లక్ష్మణ్, వ్రజన పాండ్య తమ పాత్రల్లో ఆకట్టుకున్నారు.దర్శకుడు నిషాంత్ దోటి కథను సున్నితమైన, సహజమైన ట్రీట్‌మెంట్‌తో తెరకెక్కించారు. కేవలం డ్రామాటిక్ సన్నివేశాలపై ఆధారపడకుండా.. ప్రేక్షకులు తమ జీవితాలతో కనెక్ట్ చేసుకునే భావోద్వేగాలు, పరిస్థితుల ద్వారా కథను ముందుకు తీసుకెళ్లారు.శేఖర్ చంద్ర అందించిన సంగీతం సినిమాకు నాస్టాల్జిక్ వాతావరణాన్ని మరింత పెంచింది. మెలోడీ, ఎమోషన్‌తో కూడిన సంగీతం ఆకట్టుకుంది. కరుణాకర్ కె. సినిమాటోగ్రఫీ మరో ఆకర్షణగా నిలవగా, దినేష్ పెద్ది ఎడిటింగ్మహిపాల్, అప్పాజీ, భారతి, మేఘనా సునీల్, బాంబే పద్మ, కొండారెడ్డి, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'మై లవ్' సినిమా ఫస్ట్ లుక్



**వుదయం సినిమా:** జోష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో రూపొందుతున్న 'మై లవ్' చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను ఆగస్టు 22న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ఆడి టోరియంలో ఘనంగా విడుదల చేశారు. అదే వేదికపై జోష్ ఎంఆర్ఎస్ హైదరాబాద్ అవార్డ్స్-2026 కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మై లవ్ హీరో సంజోష్ తగరం మాట్లాడుతూ, మీ ఫాస్ట్ లో కానీ ఫ్యూచర్ లో కానీ ఎదో ఒక అమ్మాయిని ప్రేమించే ఉంటారు. మళ్ళీ ఆ అమ్మాయిని గుర్తుకు తెచ్చే సినిమా "మై లవ్ ' ఇదొక ఫీల్ గుడ్ సినిమా లవ్ ఎంటర్టన్మెంట్ డివోషనల్ కాన్సెప్ట్ తో ఇప్పటి వరకు ఎవరు టచ్ చేయని కొత్త పాయింట్ తో ఈ సినిమా చేస్తున్నాం ఈ సినిమాలో పెద్ద పెద్ద ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ ఉన్నారు, నాకు సహక రించిన మీ అందరికి ధన్యవా దములు తెలిపారు, ముఖ్య అతిధిగా వచ్చిన పుష్ప ఫేమ్ కేశవ గారుమా ట్లాడుతూ, ఈ సినిమాలో నేను ఒక మెయిన్ లీడ్ రోల్ చేస్తున్నాను, కథ చాలా బాగుంది కథ ఇప్పటి వరకు ఎవరు టచ్ చేయని పాయింట్ ని డైరెక్టర్ గారు తీసుకున్నారు,నాకు చెప్పగానే ఎం ఆలో చించకుండా ఓకే చేశాను, ఇందులో హీరోగా చేస్తున్న సంజోష్ గారి నుండి ఈ సంస్థ నుండి నేను గతంలో అవార్డ్స్ తీసుకున్నాను.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.